తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 10+4 వెల : 6.50

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కేవలం 6 పోర్టులు కడితే, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నవశకానికి నాంది పలుకుతూ అధికారంలోకి వచ్చిన కేవలం 4 ఏళ్లలోపే 4 క్రొత్త పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..

ఇప్పటికే రామాయపట్నంలో శరవేగంగా జరుగుతున్న పనులు..

మూలపేట పోర్టు పనులు కూడా ఇప్పటికే ప్రారంభం.. చురుగ్గా సాగుతున్న కాకినాడ గేట్‌వే పోర్టు పనులు..

మరి **నేడు** బందరు ప్రజల చిరకాల వాంఛను నెరవేరుస్తూ..

# మచిలీపట్నం పోర్టు

## నిర్మాణ పనుల ప్రారంభోత్సవం..

## .. ఇక మారనున్న కృష్ణా జిల్లా ముఖచిత్రం

పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రూ. 5,156 కోట్ల వ్యయంతో చేపట్టనున్న మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో **నేడు** ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి..




## మచిలీపట్నం పోర్టు నేపథ్యం..

- తూర్పుతీరంలో ఆంగ్లేయులతో పాటు డచ్, పోర్చుగీస్ వారికి సైతం వ్యాపార కేంద్రంగా విలసిల్లిన మచిలీపట్నం..
- జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే పోర్టు నిర్మాణానికి 4 ఫిబ్రవరి, 2020న మచిలీపట్నం పోర్టు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో ప్రత్యేక సంస్థ ఏర్పాటు.. రూ. 5,156 కోట్లతో పోర్టు నిర్మాణానికి పరిపాలన అనుమతుల మంజూరు..
- 28 ఫిబ్రవరి, 2023 న పోర్టు నిర్మాణానికి కీలకమైన పర్యావరణ అనుమతులు, 13 ఏప్రిల్, 2023న కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మంజూరు.. 2023 మార్చి నెలలో భూసేకరణ పూర్తి.. 22 మే, 2023న పోర్టు నిర్మాణ పనుల ప్రారంభం..

## మచిలీపట్నం పోర్టు విశేషాలు..

- భూ సేకరణ, ఇతర పోర్టు అనుబంధ పనులతో కలిపి మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 5,155.73 కోట్లు..
- వార్షిక సామర్థ్యం - 35.12 మిలియన్ టన్నులు..
- బెర్తుల సంఖ్య - 4
- భూ సేకరణ - 1,923 ఎకరాలు..
- ఎన్‌హెచ్ - 216 ను అనుసంధానం చేస్తూ 6.5 కి.మీ నాలుగు లేన్ల రహదారి..
- పెడన రైల్వే స్టేషన్ నుండి పోర్టు వరకు 7.5 కి.మీ రైల్వే లైన్ నిర్మాణం..
- బందరు కెనాల్ నుండి 11 కి.మీ పైపు లైన్ ద్వారా 0.5 MLD (మిలియన్ లీటర్స్ పర్ డే) నీటి సరఫరా..
- పెడన 220 KV సబ్ స్టేషన్ నుండి 15 MVA (మెగా వోల్ట్ యాంప్) విద్యుత్ సరఫరా..

## మారనున్న సముద్ర తీర ప్రాంత ముఖచిత్రం..

- పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు.. 974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, కొత్తగా నిర్మిస్తున్న 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా ఆంధ్రప్రదేశ్..
- ఇప్పటికే ఉన్న విశాఖపట్నం మేజర్ పోర్టు, 5 నాన్ మేజర్ పోర్టుల ద్వారా ఏటా 320 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో కార్గో రవాణా సదుపాయాలు.. కొత్తగా నిర్మిస్తున్న పోర్టుల ద్వారా 2025-26 నాటికి అదనంగా మరో 110 మిలియన్ టన్నుల రవాణా సామర్థ్యం అందుబాటులోకి..
- పారిశ్రామికాభివృద్ధి, వాణిజ్య కార్యకలాపాలకు ఊతమిచ్చేలా కొత్తగా నిర్మిస్తున్న మచిలీపట్నం పోర్టు సమీపంలో పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు 4,000 ఎకరాల సాల్ట్ భూముల గుర్తింపు..
- తీర ప్రాంతం మరియు పోర్టు పరిసర ప్రాంతాల పారిశ్రామికీకరణ దిశగా అడుగులు.. పోర్టు అనుసంధానిత లాజిస్టిక్స్ ఏర్పాటు ద్వారా రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకునే సౌలభ్యం..
- మత్స్యకారులకు లబ్ధి చేకూర్చే విధంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో 10 ఫిషింగ్ హార్బర్లు, 6 ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల నిర్మాణం.. ప్రతి 50 కి.మీ.ల పొడవునా ఒక పోర్టు లేక ఒక ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు దిశగా అడుగులు..
- 2035 నాటికి రాష్ట్రంలో 20 బిలియన్ డాలర్లకు చేరనున్న **"బ్లూ ఎకానమీ"**..
- దేశంలోని అతి పెద్ద పోర్టుల్లో ఒకటిగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో కీలకంగా మారనున్న మచిలీపట్నం పోర్టు..

**సుదీర్ఘ తీర ప్రాంతం కలిగిన రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం, పోర్టు ఆధారిత అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ ఇప్పటికే ఉన్న 6 పోర్టులతో పాటు కేవలం 4 ఏళ్లలోనే మరో 4 పోర్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన జగనన్న ప్రభుత్వం..**

రాష్ట్రానికి ప్రకృతి ప్రసాదించిన అతి పెద్ద సముద్ర తీర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తున్న జగనన్న ప్రభుత్వం ...

శ్రీ. గుడివాడ అమర్ నాథ్,
పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

Note: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి 22 మే, 2023 నాడు ఉదయం 9 గం.లకు కృష్ణా జిల్లా మచిలీపట్నం మండలం మంగినపూడిలో "మచిలీపట్నం పోర్టు నిర్మాణ పనులను" ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



హిరోషిమా జి-7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌తో ప్రధాని మోడీ భేటీ దృశ్యం

# చిక్కులే తెస్తోంది!

≫ఎన్నడూ చూడని విధంగా టికెట్లకోసం ఇంత డిమాండ్ ఏర్పడిందని, ప్రధాని మోడీకి ఉన్న ప్రతిష్ఠను ఈ సంఘటన స్పష్టంచేసిందన్నారు. వీరందరికీ టికెట్లు తాము సమకూర్చలేమని, మోదీ పాల్గొనే కార్యక్రమం ఆస్ట్రేలియా సిటిజన్లు, బిజినెస్ లీడర్లతో ముఖాముఖి ఉంటుందని, భారతీయ సంతతికి చెందినప్రముఖులు పాలుపంచుకుంటారని సిడ్నీలో మంగళవారం పాల్గొంటారు. ఈవేదిక సామర్థ్యం మొత్తం 20 వేలు మాత్రమే అయితే తమకు 90వేలకుపైగా టికెట్లు కావాలని రిక్వెస్టులు వచ్చాయని స్పష్టంచేసారు. ఇప్పటికీ టికెట్లు కావాలన్న విజ్ఞప్తులు అందుతూనే ఉన్నాయన్నారు. తన భారత్‌పర్యటనలో గుజరాత్‌లోని నరేంద్రమోదీ ఈస్టేడియంకు తానుపాల్గొన్న కార్యక్రమానికి 90వేలమందికిపైగా హాజరు అయ్యారని భారతీయుల అభిమానానికి ఇదో నిదర్శనం అన్నారు. అలాగే అక్కడే ఉన్న జోబైడెన్ మాట్లాడుతూ మీతో నాకు పెద్ద సమస్య వచ్చిపడిందని ఛలోక్తి విసురుతూ మీ ఆటోగ్రాఫ్ నేనుకూడా తీసుకోవాల్సిందే అంటూ చమత్కరించారు. వచ్చేనెలలో జోబైడెన్, జిల్‌బైడెన్ దంపతులు ఆధ్వర్యంలో అమెరికా శ్వేతసౌధంలో ప్రధానిమోడీకి అధికారిక విందును ఏర్పాటుచేసారు. దేశంలోప్రతి ఒక్కరు హాజరుకావాలని మిమ్మల్ని చూడాలని తపిస్తున్నారు. అంతమందికి తాను టికెట్లు ఏర్పాటు చేయలేను. సినిమా స్టార్లనుంచి బంధువుల వరకూ ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఉవ్విళ్లూరుతున్నారు. మీరు బాగా పాపులర్‌నేత అయిపోయారు అంటూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ మోడీని ప్రశంసించారు. ప్రధానిగారు మీరు ప్రతి అంశంపైనా మీ ప్రభావంచూపించారు. క్వాడ్‌లో మనం చేస్తున్న కృషితోపాటు వాతావరణ మార్పులపైనా మార్పులుతెచ్చారు. ఇండోపసిఫిక్‌లో మీప్రభావం కనిపించింది. మీధోరణి, మీ విధానంలో ఒక విభిన్నశైలి ఉంది అని బైడెన్ మోడీని ప్రశంసించారు. జపాన్ పర్యటనను ముగించుకున్న ప్రధానమోడీ పపువా న్యూగినియా చేరుకున్నారు. అక్కడ ప్రధాని జేమ్స్ మరాపే ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికారు. సాధారణంగా సూర్యాస్తమయం తర్వాత ఏ విదేశీ నేతకు అధికారిక స్వాగతం చెప్పరు. కానీ మోడీకి వాటన్నింటినీ పక్కనపెట్టి దేశంలోని వస్తున్నారు. పపువా న్యూగునియాలోని ప్రధాని 14 దేశాల ప్రతినిధులతో జరిగే సదస్సులో పాల్గొంటారు. ఫోరమ్‌ఫర్ ఇండియ ఆపసిఫిక్ ఐలాండ్స్ కోఆపరేషన్(ఫిపిక్) సదస్సులో ప్రధాని కీలక ప్రసంగంచేస్తారు. పోర్ట్ మోర్స్‌బీలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సు సందర్భంగానే 14 దేశాధినేతలు ఒకేచోట కలుసుకునే అవకాశం ఏర్పడుతోంది. ప్రధానిమోడీచేసే ప్రతి విదేశీ పర్యటనలోనూ భారతీయ సంస్కృతి ప్రతిబింబించేలా చూసుకుంటారు. జపాన్‌పర్యటన సందర్భంగా హిరోషిమాలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన మోదీ పపువన్యూగునియాలో తిరుక్కురల్ అనే తమిళభాషను అక్కడి స్థానిక భాష టాక్‌పిసిన్‌లో తర్జుమాచేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. ఇక మోడీ మంగళవారం పాల్గొనే సిడ్నీలోని పార్రామాట్టా సబర్బ్‌ను అధికారికంగానే ఆస్ట్రేలియ ప్రభుత్వం లిటిల్ ఇండియాగా నామకరణంచేసింది.

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

≫క్రమం తప్పకుండా సమీక్ష జరుగాల్సివుండగా 2013 తరువాత కాలంలో రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల అభ్యున్నత,వారి హక్కులకు సంబంధించి ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశం జరుగని విషయాన్ని ప్రస్తావిస్తూ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం చట్టం అమలులో గత ప్రభుత్వం దృష్టి పెట్టకపోగా,అత్యంత దుర్మార్గంగా వ్యవహరించిందన్నారు. ఉన్నత స్థాయిలో ఎన్నడు ఎస్సీ,ఎస్టీల సంక్షేమంపైన దృష్టి పెట్టలేదన్నారు.మన ప్రభుత్వం ఆ కోవలోని పరిస్థితులు లేకుండా తీసుకుంటున్న చర్యలు మంచిఫలితాలను ఇచ్చిందన్నారు.ఇప్పుడు మనం ప్రత్యేక దృష్టి పెడుతున్నామన్నారు. మనం ప్రతి ఏటా తప్పని సరిగా హైపవర్, విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.ఆ విధంగా మనం ప్రతి ఏటా పరిస్థితులను సమీక్షించుకుందన్నామన్నారు,ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఓపీ పంపాలన్నారు. దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సివుందన్నారు.లోటు పాట్లను మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు.ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీలు కలిసి ఎస్సీ,ఎస్టీ కాలనీల్లోకి వెళ్లాలన్నారు. తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్థం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు. ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లా స్థాయిలో హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు.ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షల్లో పాల్గొనాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు,సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు.దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సీఎం తెలిపారు.ప్రకాశం,కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీ యూనిట్లలో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించేట్లు సీఎం స్పష్టం చేసారు.ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరుపతి, సివిల్ సర్వీస్‌లకు వెళ్లే వారి కోసం విశాఖలో, గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాల కోసం విజయవాడలోను శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్నారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైప్పటికీ ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్టీ,ఎస్సీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుందన్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే.సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుందన్నారు.అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై.వీటిపై మరోసారిచర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకం పైనా, బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు.అణగారిన వర్గాలకు మంచి జరగాలన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాల్లో కీలక ప్రాధాన్యతను ఇస్తున్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం!

≫వేతనాలు చెల్లిస్తున్నారు. మిగిలిన వారిని ఇంజనీరింగ్ విభాగంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు, పార్కుల్లో కాపలా దారులుగా, పాఠశాలల్లో అటెండర్లుగా నియమించారు. అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లలో పనులకు కొందరు కార్యాలయంలో రెవెన్యూ, శానిటరీ, టౌన్‌ప్లానింగ్ విభాగాల్లో సహాయకులుగా కొందరు, అధికారులు ఏర్పాటు చేసుకున్న అద్దె వాహనాలకు డ్రైవర్లుగా మరికొందరు ఉంటూ అసలు పనుల జోలికే వెళ్లడం లేదు. విధులకు హాజరయ్యే కార్మికుల మస్టర్‌లో కూడా మతలబుచేసి రానివారికి హాజరు వేసి ఆ డబ్బులను పర్యవేక్షకులు జేబుల్లో వేసుకుంటున్నా రనే ప్రచారం జరుగుతుంది. ఇటీవల రిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు, పారిశుధ్య పనులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అంతకు ముందు సమావేశంలో ఏ కార్మికుడు ఎక్కడ పనిచేస్తున్నాడో వివరాలు చెప్పాలని కోరినా అధికారులు సమాచారం బహిరంగ పరచడంలేదు. ఉన్నవారి చేత సక్రమంగా పనులు చేయించకుండా ప్రతిపాదించడం విశేషం. పోస్టుల నియామకంలో డబ్బులు చేతులు మారుతున్నాయనే విమర్శలున్నాయి.



రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న సోనియా గాంధీ

# హెచ్‌యుటి భారీ కుట్ర!

≫మారణహోమానికి పాల్పడిన ఐసిస్ తరహాలో దేశంలోని అనేకచోట్ల ముఖ్యంగా హైదరాబాద్‌లో వరస పేలుళ్లకు పాల్పడేందుకు కుట్ర పన్నిన విషయాన్ని పోలీసులు వెలుగులోకి తెచ్చారు. కాగా హెచ్‌యుటి ఉగ్రవాద కుట్రలో మలేషియాకు పారిపోయిన ముంబాయికి చెందిన కరుడుగట్టిన ఛాందసవాదిని, పలు ఉగ్ర కేసుల్లో నిందితుడుగా వున్న జాకీర్ నాయక్ వ్యవహారం పైనా మధ్యప్రదేశ్ ఏటిఎస్, తెలంగాణ సిఐ సెల్ విచారణ చేపట్టింది. హిందూ మతం నుంచి ముస్లిం లోకి మారి తన పేరును సలీంగా మార్చుకున్న తన కుమారుడు వైద్య అలియాస్ సలీం, కోడలు గురించి అతని తండ్రి ముంబాయిలో మీడియాకు వెల్లడించిన విషయాలను ఈ సందర్భంగా ఇరు రాష్ట్రాల పోలీసులు పరిశీలించనున్నారు. తన కుమారుడు, కోడలు జన్మతా హిందువులు అయినా 2013లోనే మత మార్పిడి ద్వారా ముస్లింలుగా మారారని, తాను ఎంత చెప్పినా వినకపోవడంతో ఇద్దరిని ఇంటి నుంచి గెంటి వేశానని సలీం తండ్రి చెప్పడం సంచలనం రేపింది.

# రాజధానిపేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం

## అమరావతిలో వేలకోట్లు వెనకేసుకున్న ఘనత టీడీపీదే : మంత్రి ఆదిమూలపు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రాష్ట్రాన్ని కబళించటానికి వచ్చినాలుగుందులు వస్తున్నాయని, వాటి వలన ప్రజలకు నష్టం వాటిల్లుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఆదివారం యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల పంచాయతీ గంగుపల్లి గ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయనపాల్గొని ప్రతిగడపకు వెళ్లి వైసిస్సార్పీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టిడిపి అధినేత చంద్రబాబు, ఆయన తనయుడు లోకేష్, బాబు దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ రాష్ట్రంపై పద్దారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్ధపు రాతలు వ్రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశంపార్టీ నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. అమరావతిని బూచిగా చూపించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి వేలకోట్లు వెనకేసుకున్నారన్నారు. ఆ తరువాత మరోసారి గద్దె ఎక్కేందుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అక్కా,చెల్లెమ్మలకు పసుపు కుంకుమ పథకం ప్రవేశపెట్టి మొండిచేయి చూపారని, టీడీఎ గమ నించి రాష్ట్ర ప్రజలు 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీని అడ్రస్ లేకుండా చేశారన్నారు. అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీని భారీ మెజార్టీతో గెలిపించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారని ఆయన అన్నారు. ఆనంతరం విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన గుర్రపుశాల పంచాయతీ కార్యదర్శి ఎలక శ్రీనును సస్పెండ్ చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ సేథు మాదవన్‌ను ఆదేశించారు. అంతే కాకుండా 14మంది వాలంటీర్లు ఉండగా కేవలం 7మంది మాత్రమే కార్యక్రమానికి హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు.

| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:187 | DAY - KUIL SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 972381 | 1st Prize Rs.100000/- 897573 |
| 2nd Prize Rs.7000/- 32896 | 2nd Prize Rs.7000/- 35293 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09867 37444 57731 62837 78688 | 16616 36204 45222 62359 62518 |
| 83896 86525 89952 95894 98576 | 73477 74037 86040 95072 95662 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1551 2137 2745 5257 7671 8007 8185 | 3163 4174 4322 5171 6726 7079 7485 |
| 9394 9671 9850 | 8150 9218 9250 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0657 2223 2545 3625 4040 5145 5391 | 2059 2442 3256 6383 6781 6836 7036 |
| 6094 6743 7306 | 7481 9287 9301 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0181 1603 3303 5022 5972 7387 8951 | 0267 1663 3192 4251 6226 7585 9008 |
| 0211 1724 3442 5113 6108 7433 9129 | 0270 2014 3243 4349 6312 7661 9139 |
| 0383 1758 3463 5247 6155 7458 9188 | 0535 2025 3315 4351 6542 7669 9256 |
| 0426 1936 3725 5316 6156 7463 9235 | 0669 2182 3375 4433 6741 7710 9283 |
| 0726 1947 3740 5331 6387 7470 9247 | 0793 2187 3386 4481 6742 7934 9557 |
| 0744 2047 3802 5343 6473 7545 9531 | 0973 2279 3438 4740 6752 7991 9576 |
| 0782 2090 3925 5384 6517 7996 9602 | 1111 2446 3471 4768 6978 8242 9628 |
| 0803 2155 4004 5421 6526 8064 9638 | 1184 2465 3609 5011 7001 8287 9766 |
| 0852 2163 4304 5486 6748 8085 9708 | 1230 2534 3635 5105 7074 8647 9859 |
| 0909 2495 4486 5525 6842 8141 9936 | 1240 2736 3665 5285 7304 8699 9880 |
| 0927 2556 4618 5643 6857 8365 | 1292 2829 3673 5346 7333 8763 |
| 1035 2796 4709 5698 6973 8562 | 1428 2851 3839 5431 7338 8863 |
| 1332 2858 4844 5783 7001 8596 | 1438 3017 3968 5844 7401 8891 |
| 1379 3052 4946 5931 7196 8899 | 1624 3026 3971 6091 7432 8944 |
| 1446 3060 4987 5948 7206 8913 | 1628 3049 3983 6176 7448 8969 |

| ROSA DEAR SILVER SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:187 | DAY - DEAR SERIES Dr No:187 |
| 1st Prize Rs.100000/- 528685 | 1st Prize Rs.100000/- 177926 |
| 2nd Prize Rs.7000/- 28866 | 2nd Prize Rs.7000/- 66117 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09300 09892 35939 37871 76470 | 05157 19064 35290 59066 59068 |
| 82906 86699 87254 90537 98222 | 59623 87598 93689 95196 99557 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1387 4961 5340 5552 6127 7548 7694 | 0126 2214 4698 5740 5860 7388 7923 |
| 8024 9802 9829 | 8766 9278 9819 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0455 2642 3571 3619 3789 3856 4824 | 0228 0375 2912 2983 3670 7538 7558 |
| 4830 4928 7771 | 7804 9188 9203 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0230 0992 2854 4510 5911 7362 9402 | 0131 1459 2645 3972 5020 6862 8498 |
| 0250 1175 2877 4529 6360 7414 9430 | 0186 1553 2693 4109 5254 7055 8572 |
| 0287 1227 3178 4538 6473 7425 9449 | 0330 1745 2975 4277 5303 7237 8751 |
| 0290 1239 3195 4656 6527 7948 9616 | 0414 1775 3162 4324 5324 7261 8945 |
| 0301 1373 3226 4787 6537 8076 9625 | 0499 1929 3206 4329 5377 7380 9156 |
| 0405 1461 3474 5037 6649 8235 9691 | 0658 2032 3308 4379 5415 7420 9368 |
| 0431 1471 3511 5098 6661 8313 9767 | 0710 2062 3365 4487 5632 7470 9408 |
| 0506 1480 3645 5188 6901 8398 9855 | 0738 2121 3468 4560 5686 7542 9737 |
| 0605 1711 3706 5290 7000 8605 9947 | 0780 2338 3583 4568 5855 7607 9788 |
| 0650 1776 3743 5311 7001 8632 9965 | 0860 2395 3609 4588 5892 7623 9893 |
| 0662 1797 3837 5323 7104 8639 | 0898 2415 3652 4643 5962 7653 |
| 0794 1833 3912 5505 7126 8983 | 1154 2435 3764 4746 5968 7702 |
| 0809 2123 4164 5627 7140 8993 | 1286 2439 3890 4782 6119 8001 |
| 0931 2460 4396 5645 7158 9102 | 1308 2512 3940 4854 6363 8236 |
| 0953 2501 4401 5687 7246 9199 | 1345 2640 3961 4913 6584 8319 |

| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:187 | DAY - VAIRAM SERIES Dr No:46 |
| 1st Prize Rs.100000/- 313797 | 1st Prize Rs.50000/- 827364 |
| 2nd Prize Rs.7000/- 11231 | 2nd Prize Rs.7000/- 71857 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12856 26849 37106 41350 61619 | 20460 24022 41690 43089 44794 |
| 64845 74264 75336 84694 92302 | 45968 71667 87253 87418 93596 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1225 2321 4063 4168 5057 5514 5652 | 1270 1613 2105 3513 3901 4255 4893 |
| 9329 9332 9749 | 5212 5272 7657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1341 3038 4169 4408 4652 5351 6407 | 0736 2052 4477 5551 5701 7539 8199 |
| 6654 6751 7428 | 8636 8732 8924 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0114 1458 2563 3927 6135 8114 9351 | 0032 1427 2933 5127 6118 7618 9011 |
| 0156 1630 2573 4260 6236 8139 9368 | 0221 1453 2942 5151 6152 7673 9063 |
| 0259 1712 2678 4355 6544 8203 9432 | 0467 1472 3429 5170 6323 7699 9120 |
| 0630 1854 2797 4453 6812 8343 9456 | 0473 1819 3463 5201 6503 7717 9130 |
| 0677 1865 2892 4476 6966 8356 9526 | 0544 1889 3643 5230 6615 7838 9171 |
| 0739 1951 3026 4630 6971 8388 9683 | 0583 1939 3786 5249 6661 7896 9279 |
| 0790 1996 3210 4826 6982 8459 9748 | 0851 1976 3876 5454 6724 8004 9443 |
| 0866 2044 3235 4943 7492 8521 9950 | 0871 2065 3972 5486 6743 8078 9617 |
| 0928 2088 3267 5083 7539 8580 9957 | 0883 2114 4013 5669 6903 8205 9751 |
| 0973 2314 3446 5208 7652 8609 9992 | 0915 2211 4118 5765 6916 8536 9997 |
| 0986 2330 3547 5292 7702 8646 | 0990 2246 4356 5800 7015 8771 |
| 0988 2414 3639 5451 7788 8791 | 1135 2380 4387 5819 7362 8835 |
| 1075 2501 3667 5557 7880 9177 | 1142 2404 4714 5936 7433 8886 |
| 1216 2507 3879 5585 7900 9180 | 1358 2791 4961 6004 7496 8901 |
| 1242 2544 3881 5759 7933 9267 | 1423 2813 5007 6023 7570 8925 |

| NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:187 | DAY - MANI SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 689285 | 1st Prize Rs.50000/- 439309 |
| 2nd Prize Rs.7000/- 58207 | 2nd Prize Rs.7000/- 75668 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03990 04090 11224 14148 22242 | 35654 35949 38343 43321 44324 |
| 22691 23614 70118 93676 94309 | 50268 65110 70649 93338 94024 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0107 0563 1059 1452 4870 5968 7375 | 0218 1401 4534 4711 5646 6240 6319 |
| 8727 8833 9112 | 7289 8638 9688 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0088 2473 2923 3994 4132 5830 5883 | 1555 2175 3310 4403 5725 6668 8490 |
| 7535 8343 9494 | 9575 9679 9712 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0082 1316 2948 4502 6094 7300 8779 | 0022 2239 3370 4320 5799 7320 8636 |
| 0104 1384 2993 4843 6154 7320 8831 | 0042 2313 3437 4450 5847 7448 8807 |
| 0204 1445 3117 4903 6237 7322 8949 | 0150 2372 3579 4588 5945 7650 9025 |
| 0301 1472 3182 4924 6279 7355 9020 | 0226 2410 3607 4604 6001 7763 9029 |
| 0338 1814 3428 5055 6415 7625 9035 | 0436 2431 3663 4813 6104 7851 9322 |
| 0373 1887 3443 5344 6500 7693 9417 | 0740 2474 3806 5009 6114 7976 9346 |
| 0483 1979 3641 5366 6627 7964 9444 | 0805 2508 3885 5171 6182 7977 9626 |
| 0486 2114 3646 5497 6712 8057 9866 | 0850 2559 3930 5179 6220 8112 9668 |
| 0534 2123 3718 5523 6810 8133 9890 | 1440 2611 3951 5205 6258 8204 9941 |
| 0592 2340 3739 5602 6961 8215 9892 | 1577 2715 3960 5320 6359 8232 9974 |
| 0702 2523 3755 5664 7065 8401 | 1694 2942 4010 5384 6427 8319 |
| 0788 2575 3916 5695 7082 8415 | 1710 2991 4056 5443 6496 8396 |
| 0880 2748 4011 5861 7225 8427 | 1861 3048 4141 5533 6828 8480 |
| 1104 2788 4089 5870 7234 8614 | 2087 3143 4145 5705 6984 8494 |
| 1278 2935 4348 5981 7261 8656 | 2139 3189 4249 5772 7091 8575 |

| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:187 | DAY - VISHNU SERIES Dr No:187 |
| 1st Prize Rs.50000/- 245744 | 1st Prize Rs.50000/- 147120 |
| 2nd Prize Rs.7000/- 28903 | 2nd Prize Rs.7000/- 64435 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09862 30860 30898 33897 38660 | 07595 08379 16868 28610 34946 |
| 44691 48028 52047 53257 58223 | 50907 54876 72505 95987 97585 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1142 2388 3246 4607 4638 4817 4992 | 0170 0375 0775 1249 1505 3535 4951 |
| 5286 7031 9083 | 7265 8867 9474 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0377 0658 0964 2282 3418 3498 4116 | 0673 1908 1987 5117 5424 7292 8508 |
| 4485 6475 7952 | 8530 9046 9262 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0191 1556 3103 4743 6085 7061 8818 | 0022 1366 3152 4506 5902 7325 8702 |
| 0199 1621 3108 5349 6164 7077 8884 | 0041 1411 3188 4585 5913 7460 8799 |
| 0339 1656 3143 5395 6215 7170 9017 | 0254 1431 3209 4841 6033 7483 8805 |
| 0356 1997 3191 5464 6220 7258 9073 | 0295 1602 3253 5047 6189 7628 8969 |
| 0584 2070 3548 5474 6271 7335 9299 | 0318 1832 3339 5171 6384 7757 9003 |
| 0794 2091 3647 5494 6486 7410 9368 | 0418 1919 3425 5217 6392 7904 9084 |
| 1001 2239 3676 5549 6487 7650 9575 | 0475 2149 3517 5236 6429 7969 9108 |
| 1016 2311 3922 5567 6520 7756 9690 | 0513 2534 3588 5318 6596 7977 9375 |
| 1068 2506 3941 5603 6528 8158 9824 | 0550 2596 3593 5482 6760 7985 9685 |
| 1084 2546 3995 5678 6608 8336 9948 | 0734 2597 3688 5588 6787 8179 9761 |
| 1196 2553 4036 5681 6662 8460 | 0773 2604 3708 5669 6800 8186 |
| 1229 2922 4383 5743 6727 8463 | 0849 2671 3887 5747 6827 8272 |
| 1342 2937 4573 5794 6752 8515 | 0874 2711 4181 5817 7097 8466 |
| 1347 3052 4622 5987 6795 8564 | 1034 2863 4285 5861 7171 8540 |
| 1406 3092 4681 6038 6896 8578 | 1126 3090 4295 5871 7244 8637 |

| SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:21/05/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:187 | DAY - LION SERIES Dr No:46 |
| 1st Prize Rs.50000/- 281321 | 1st Prize Rs.50000/- 523547 |
| 2nd Prize Rs.7000/- 79678 | 2nd Prize Rs.7000/- 67635 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13600 24725 35605 46412 57342 | 12562 23136 23837 34617 45727 |
| 57510 68321 79207 81534 92420 | 56763 67844 78634 89500 91266 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0324 1074 1491 1945 2015 3064 5478 | 0516 0897 1120 2830 3814 5149 5659 |
| 5971 6092 6316 | 6652 7524 9068 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0447 0795 1820 2631 3503 5770 6043 | 0054 0577 0686 2081 2283 3628 4377 |
| 6840 7610 8589 | 5086 6069 6766 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1302 3020 4297 5623 7512 8902 | 0080 1662 2925 4446 5744 7240 9329 |
| 0179 1319 3058 4588 5656 7644 8909 | 0251 1747 2928 4522 5941 7282 9391 |
| 0271 1326 3130 4614 5688 7957 9124 | 0275 1833 3092 4606 5995 7375 9511 |
| 0281 1351 3229 4674 5842 7983 9138 | 0337 2114 3367 4630 6241 7624 9562 |
| 0510 1446 3526 4780 5942 8116 9162 | 0367 2186 3454 4761 6503 7695 9629 |
| 0535 1561 3712 4909 6033 8127 9213 | 0444 2252 3614 4782 6532 8012 9655 |
| 0729 1683 3757 4935 6144 8166 9508 | 0454 2354 3750 4841 6649 8159 9720 |
| 0909 1869 3777 5022 6554 8326 9590 | 0802 2538 3918 4887 6660 8180 9823 |
| 0932 2097 3784 5100 6790 8356 9634 | 1176 2555 3943 4980 6702 8309 9882 |
| 0972 2174 3808 5340 6830 8484 9868 | 1286 2578 3946 4997 6719 8348 9963 |
| 0974 2371 3917 5361 6913 8561 | 1321 2660 4031 5375 6780 8609 |
| 1006 2384 4060 5398 7106 8620 | 1511 2690 4046 5539 6884 8697 |
| 1085 2419 4063 5553 7124 8711 | 1514 2701 4118 5563 6897 8782 |
| 1107 2778 4116 5584 7444 8719 | 1561 2796 4126 5663 7040 8855 |
| 1208 2811 4237 5619 7498 8747 | 1609 2896 4365 5693 7215 8876 |

# హైదరాబాద్‌లో ఆదిమానవుని ఆనవాళ్లు

## తాబేలుగుండు కింద కనిపించిన ఆధారాలు

**హైదరాబాద్, మే 21,ప్రభాతవార్త:** సహజసిద్ధంగా ఏర్పడిన అలనాటి అద్భుత శిలాసౌందర్యానికి హైదరాబాద్ పెట్టింది పేరు. నగరంలోని చారిత్రక శిలలకు ఒక్కోదానికి ఒక్కో పేరుటుంది. వాటిని కాపాడుకునేందుకు గత దశాబ్దాలుగా కొందరు కృషి చేస్తున్నారు. అందులో భాగంగానే చరిత్రకారులు శివనాగిరెడ్డి, హరగోపాల్ ఆదివారం జూబ్లీహిల్స్ ప్రాంతంలోని తాబేలుగుండు ప్రాంతంలో పరిశీలిస్తుండగా రాతియుగపునాటి ఆనవాళ్లు బయటపడ్డాయి. సంపన్నుల ఆవాసాలకు నెలవైన హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలోని బిఎస్‌ఆర్ హిల్స్ లో గల తాబేలుగుండు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న పురావస్తు శాఖాధికారులకు అక్కడ అనుకోకుండా ఆదిమానవుల కాలంనాటి పనిముట్లు దొరికాయి.ఈతాబేలు గుండు అనేది దాదాపు 20మంది ఆదిమానవులకు తాత్కాలిక ఆవాసంగా ఉపయోగపడి ఉండవచ్చునని చరిత్రకారులు భావిస్తున్నారు. తాబేలు గుండు కింద దొరికిన రాతి గొడ్డళ్లు పాతరాతియుగపు గొడ్డళ్లకంటే ఆధునికంగా ఉన్నాయన్నారు. వీటిలో పెద్దది 12 సెంటీమీటర్ల పొడవు, 7.2 సెంటీమీటర్ల వెడల్పు ఉందని పేర్కొన్నారు. చూడటానికి సాధారణ రాళ్లలాగే కనిపిస్తున్న ఈశిలాయుధాలు కొత్తరాతి యుగాల నాటివని కొత్తరాతియుగపు మానవుల సాంకేతిక నైపుణ్యానికి ఇవి అద్దం పడుతున్నాయన్నారు. ఆదిమానవులు ఆహార సేకరణలో భాగంగా వీటిని గొడ్డళ్లుగా ఉపయోగించి ఉంటారని భావిస్తున్నారు. తాజాగా బయటపడ్డ రాతి ఆయుధాల ఆధారంగా హైదరాబాద్ మహానగరంలో మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంటుందని పురావస్తుశాఖ అధికారులు పేర్కొంటున్నారు.

# సిఎం జగన్ శంకుస్థాపన

≫యితే 80వేల టన్నుల బరువుతో వచ్చే భారీ ఓడలు సైతం సురక్షితంగా మచిలీపట్టణం పోర్టుకు రాగలుగుతాయి. బందరు పోర్టుకు ఈనెల22న తపసిగూడెంలో సిఎం జగన్ శంకుస్థాపన చేయనుండటంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకుంది.బందరు పోర్టు మచిలీపట్టణం ప్రజల సుదీర్ఘకాల స్వప్నం.గతంలో ఈ పోర్టు నిర్మాణానికి ఆయా ప్రభుత్వాల పరంగా ప్రయత్నాలు జరిగాయి.ముఖ్యంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అప్పటి శాసనసభ్యుడు పేర్నినాని పలు పర్యాయాలు చేసిన విజ్ఞప్తి, పోర్టు నిర్మాణానికి ఆ నాటికి వరకు చోటు చేసుకున్న పరిస్థితులను వివరించారు. పోర్టు అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని దివంగత రాజశేఖరరెడ్డి భారీగా నిధులు కేటాయించారు.అంతేకాకుండా 2008 ఏప్రిల్ 23వ తేదిన వైఎస్ శంకుస్థాపన చేసారు. 2009 సెప్టెంబరులో ఆయన ఆకాల మృత్యువాత పడటంతో పోర్టు పనులు ముందుకు సాగలేదు. దివంగత కొణిజేటి రోశయ్య హయాంలో నిర్మాణానికి టెండరు ఖారారు చేసినా అనివార్యకారణాల వలన ఆ పనులు ముందుకు సాగలేదు.ఈ దశలో సిఎం జగన్ పోర్టు నిర్మాణానికి కీలకహామీనిచ్చి సోమవారం శంకుస్థాపన చేస్తున్నారు.30నెలల్లో నిర్మాణం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.ఆదివారం పోర్టు శంకుస్థాపన పనులకు పూర్వరంగ చర్యలను మాజీ మంత్రులు పేర్నినాని, కొడాలి నాని, ముఖ్యమంత్రి కార్యనిర్వాహక వ్యవహారాల ఇన్‌చార్జి,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్, జిల్లా కలెక్టరు పి.రాజాబాబుతో కలిసి పర్యవేక్షించారు.

# 10 గ్రాములు 70 వేలా!

≫ ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీనోట్లతోనే భద్రపరుచుకుంటారన్నది జగమెరిగిన సత్యం. ఈకోణంనుంచి ఆలోచించే ఆర్థికశాఖ చేపట్టిన బహుళ కసరత్తుల్లోభాగంగా నగదు చెలామణిలో కొరతలు లేకుండా ఆర్బీబీ ఈ చర్యలుచేపడుతోంది. దీనివల్ల లక్షలకోట్లవరకూ మూలుగుతున్న నల్లధనం ఒక్కసారిగా వ్యవస్థలోకి అందుబాటులోకి వస్తుంది. బ్యాంకుల్లో డిపాజిట్లు కూడా పెరిగే ఛాన్స్ ఉంటుంది. వ్యవస్థలో నగదు చెలామణి కొరతలేకుండా ఉండేందుకు ఇదొక మంచి కార్యాచరణగానే ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. అయితే సోషల్‌మీడియాలో ఈ మార్పిడిపై పలు రకాలుగా రావడంతో ఎస్‌బిఐ స్పందించింది. రెండువేల నోట్లను ఒకరోజు 20వేలకు మించకుండా డిపాజిట్‌చేసుకోవచ్చు. ఎలాంటి రిక్విజిషన్ ఫారాలు, ఆధార్ వంటి గుర్తింపుకార్డులు కూడా అవసరం లేదు. బ్యాంకర్లు కూడా వీటిపై విస్తృత ప్రచారంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది. ఎస్‌బిఐ ఈదిశగా ముందు అవగాహన పెంచే కార్యక్రమం చేపట్టడంవల్ల కష్టమర్లలో కొంతమేర ఆందోళన తగ్గింది. నోట్ల చెలామణి కూడా చేసుకోవచ్చు. అయితే అది సెప్టెంబరు 30వరకే అమలులో ఉంటుంది. ఆ తర్వాత ఇక 2000 నోట్లు మార్కెట్‌లో ఎక్కడా కనిపించవు. ఇపుడు కరెన్సీ నోట్ల ఉపసంహరణ వల్ల చెలామణి ఉన్న నోట్లలో 89శాతం కరెన్సీ చివరిదశకు వస్తోంది. 2016 నుంచి ఇప్పటివరకూ నాలుగైదేళ్లపాటు మాత్రమే ఈనోట్లు చెలామణి అయ్యాయి. కరెన్సీ నోట్ల చెలామణి 2018 మార్చి 31 నాటికి 6.73 లక్షలుంటే 2023 మార్చి 31 నాటికి 3.62 లక్షలకు తగ్గిపోయింది. అంటే ఈ అత్యధిక విలువలున్న నోట్లను రోజువారి కార్యకలాపాల్లో అత్యంత తక్కువగా మాత్రమే వినియోగిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. ఏది ఏమైనా రెండువేల నోట్ల రూపంలో భద్రపరుచుకున్న మొత్తాలన్నీ ఇపుడు ఆర్‌బీఐ పుణ్యమా అని బ్యాంకర్లకు డిపాజిట్ల రూపంలో కూడా పెరుగుతాయి. అంతేకాకుండా చిన్న విలువలున్న నోట్లకు ఇపుడు భారీ డిమాండ్ ఏర్పడింది. రెండువేల నోట్లస్థానంలో అంతేమొత్తం విలువలున్న చిన్న విలువలనోట్లు ఇపుడు బ్యాంకులు సిద్ధంచేసుకోవాలి. వాటిపై ఆంక్షలు విధిస్తూ బ్యాంకులు తమ డిపాజిట్లు పెంచుకునేందుకు ఈ చిన్నవిలువల నోట్లకు కృత్రిమ కొరతను సృష్టించినా ఆశ్చర్యపోనవసరం లేదని కరెన్సీ మార్కెట్‌నిపుణులు అంచనావేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**22-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి కృత్తిక

తదియ రా.09-50; మృగశిర ఉ.09-42

వర్జ్యం 06-44 ల 08-27

రా.కా.ఉ.7-30 - 9-00 వ

యమగండం ఉ.10-30 ల 12-00 వ

దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** మానసిక ప్రశాంతత లభిస్తుంది. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** ముఖ్యమైన పనుల్లో ప్రతికూలత లుంటాయి. ఆర్థిక ఇబ్బందులు.

**మిథునం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కర్కాటకం:** వాహన ప్రాప్తి. వ్యాపారులకు లాభాలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి.

**సింహం:** గృహ సౌఖ్యం. శారీరక, మానసిక వత్తిడికి లోనవుతారు.

**కన్య:** విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**తుల:** శుభ కార్యాలకు హాజరవుతారు. విద్యార్థులకు పరీక్షల్లో విజయం లభిస్తుంది.

**వృశ్చికం:** శారీరక శ్రమ చేయాల్సి వస్తుంది. కుటుంబంలో ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఉద్యోగులకు పనివత్తిడి.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మీనం:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. వ్యాపారులకు పోటీ అధికం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

22-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 111, పేజీలు : 10+4 వెల : 6.50


**స్టేడియంలో తొక్కిసలాట 12 మంది మృతి**

**కార్ రేసింగ్‌లో కాల్పులు: మెక్సికోలో 10 మంది మృతి**

5లో

# ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి చర్యలు

## గ్రూప్ 1, 2 ఉద్యోగాలకోసం విజయవాడ, తిరుపతి, విశాఖలో శిక్షణ సంస్థలు

## ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళిక: సిఎం జగన్



**విజయవాడ.మే21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎస్సీ.ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించే అన్నిహక్కులకు అనుగుణంగా అమలు చేయాలని సిఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికార యంత్రాంగానికి ఇచ్చారు.ఈ అంశానికి సంబంధించి సిఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు. వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు.ఎస్టీ,ఎస్సీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టింది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు పూర్తి స్థాయి జీవన భద్రత కోసం అన్ని విధాలుగా చర్యలు చేపడుతుంది. వారికి సామాజిక భద్రత, విద్యా, ఉపాధుల కల్పనలో ప్రణాళికాబద్దంగా చర్యలు చేపట్టింది.

ఇదే సందర్భంలో దళితుల సంక్షేమానికి రూ.40 వేలను ప్రభుత్వం కేటాయించింది. ఎస్సీ ఎస్టీ అత్యాచారం. హత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.గడిచిన ఆరేళ్లతో పోలిస్తే రాష్ట్రంలో గత మూడేళ్లలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టపరిధిలో 22శాతం వరకుకేసులు తగ్గాయన్నారు.గడిచిన ఆరేళ్లలో పోలిస్తే ఇవి చాలా తక్కువనన్నారు. ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి (స్టేట్‌లెవల్) హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు. ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.కింది వర్గాలపట్ల గత ప్రభుత్వం చులకనగా వ్యవహారించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం బలహీన, బడుగు వర్గాలను ఎవ్వరెన్ని అడ్డంకులు సృష్టించిన ఆదుకుంటుందన్నారు. వారి పట్ల ఎవ్వరైనా నిర్లక్ష్యంగా వ్యవహారించిన సహించమన్నారు. చట్టానికి ఎవ్వరు అతీతులు కారనే దృక్పథానికి అనుగుణంగా నియమ,నిబంధనలను ప్రకారం చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎస్సీలపై హద్దులు మీరి ప్రవర్తించడమే కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్పై, సీఐలపై తీవ్రస్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. వేధింపులకు గురైన కేసుల్లో బాధితులకు ఆర్థిక సహాయాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నామన్నారు.

గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల ఆత్మగౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరించాయన్నారు, వారి కనీస హక్కులకు భంగం కలుగుతున్నా, నిమ్మకు నీరెత్తిన రీతిలో వ్యవహరించాయన్నారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలుపై ≫2



పపువాన్యూగినియా ఎయిర్‌పోర్ట్‌లో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతూ పాదాభివందనం చేస్తున్న ఆదేశ ప్రధాని జేమ్స్ మరాపే

# మీరాక మాకు పెద్ద చిక్కులే తెస్తోంది!

## ప్రధాని మోడీతో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఛలోక్తులు

**న్యూఢిల్లీ, మే 21:** జి7 దేశాల సదస్సులో పాల్గొన్న మోడీ అక్కడే ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోని అల్బనీస్ ఆధ్వర్యంలో క్వాడ్‌నేతల సమావేశం జరిగింది. ప్రధానితోపాటు జపాన్‌ప్రధాని పుకుషిమా, ఆస్ట్రేలియానుంచి ఆల్బనీస్, అమెరికానుంచి జోబైడెన్‌లు ఈసదస్సులో పాల్గొన్నారు ఈసందర్భంగానే ఆస్ట్రేలియా ప్రధానిచేసిన వ్యాఖ్యలు ఇతర దేశాల నేతలను విస్తుపోయేలాచేసాయి. ప్రధాని మోడీ సదస్సులో పాల్గొనేందుకు వస్తున్నారని తెలిసి దేశంలోని అనేకమంది ప్రముఖులు, విభిన్న రంగాల నిపుణులు మొత్తం హాజరయ్యేందుకు టికెట్లకోసం తహతహలాడుతున్నారని, గతంలో ≫2

# 10 గ్రాములు 70 వేలా!


## 2వేల నోట్ల ఉపసంహారణతో పసిడికి పెరుగుతున్న డిమాండ్

### రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లవైపు కూడా దృష్టి

### నల్లధనం వెలికితీతకే నోట్ల రద్దు అంటున్న సంపన్నులు



**న్యూఢిల్లీ, మే 21:** భారత రిజర్వుబ్యాంకు 2000 కరెన్సీ నోట్లను చెలామణి నుంచి ఉపసంహారించుకుంటున్నట్లు ప్రకటించిన వెంటనే బ్యాంకులకు డిపాజిట్ల తాకిడి పెరిగింది. ఆర్థికవ్యవస్థలోకి నగదు చెలామణిని పెంచేందుకు చేపట్టిన చర్యగానే ఈ నోట్లరద్దును భావించే అవకాశం ఏర్పడుతోంది. దీనివల్ల ఆర్థిక వ్యవస్థల్లోకి నగదు ప్రవేశం పెరిగి లావాదేవీలకు మరింత ఎక్కువ ఆస్కారం కలుగుతుంది. అంతేకాకుండా ధనవంతులు తమ వద్దభద్రంగా దాచుకున్న కోట్లకొద్దీ సొమ్ములు ఎక్కువగా అత్యధిక విలువలున్న కరెన్సీ నోట్లరూపంలోనే భద్రపరుచుకుంటుంటారు. ఇపుడు సెప్టెంబరు 30వ తేదీకి మాత్రమే గడువు విధించడంతో వాటన్నింటినీ ముందు మార్పిడి చేసుకోవడం లేదా ఉన్న నోట్లతో విలువైన ఆస్తులు కొనుగోలుచేయడం ముమ్మరంచేసారు. అత్యధికంగా బంగారం కొనుగోలుకు మొగ్గుచూపిస్తున్నారు.



దేశవ్యాప్తంగా హైదరాబాద్‌లో బంగారం ధరలు సుమారు 59 వేలకు దరిదాపుల్లో ఉన్నాయి. ఈ నోట్లమార్పిడి విధానం అటు బ్యాంకులకు కొంత వెళు తుంటే మరికొంత బంగారం మార్కెట్‌వైపు మళ్లుతోంది. ఆపై వ్యాపారులు కూడా తాము దిగుమతిచేసుకునే బంగారానికి, ఆభరణాల తయారీ మార్కెట్‌లో వీటిని మార్పిడిచేసుకునే వెసులుబాటు ఉంటుంది. 2016లో ప్రవేశపెట్టిన ఈ రెండువేల నోట్లు ఆనాటి 500 కరెన్సీ, వెయ్యి రూపాయల నోట్లరద్దుకు ప్రత్యామ్నాయంగా వచ్చాయి. అయితే లావాదేవీల పరంగా రెండు వేల కరెన్సీ నోట్లు వినియోగం తక్కువగానే ఉన్నట్లుగా ఆర్బీఐ గుర్తించింది. ఈ క్రమంలోనే ఈనోట్లను రద్దుచేసి ప్రత్యామ్నాయ చిన్న విలువలున్న కరెన్సీలు ప్రస్తుతం అమలులో ఉన్నందున వాటినే కొనసాగించేందుకు నిర్ణయించింది. పైకి క్లీన్ కరెన్సీ వ్యవస్థ అన్నట్లు చెపుతున్నా వాస్తవానికి నల్లధనం వెలికి తీతకే ఈ చర్యలుచేపట్టిందని నిష్కర్షగా చెప్పవచ్చని ఆర్థికరంగ నిపుణులు పేర్కొంటున్నారు.

ఈ నోట్లమార్పిడి, డిపాజిట్లవ్యవహారం తెరపైకి రావడంతో ఎక్కువగా ఇపుడు బంగారం కొనుగోలుకు ఆసక్తిచూపిస్తున్నారు. రానురాను తులం బంగారం 70వేలకు వెళ్లినా ఆశ్చర్యం లేదన్నట్లుగా ఈ కొనుగోళ్లు ఉన్నాయి. మరికొందరు అయితే రియల్ ఎస్టేట్, ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులకు ఉపక్రమిస్తున్నట్లు సమాచారం. ఒకప్పుడు మోడీ ప్రభుత్వం ఆదాయపు పన్ను చెల్లింపులకోసం ప్రకటించిన హెచ్చరికలు, బినామీ చట్టానికి తెచ్చిన సవరణలు వంటి వాటితోపాటు ఇపుడు కొత్తగా ఆర్బీఐ పరంగా తీసుకువస్తున్న నోట్ల చెలామణి ఉపసంహారణలు కూడా ప్రత్యేకించి నల్లధనం వెలికితీతకేనని చెప్పనవసరంలేదు. సంపన్నుల ఇళ్లల్లో ≫2

## నేటి విచారణకు రాలేనన్న అవినాష్

### వివేకా హత్య కేసు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి సోమవారం నాటి సిబిఐ విచారణకు రావడం లేదు. ఈ మేరకు అవినాష్ రెడ్డి ఆదివారం నాడు సిబిఐకి లేఖ రాశారు. కర్నూలులోని విశ్వభారతి ఆసుపత్రిలో తన తల్లి లక్ష్మమ్మ అనారోగ్యంతో ఆసుపత్రిలో వున్నందున, ఆమెతో పాటు తాను ఆసుపత్రిలోనే వుండాల్సి వుందని, ఈ క్రమంలో సోమవారం నాటి విచారణకు రావడం లేదని ఆ యన సిబిఐకి లేఖ రాశారు.

తన తల్లి ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాక విచారణకు వస్తానని ఆయన తెలిపారు. కాగా అవినాష్ రెడ్డిని ఈ నెల 15వ తేదీన విచారణకు రావాలని సిబిఐ కోరగా స్వల్ప వ్యవధిలో పిలిస్తే ఎలా అని గైర్హాజర్ అవడం తెలిసిందే. దీని తరువాత 19వ తేదీన మరోసారి రావాలని సిబిఐ కోరగా తన తల్లి అనారోగ్యం పాలవడంతో గైర్హాజర్ అయ్యారు. దీంతో ఈ నెల 22వ తేదీన విచారణకు రావాలని మరోసారి సిబిఐ కోరగా తన తల్లి ఇంకా ఆసుపత్రిలోనే వున్నందున రాలేక పోతున్నానని తెలి పారు. కాగా అవినాష్ రెడ్డి లేఖపై సిబిఐ ఎలా స్పందిస్తుందనేది చూడాల్సి వుంది.

# నేడు బందరు పోర్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో సిఎం జగన్ నేడు పర్యటిస్తున్నారు.ఆయన జిల్లా కేంద్రం మచిలీపట్టణం (బందరులో) పోర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.ఉదయం 8.30గంటల ప్రాంతంలో తాడేపల్లిలోని తన నివాసగృహం నుంచి బయలుదేరి బందరు మండలంలోని తపసిపూడి గ్రామం చేరుకుంటారు. అక్కడ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. తరువాత ఆయన జెడ్పీ సెంటర్‌లోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణానికి భూమి పూజ మొదలైన నాటి నుంచి 30 నెలల్లో ఓడరేవు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం పోర్టు నిర్మాణ బాధ్యతలను చేపట్టిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్‌ను ప్రభుత్వం ఆదేశించిందని మచిలీపట్టణం శాసనసభ్యుడు, మాజీ ఎంఎల్‌ఏ పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆదివారం మీడియాతో తెలిపారు. మచిలీపట్టణం పోర్టు నిర్మాణ మొదటి దశలో వివిధ పనులకు రూ.5,155,73 కోట్లు పెట్టుబడి అవసరమని అంచనా వేసారు.

పోర్టు నిర్మాణాన్ని విడుతల వారిగా చేయాలని ప్రభుత్వం బావిస్తోందని వివరించారు.మొదటి విడుతగా 4 బెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్ బెర్తుగా రెండు జనరల్ కార్గోబెర్తుల నిర్మాణం జరుగుతుంది. ఇందులో ఒకటి మల్టీ పర్పస్‌బెర్త్‌గా రెండు జనరల్ కార్గో బెర్తులు,ఒక బెర్తు బొగ్గు ఎగుమతి కోసం కేటాయిస్తారు. ఈ పోర్టు నిర్మాణం పూర్త ≫2



# ఒంగోలులో పడకేసిన పారిశుధ్యం!

### ప్రతి నెల రెండు కోట్ల రూపాయల ప్రజాధనం ఆవిరి

### అధికారులు, నేతల ఇళ్లల్లో సేవలు చేస్తూ తరిస్తున్న కార్మికులు

### రికార్డుల్లో సేవలు పదిలం.. కార్యాచరణ శూన్యం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ఒంగోలు నగరంలోని పారిశుధ్య సమస్యలు తీరడం లేదు. పారిశుధ్యం, పార్కుల నిర్వహణ లాంటి సేవా పనుల కోసం నగర పాలక సంస్థ నెలకు రూ.2కోట్లు ఖర్చు పెడుతుంది. దీని కోసం నయమించిన 910 మంది కార్మికుల్లో ఎవరు ఏ పని చేస్తున్నారో ఎవరికి అంతుబట్టదు. ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకుల సిఫార్సుల మేరకు ఒప్పంద ఉద్యోగాల్లో చురిన వారిలో కొంతమంది పలుగు, పార పట్టుకొని పారిశుధ్య పనులు చేయడానికి ఇష్టపడటం లేదు. వారంతా పనిచేసే కార్మికులపై పర్యవేక్షకులుగా కాలం వెళ్లబుచ్చుతున్నారు. దాదాపు 80 మంది కార్మికులు అధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనులు చేస్తూ నెలవారీ ప్రభుత్వ వేతనాలు పొందుతున్నారు. మరికొందరు అధికారులు మెహర్బాని పొంది కార్యాలయాల్లో సహాయకులు, డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఇలా ప్రజాధనం హారతి కర్పూరంగా కరిగిపోతున్నాయి. ప్రజలకు సరైన సేవలు అదటం లేదు. ఒక రోజు మురుగుకాలువ శుభ్రం చేస్తేమళ్లీ దాని ముఖం చూసేది దాదాపు పది రోజుల తరువాతే. వీధులు, రోడ్లు చిమ్మడానికి ఓ సమయమంటూ లేదు. ఏదైనా సభలు, సమావేశాలు, వీవీఐపీల పర్యటన ఉంటే షెడ్యూల్ ప్రకారం చేయాల్సిన పని ఆ వారంలో జరగదు. శివారు కాలనీలు, సందు గొందుల్లో పారిశుధ్య పనులకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదు.

ఫాగింగ్ మలాథియాన్ ఆయిల్ స్ప్రేయింగ్ పనులు ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు వెంటపడి అడిగినప్పుడే జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. నిబంధనల ప్రకారం ప్రతి 500 జనాభాకు ఓ పారిశుధ్య కార్మికుడు అవసరం, అదే విధంగా కాలువలు, రోడ్లు పొడవు వెడల్పులు కూడా పరిగణలోకి తీసుకొని నియమిస్తారు. 2011 లెక్కల ప్రకారం నగర జనాభా 2.51 లక్షలు, ఇప్పుడు మూడు లక్షలు ఉంటారని అంచనా, ఆ విధంగా 600 మంది కార్మికులు అవసరం. ఇతరత్రా పనులకు అవసరం కనుక మరో 310 మందిని వీధుల్లోకి తీసుకున్నారు. ఆప్కాస్ ద్వారానెలకు రూ.2 కోట్లు వేతనాలు రూపంలో చెల్లిస్తున్నారు. ఒక్కో ఉద్యోగికి వేతనంగా రూ.18వేల నుంచి రూ.25వేల వరకు లభిస్తోంది. ఇవి కాక కోవిడ్ సమయంలో 75 మందిని విధుల్లోకి తీసుకొని వారికి మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి ≫2

**మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య కేబినెట్** 5లో

**అసోంలో ఇక టీచర్లకు డ్రెస్ కోడ్**

**జీన్స్, లెగ్గింగ్స్, టీషర్టులపై నిషేధం**

5లో



**ప్రముఖ సంగీత దర్శకుడు 'రాజ్' కన్నుమూత**

- 'తెర'లో

# హైదరాబాద్‌లో పేలుళ్లకు హెచ్‌యుటి భారీ కుట్ర!

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఉగ్రవాదుల కార్యకలాపాలలో కొత్త కోణం వెలుగు చూసింది. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ సంస్థ ఉగ్ర కుట్రను మధ్యప్రదేశ్ పోలీసులతో పాటు తెలంగాణ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా మొదట ఐదుగురిని ఆ తరువాత మరొకడిని, అనంతరం మరో ఇద్దరిని, ఆ తరువాత మరో ముగ్గురిని అరెస్టు చేయడం తెలిసిందే. ఈ సంస్థకు సంబంధించి తాజాగా మరిన్ని కుట్రలు వెలుగు చూశాయి. మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు వీటిని తాజాగా ఛేధించారు. హైదరాబా ద్‌లో ఈ సంస్థ పేలుళ్లకు కుట్ర పన్నిందని తాజాగా తేలింది.

ఇందులో భాగంగా హైదరాబాద్‌కు చెందిన యువకులను మొదట భారీగా భర్తీ చేసుకుని, వారికి ఛాందసవాదం నూరిపోయడం, ఆతరువాత వారికి సాంకేతిక అం శాలలో శిక్షణ ఇవ్వడం, చివరగా పేలుళ్లకు ఎలా పాల్పడాలి...? అనే విషయమై తర్ఫీదును ఇవ్వడం చేసినట్లు తేలింది. ఈ సంస్థకు చెందిన 22 మంది ఇప్పటి వరకు పట్టుబడడం తెలిసిందే. ఇందులో హైదరాబాద్‌లోపట్టుబడ్డ వారు 11 మంది వున్నారు. ఇదే సమయంలో సలీం, సల్మాన్ అనే ఇద్దరు కీలక ఉగ్రవాదుల ఆచూకీ ఇంకా పట్టుబడలేదు. హైదరాబాద్‌లో హెచ్‌యుటి తరపున కొత్తగా యువకులను చేర్పించడంలో వీరిద్దరి పాత్ర కీలకంగా వుందని పోలీసులు తేల్చారు. వీరిద్దరు మొహదీపట్నం లో ఓచోట రివాల్వర్ వినియోగంలో శిక్షణ పొందినట్లు తేలింది. ఓ ప్రైవేటు సంస్థలో వీరిద్దరు శిక్షణ పొందిన విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఆ సంస్థ వీరిద్దరి వివరాలు కావాలని, ఆధార్ కార్డులు ఇవ్వాలని కోరడంతో శిక్షణ మానేసినట్లు తేలింది. దీని తరువాత సలీం, సల్మాన్‌లు మరికొందరు యువకులతో కలిసి వికారాబాద్ అడవులు, సిద్దిపేట్ అడవుల్లో ఆయుధాల వినియోగంపై శిక్షణ పొందినట్లు తేలింది. వీరిద్దరి సె ల్‌ఫోన్లు స్విచాఫ్ చేయడంతో వీరి కోసం గాలింపు ముమ్మరం చేశారు. హైదరాబాద్‌లో కొత్తవారి చేత పేలుళ్లకు పాల్పడేందుకు వీరిద్దరు పథకం పన్నినట్లు తేలింది. ఈ క్రమంలోనే యువతను ఆకర్షించేందుకు యూట్యూబ్‌ను కూడా ప్రారంభించినట్లు పోలీసుల విచారణలో తేలిం ది. వీరిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. వీరిద్దరు పట్టుబడితే మరిన్ని విషయాలు వెలుగుచూసే వీలుంది.

ఇదిలావుండగా హెచ్‌యుటి కుట్రలకు సంబంధించినకేసులో హైదరాబాద్‌లోని ఓ మెడికల్ కాలేజిలో హెచ్ఓడిగావున్న సలీం కీలకంగా వున్నట్లు తేలింది. ఇతను జన్మతా హిందువు అయినప్పటికీ మత మార్పిడి ద్వారా ముస్లింలోకి మారి ఆనక ఉగ్రవాదిగా మారిపోవడంపై పోలీసులు షాక్‌కు గురయ్యారు. ఇతను అనేక మంది యు వకులను మతమార్పిడి ద్వారా ముస్లిం మతంలోకి మార్చడంతో పాటు వీరిని ఉగ్రవాదులుగా తీర్చి దిద్దినట్లు తేలింది. యూరప్ దేశాల్లో ≫2

వార్త

జరిగిన దానికై వెనక్కి చూడక,
జరుగబోయే దానికై ముందుకు నడువు.
-మాస్కినా

# 'అణు' ముప్పులేని ప్రపంచానికి జి7 పిలుపు

అణుబాంబులతో దద్దరిల్లి సుమారు 2.10 లక్షలమంది ప్రాణాలను హరించిన నగరంలో ఇపుడు అగ్రరాజ్యాల కూటమి భేటీ అవుతోంది. జపాన్‌లోని హీరోషిమా నగరంలో ఏర్పడిన ఈ కూటమి సదస్సుకు అమెరికా, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, బ్రిటన్‌దేశాలు హాజరవుతుంటే ప్రత్యేక అతిథిగా భారత్‌హాజరవుతోంది. గడచిన ఏడాదికాలంగా దేశంపై దండయాత్రసాగిస్తూ అతలాకుతలం అవుతున్నా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీసైతం ఈ సదస్సులో అగ్రనేతలను కలుసుకుంటారు.వారి మద్దతు ఇప్పటికే కూడగట్టినా మరింతగా ఆయుధ సహకారం కోరేందుకు రష్యాను మరింతగా ఏకాకి చేయాలన్న లక్ష్యంతోను ఈ దేశాల అగ్రనేతలందరినీ కలుసుకుని మద్దతును కూడగట్టేప్రయత్నం చేస్తున్నారు. హీరోషిమా నగరంలో ఈ సదస్సు నిర్వహణకు సైతం ప్రత్యేకకారణాలు లేకపోలేదు. ఒకప్పుడు అమెరికా ప్రయోగించిన లిటిల్‌బాయ్, ఫ్యాట్‌మాన్ అణుబాంబులు సృష్టించిన విధ్వంసంనుంచి కోలుకుని ఇపుడు అత్యంత ఆధునికనగరంగా భాసిల్లుతున్న నగరంలో సదస్సుకు అతిథ్యం ఇచ్చేందుకు జపాన్ ముందుకు వచ్చింది. ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూనే అణుయుద్ధంలేని ప్రపంచాన్ని సృష్టించాలన్న ప్రత్యేక సందేశం ఇచ్చేందుకుగాను ఈ సదస్సును ఇక్కడే నిర్వహించాలని నిర్ణయించారు. అణుక్షిపణుల పరీక్షలు, అణ్వాయుధ సంపత్తినిపోగుచేసుకుంటున్న చైనా, ఉత్తర కొరియా దేశాలకు ఈ వేదికగా హెచ్చరికలుసైతం చేయాలని జి7 కూటమి నిర్ణయించింది.ఇప్పటికే ఉత్తరకొరియా పలుపర్యాయాలు అణుక్షిపణుల పరీక్షలు నిర్వహించడంతోపాటు పలు క్షిపణుల తయారీని కూడా చేపట్టిన సంగతి తెలిసిందే. అలాగే తైవాన్‌పై సైనికచర్యను వెంటనే ఉపసంహరించుకుని ఆదేశ హోదాను, స్వేచ్ఛా వాణిజ్యాన్ని గౌరవించాలనికూడా చైనాకు అల్టిమేటమ్ ఇచ్చాయి. ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ఇప్పటికైనా విరమించుకోవాలని హీరోషిమా సదస్సుద్వారానే ప్రపంచం అణుయుద్ధం ముప్పులేని ప్రపంచంగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్న పిలుపును ఇవ్వాలన్న అజెండాతో ఈ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. డిజిటలైజేషన్, కరెన్సీ మార్పిడి వ్యవహారాలతోపాటు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు, ద్వైపాక్షిక భేటీలు కూడా కొనసాగనున్న జి7 దేశాల కూటమి సదస్సు ఇపుడు హీరోషిమా వేదికపై అత్యంతప్రత్యేకతను సంతరించుకుంది.రష్యాపై అమెరికా, ఇతర దేశాలు విధించిన ఆంక్షలు, యుద్ధం కారణంగా యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షలు, పరిమి తులపైన కూడా ఈసదస్సులో నేతలు సమీక్షించారు. సమీక్షించనున్నారు. విదేశీ పెట్టుబడులు, వాణిజ్యంతో పాటు ఆధునిక టెక్నాలజీ, డిజిటైజేషన్ వంటివాటి వినియోగం మరింతపెంచేందుకు ఇపుడిపుడే సంపన్నదేశాలు కృషిచేస్తున్నాయి. వాటిని మరింతగా బలోపేతం చేసుకుని కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థలతో అమలుకు భారత్ స్ఫూర్తిదాయకం కానున్నది. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా విరివిగా వినియోగంలోనికి వచ్చిన కృత్రిమమేథను బాధ్యతాయుత వినియోగంపైనా ఈ సదస్సులో తీర్మానం చేయనున్నట్లు తెలుస్తోంది. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే ఈ కృత్రిమమేథ వ్యవస్థలు, చాట్‌జిపిటి వంటి సందేశాత్మక సంస్థలు యాప్‌ల వినియోగంపై పరిమితులు విధించిన సంగతి తెలిసిందే. ప్రపంచ వ్యాప్తంగా సాంకేతికపరిజ్ఞానం ఆధునిక పుంతలు తొక్కుతున్న తరుణంలో చాట్‌జిపిటి, కృత్రిమమేథ ఇపుడు ప్రధాన వనరులుగా మారిపోయాయి. ఇతర దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని విధివిధానాలకు అనుగుణంగా డిజిటల్ ఆర్థికవ్యవస్థలను కూడా సృష్టించుకునే దిశగా ఈ జి7 సంపన్న దేశాలు హీరోషిమా వేదికగా చర్చిస్తున్నాయి. వీటన్నింటితోపాటుగానే ఇపుడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఉగ్రవాదంపైనా సమైక్య కృషి అవసరమన్న భారత్ వాదనను మరోసారి ఇదేవేదికపై ప్రస్తావించనున్నది. చైనా చొరబాట్లు, ఇతర చిన్నదేశాలపై ఆధిపత్యం, పెత్తనం వంటి వాటిని విమర్శించడంతోపాటు చైనా, రష్యాలకు ఈ వేదికపైనుంచి హెచ్చరికలు జారీచేయాలన్నదే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. విద్వేషదూషణలు, ఆన్‌లైన్ వేధింపులు వంటి వాటిని కూడా నిర్మూలించేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరస్పర సహకారం కూడా తీసుకునే దిశగా ఈ జి7 దేశాల సదస్సులో ప్రధాన అజెండాఅంశాలుగా నిలుస్తున్నాయి. గడచిన రెండుదశాబ్దాలుగా భారత్ ఈ సదస్సుకు ప్రత్యేక అతిథిగా హాజరవుతోంది. ఈ ఏడాదే జి20 దేశాల సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారత్‌కు ఈ జి7 దేశాధినేతలు కూడా వస్తున్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు,అంతర్జాతీయ జలరవాణా పరంగా అగ్రరాజ్యాలకు ఎదురవుతున్న సమస్యలు వంటి వాటివి చర్చించే ఈ వేదికపై ప్రపంచ దేశాలకు అవసరం అయ్యే పలుకీలక అంశాలను కూడా ప్రస్తావించే అవకాశం ఉంది. అలాగే కీలక సరఫరాల పరంగా రష్యాపై ఈయూ దేశాలు విపరీతంగా ఆధారపడకూడదని కూడా నిర్ణయించాయి. దక్షిణచైనా సముద్రంలో చైనా చేపట్టిన మిలిటరీ విన్యాసాలను కూడా ఈ సంపన్నదేశాల కూటమి తీవ్రంగా వ్యతిరేకించింది. తైవాన్ జలసంధిమార్గంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగితేనే ప్రపంచభద్రతకు ఎలాంటి ముప్పు ఉండదని ఈ వేదికపై నుంచి చైనాకు అగ్రదేశాలు పిలుపునిచ్చాయి. మొత్తంగా చూస్తే ఆనాటి విధ్వంసానికి గురయి లక్షలమంది ప్రాణాలను బలిగొన్న హీరోషిమా నగరంలో జి7 సదస్సు నిర్వహించడం ఇపుడు చారిత్రక సదస్సుగా పరిగణించవచ్చునడంలో ఎలాంటి సందేహంలేదు.

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే దానిని సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని, ఈ రోజు మనం ప్రజల్ని విద్యావంతుల్ని చేయాలి.



జాన్ ఎఫ్. కెనడీ

## ప్రజావాక్కు



### రైతులను తక్షణమే ఆదుకోవాలి!

గత ఏప్రిల్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులుతీవ్రంగా నష్టపోయారు. పంటల బీమా విషయంలో అనేక లోపాలు ఉన్నట్లు పత్రికల్లో కథనాలు వస్తున్నాయి. రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి గారు పంట నష్టం వివరాలు తీసుకుని ఈ నెలాఖరులోపు రైతులకు పరిహారం అందిస్తామని చెబుతున్నారు.అయితే గత మార్చినెలలో కురిసిన అకాల వర్షాలకు జరిగిన పంటనష్టం అంచనాలే ఇంతవరకు పూర్తికాలేదు. మంత్రిగారుఆ విషయం మరిచినట్లున్నారు. రైతులను ఆదుకోవడం లో ప్రభుత్వంలో చిత్తశుద్ధి లోపించింది. ప్రతి సమస్యకు కోర్టు వాయిదాల్లో ఏదో ఒక తేదీ చెప్పడం, ఆ తర్వాత ఆ వూసే మరిచిపోవడం ఆనవాయితీగా మారింది. రైతు భరోసా కేంద్రాలు అమూల్ పాల సేకరణ కార్యక్రమానికి పరిమితమయ్యాయి. ఇంతకన్నా సిగ్గుచేటు ఏముంది?.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

### జిఓ 111 ఎత్తివేత దురదృష్టకరం

జిఓ111ను ఎత్తివేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడందురదృష్టకరం. హైదరాబాద్ మహానగర ప్రజలకు మంచి నీరుఅందించే ఉద్దేశ్యంతో జంట జలాశయాలైన హిమాయత్ సాగర్, ఉస్మాన్‌సాగర్‌లు కలుషితం కాకుండా పర్యావరణాన్ని దృష్టిలోఉంచుకొని గతంలో కొన్నిషరతులతో అప్పటి సర్కారు 111 జిఒను అమల్లోకి తెచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతోజలాశయాలు పర్యావరణం కలుషితమయ్యే ప్రమాదం ఉంటుంది. వ్యవసాయ భూములు, నివాస భూములుగా మారుతాయి.ఆ పరిధిలో ఉన్న 84 గ్రామాల రైతులు పంట సాగుకుదూరమయ్యే అవకాశంఉంటుంది. ఈఅంశంపై న్యాయస్థానాల్లో ఎన్నోకేసులున్నప్పటికీ సర్కారునిర్ణయం గమనార్హం.

-తలారిగణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### అర్హులైన వలంటీర్లకు అవార్డులేవి?

రాష్ట్రప్రభుత్వంగత మూడుసంవత్సరాలనుండి ఉత్తమ గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న, సేవా ప్రజ అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ యేడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం2,33,719 మంది గ్రామ, వార్డు, సచివాలయ వలంటీర్లను నగదు పురస్కారాలతో సత్కరించే వలంటీర్లకువందనం అనే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా 10 రోజులపాటు పండుగ వాతావరణంలో అందిస్తోన్న ఈ అవార్డులు చాలా మంది అర్హులైన వలంటీర్లకు అందలేదు.

-బట్టా రామకృష్ణ, నెల్లూరుజిల్లా

### మంచినీళ్ల వ్యాపారం

రాష్ట్రంలోమినరల్‌వాటర్ పేరిటకోట్లరూపాయల అక్రమ వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. పల్లెలు, పట్టణాలు, నగరాలలో గుర్తింపు లేని వాటర్ ప్లాంట్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చి ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అనుమతులు లేకుండా నీళ్ల వ్యాపారం నడుస్తుంది. అధికారులు కూడా మామూళ్లకి ఆశపడి ఈ వాటర్ ప్లాంట్‌లవైపు చూడడం లేదు. ఒక్కో వాటర్ క్యాన్‌కి రూ.20 నుండి రూ.30 వరకు వసూలు చేయడం జరుగుతుంది. మినరల్ నీళ్లు తాగడం వల్ల కీళ్ల నొప్పులు,అనారోగ్యం బారిన పడుతున్నారు. వాటర్ క్యాన్‌లనుశుభ్రం చేయకపోవడం వల్ల అడుగుభాగంలో నాచు లాంటి పచ్చని పదార్థం పేరుకుపోయి ఆ నీళ్ల ప్రజలు తాగడానికి వాడడం వలన విరోచనాలు కావడం జరుగుతుంది. అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లను అధికారులు తక్షణమే సీజ్ చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సిబిఐ దర్యాప్తు ఎందుకు?

వివేకానంద రెడ్డి హత్య తర్వాత రక్తపుమరకలు ఎవరు తుడిచారో అందరికీతెలుసు అనిరాష్ట్రప్రభుత్వ సలహాదారు మీడియా ముందుకు వచ్చారు. నిజమే హత్యను గుండెపోటుగా చెప్పడం నారాసుర రక్తచరిత్రకథనాలు రాయించడం, కేంద్రహోంమంత్రి కి తప్పుడు ఫిర్యాదు ఇవ్వడం ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలకు ముఖ్యంగా పులివెందుల ప్రజలకు తెలుసు. పాలకులకు పూర్తి వివరాలు తెలుసు. అయినా కేసు దర్యాప్తు సిబిఐకి ఎందుకు వెళ్లింది.మరలఆదర్యాప్తు పక్కరాష్ట్రంనుంచి ఎందుకు చేయాల్సి వచ్చిందో మాత్రం ప్రజలకు తెలియదు. సిబిఐ వారు దర్యాప్తు చేపట్టిన నాడే పత్రికల్లో హత్యకు సంబంధించిన సమాచారం తెలిసినవారు ఇవ్వవలసిందిగా పత్రికల్లో ప్రకటన ద్వారా కోరారు. మరి ఆనాడు సజ్జల రక్తపు మరకలతో సహా ఆయనకు తెలిసిన సమాచారం సిబిఐకి ఎందుకు ఇవ్వలేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బోగీల సంఖ్య పెంచాలి

ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే రైళ్లు ఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.ప్యాసింజర్ రైళ్లను రద్దుచేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లగామార్చి సాధారణ బోగీలను తగ్గించడం తో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగాఉంది. సామాన్య ప్రజలుప్రయాణం చేసే ప్యాసింజర్ రైళ్ల సంఖ్య పెంపుతోపాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే రైళ్లలో సాధారణ బోగీలు, పరిశుభ్రంగా ఉండే మూత్రశాలలు ఏర్పాటు చేయాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# సమ్మె రాజ్యాంగబద్ధమైన హక్కేనా?

అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.



నీలం సంపత్

సమ్మె హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కేనా అనే ప్రశ్నకు అనేక సందర్భాల్లో న్యాయస్థానాలు ఖరాఖండిగా ఔననేసమాధానంతో అనేక తీర్పులు ఇచ్చిన వైనం బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో ప్రశ్నించే హక్కుతోనే ఈ దేశానికి స్వాతంత్ర్యమిచ్చిన వైనాన్ని, అదే హక్కుతో ఎనిమిదేళ్ల క్రితం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన చారిత్రక సత్యాన్ని ఎలా విస్మరించగలం? కాని దీనికి భిన్నంగా ఉద్యమ పార్టీ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన అనేక పోరాటాలకు వేదికగా కొనసాగించిన ధర్నాచౌక్‌ని ఎత్తేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం పట్ల ఉద్యమకారులు, ప్రజాస్వామికవాదులు ఒకింత విస్మయానికి గురైన మాట వాస్తవమే. అయితే తదనంతర పరిణామాల నేపథ్యంలో న్యాయస్థానాల జోక్యంతో సదరు పోరాటాల వేదిక ఉద్యమకారులకు అందుబాటులోకి రావడం గమనార్హం. దానికి కారణంగా ప్రభుత్వం చెప్పిందేమిటంటే స్వరాష్ట్రంలో అడగకుండానే అందురు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యతను మేమే తీసుకుంటాం. కాబట్టి ధర్నాచౌక్‌లూ, కార్మిక సంఘాలెందుకని ఎదురు ప్రశ్నించినవైనాన్ని తెలంగాణ సమాజం మరిచిపోలేదు. అయితే ఒకప్పుడు పరాయి పాలకుల పాలనలో తాము ఎదుర్కొన్న సమస్యలను స్వరాష్ట్రంలో పరిష్కరించుకోవాలనే సంకల్పంతో ఆర్టీసీ కార్మికులు సమ్మెకు పూనుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమ విజయం కోసం ఆర్టీసీ కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఆ ప్రజారవాణాసంస్థ అస్థిత్వంకోసం,మనుగడకోసం దాని కార్మికులు చేసిన సమ్మెను కూడా ప్రభుత్వమే బలవంతంగా నీరుగార్చిందని ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్‌లుగా పనిచేసిన ఏడువేలపై చిలుకు ఉద్యోగులు సైతం రెండేళ్లపాటు ఉద్యోగాలు కోల్పోక తప్పలేదు.విఆర్‌ఏల సమ్మె కూడా అర్థాంతరంగానే కొండెక్కింది.ఆ తర్వాత విద్యుత్ ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మెలు సైతం ప్రభుత్వ ఒత్తిళ్లతోనే అటకెక్కిన వైనం బహిరంగ రహస్యమే. అంతర్జాతీయ సమాజం ఒత్తిళ్లతో బ్రిటిష్ ఇండియాలో ఆనాటి పాలకులు సైతం ఆదరించినఉద్యోగుల సమ్మె హక్కుపట్ల ప్రభుత్వ వైఖరి రోజురోజూ అత్యంత దురదృష్టకరంగా పరిణమిస్తోందని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. నిజానికి రాజరికం, ప్రజాస్వామ్య వ్యవస్థల మిశ్రమంగా నేటికీ కొనసాగుతున్న బ్రిటన్ కూడా కార్మికుల, ఉద్యోగుల సమ్మె హక్కుని ఆదరిస్తూనే ఉంది. రాజ్యాంగ నిబంధనలననుసరించి తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు ప్రయత్నిస్తున్న ప్రతిసారీ ప్రభుత్వం విభిన్నవ్యూహాలూ, ఎత్తులూ, ఎత్తుగడలతో సమ్మె ఏదైనా,ఎవరు చేసినా అంతిమంగా దానిపై ప్రతిపక్ష ప్రేరేపిత తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నిరోధక, ప్రభుత్వ వ్యతిరేక సమ్మెగా ముద్రవేస్తూ దానిని అణచివేసే ప్రయత్నం చేస్తున్నదని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల్లో నిజానిజాలెలా ఉన్నా ఉద్యోగులు సమస్యల విషవలయంలో చిక్కుకుని విలవిల్లాడినప్పుడే అనివార్యంగా సమ్మెలవైపు వెళ్తారనేది మాత్రం పచ్చినిజం.దానికి కొనసాగింపుగా రాష్ట్రంలో ఉద్యోగులు చేసే ప్రతి సమ్మె ప్రభుత్వ ఒత్తిళ్లతో అర్ధాంతర ముగింపునకు గురవుతున్నదనే వార్తలు నిజమైతే అవి ఉద్యోగుల సంక్షేమానికి హాని కలిగించేవేనని చెప్పక తప్పదు. రాజకీయ పరిశీలకులు ఊహించినట్టుగానే నిన్నటికీ నిన్న



9300పై చిలుకు తెలంగాణ రాష్ట్ర జూనియర్ పంచాయతీ కార్యదర్శులు,ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె విషయంలోనూ అదే జరిగింది. ఎంతో శాంతియుతంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగంగా కొనసాగిన సకల జనుల సమ్మెను గుర్తుచేస్తూ ప్రారంభమైన సమ్మె రెండు వారాలు పూర్తికాకముందే ప్రభుత్వంతో ఏచర్చలూ జరపకుండానే, కాగితాలపై నిర్దిష్ట హామీ ఏదీ రాకుండానే బలవంతపు విరమణకు బలైంది. నిజానికి ఉద్యోగాల్లో చేరినప్పటి నుండి నేటివరకూ వారి ఉద్యోగ జీవనయానం నిప్పుల కొలిమిపై నడకలాగానే కొనసాగిన వైనం గమనార్హం. పంచాయతీ రాజ్ శాఖ నేతృత్వంలో నియామకం చేయబడిన చట్టబద్ధమైన ఎంపిక కమిటీద్వారా నిర్వహించిన రాత పరీక్ష ద్వారా నియామక పత్రాలు పొంది ఉద్యోగంలో చేరిన జె.పి.యస్‌లు స్థానిక సంస్థల్లో జీవిస్తున్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్నిప్రజాసంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ఎంతో అంకితభావంతో అమలుపరిచిన ఫలితమే ఈ రోజు స్వచ్ఛసర్వేక్షణ్, గ్రామాల పరిశుభ్రత,మౌలిక సదుపాయాల కల్పన, లాంటి అంశాలలో 79 అవార్డులు ఈ రాష్ట్రం గెలుపొందడానికి కారణంగా గుర్తించక తప్పదు. సదరు విజయాల వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, మంత్రులు సంబంధిత అధికారులు ప్రదర్శించిన దాబు,దర్పం కేంద్ర ప్రభుత్వంపై ఎదురుదాడి చేసే ప్రతి సందర్భంలో తమ గ్రామాల్లో పరుగుపెడుతున్న ప్రగతి గురించి మాట్లాడే క్రమంలో ఆప్రగతి రథచక్రలుగా వ్యవహరిస్తున్నజెపియస్‌ల, ఓపియస్‌ల సమస్యల పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.రాజ్యాంగబద్ధమైన హోదాలో మంత్రిగా వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధి జెపియస్‌లకు సమ్మె చేసే హక్కే లేదని ఆహక్కుని ఒదులుకుంటూ బాండ్ పేపర్‌పై అంగీకార పత్రాన్ని ఇచ్చిన తర్వాతనే వారికి నియామక ఉత్తర్వులు ఇచ్చామని చెప్పడం హాస్యాస్పదమే కాదు చట్టవిరుద్ధం కూడానని న్యాయనిపుణుల నిశ్చితాభిప్రాయం.ఇంతటితో ఆగకుండా సమ్మెను విరమింపచేయడానికి ఉద్యోగుల కుటుంబ సభ్యులను సైతం బెదిరించడానికి ప్రభుత్వం దిగజారడం అత్యంత బాధాకరమని ఇలాంటి సంఘటనలు రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ జరగలేదని ఉద్యోగ సంఘాల నాయకులు వాపోవడం గమనార్హం. రాష్ట్రంలో శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులు మూడు సంవత్సరాల సర్వీసుని పూర్తి చేసుకున్న తర్వాత వారి సర్వీసులను రెగ్యులర్ చేయాల్సిందేనని చట్టనిబంధనలు ప్రభుత్వానికి తెలియవా? సర్వీస్ నిబంధనలలో భాగమైన ఈ సాధారణ ప్రక్రియ గొంతెమ్మ కోరికెలా అవుతుంది? వారి సర్వీసులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరాలేమిటి? కారణాలేమైనా ప్రభుత్వం సదరు కాలపరిమితిని నాలుగేళ్ల చేసినా ఓపికతో ఎదురుచూసి ఆ తర్వాతనైనా మా సర్వీసులను రెగ్యులర్ చేయమని ప్రాధేయపడడం వారిని ఉద్యోగం లోంచి తొలగించేంత నెరమేలా అవుతుందో బుద్ధిజీవులకు అర్థం కావడం లేదు. నాలుగేళ్ల ఉద్యోగ జీవనంలో వారిపై అజమాయిషీ కోసమే సృష్టించబడిన ప్రత్యేక అడిషనల్ కలెక్టర్ల వ్యవస్థ నేతృత్వంలో దినదిన గండంగా ఎదుర్కొంటున్న వృత్తిపరమైన, నిధుల కేటాయింపుల పరమైన, వనరుల అందుబాటు, రాజకీయపరమైన ఒత్తిళ్ల నేపథ్యంలో నలభై మంది సహోద్యోగుల బలవంతపు మరణాలను కళ్లారా చూసిన జెపియస్‌లు,ఓపియస్‌లైన సదరుమరణాలకు కారణం ఉద్యోగ భద్రత లేకపోవడమేనని గుర్తించి, ఒకవేళ వారి సర్వీసులు రెగ్యులరైజ్ చేసి వుంటే మరణించిన అభాగ్యుల కుటుంబ సభ్యులకు సముచిత నష్టపరిహారంతో పాటు కారుణ్య నియామకాల అవకాశముంటుందని ఆశపడడం తప్పెలాఅవుతుంది. అంతేకాదు తమ దైనందిన ఉద్యోగ జీవనంలో ప్రాణమున్న యంత్రాలుగా పనిచేసిన కార్యదర్శులకు సాధారణ లీవులతోపాటు మెడికల్, మెటర్నిటీ లీవులు అందుబాటులోకి రాకపోవడానికి కారణం వారి సర్వీసులు రెగ్యులరైజ్ కాకపోవడమే. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో భాగంగా ప్రమాదాలలో గాయపడిన లీవ్ సదుపాయం లేక వైద్య లీవ్‌సదుపాయాలు లేక నాలుగేళ్లుగా వారనుభవించిన బాధలు వర్ణనాతీతం. ఇక మెటర్నిటీ సెలవు సదుపాయం లేక మహిళా జూనియర్ గ్రామపంచాయతీ కార్యదర్శులు అనుభవించిన ప్రసవ వేదన హృదయాలను ద్రవింపచేసేది. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సర్వీసుల రెగ్యులరైజేషన్ సమస్యను సానుభూతితో అధ్యయనం చేసి సానుకూలంగా పరిష్కరించేలా చూడాలి. ●

# వైద్యులపై దాడులను అరికట్టే చట్టాలు చేయాలి

డాక్టర్ జి. రవికృష్ణ

భారతీయ వైద్యసంఘం (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ప్రపంచంలోనే అతిపెద్దవృత్తి సంఘం. మన దేశంలో అన్నిరాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో 1750 శాఖలలో నాలుగు లక్షలమంది వైద్యులు సభ్యులుగా ఉన్నారు. మన రాష్ట్రంలో 96శాఖలలో ఇరవైవేలమంది సభ్యులున్నారు. ఐఎమ్ఎ అంటే ప్రైవేట్ వైద్యుల సంఘం అనే అపోహ ఉంది.కానీ ఈ సంఘం సభ్యులు ప్రభుత్వ,ప్రైవేట్ ఆస్పత్రులలో, వైద్య కళాశాలలో సేవలు అందిస్తున్నారు. ఇటీవల కాలంలో ఆస్పత్రులపై, వైద్యులపై భౌతిక దాడులు దేశవ్యాప్తంగా పెరిగిపోతున్నాయి. గతవారం కేరళలో యువ వైద్యురాలు వందనా దాస్ హత్యకు గురైననేపథ్యంలో వాటిని నివారించి వైద్యులు తమ వైద్యసేవలు నిర్భయంగా, స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో అందించేలా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చట్టాలు తక్షణం తీసుకురావలసిన అవసరం ఉంది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2008లో దేశంలోనే మొట్టమొదటిసారిగా వైద్యులపై, ఆస్పత్రులపై దాడుల నిరోధానికి చట్టంతీసుకువచ్చారు. తర్వాత 14 రాష్ట్రాల్లో ఇదే విధమైన చట్టాన్ని తీసుకురావడం జరిగింది. అయితే అప్పట్లో మన రాష్ట్ర చట్టంలో నేరారోపణ రుజువైన వారికి మూడు సంవత్సరాల కారాగార శిక్ష పొందుపరచడం జరిగింది. ఈ చట్టం ప్రకారం దోషులపై బెయిల్ ఇవ్వడానికి వీలులేని విధంగా అరెస్ట్ చేయడానికి అవకాశం ఉండేది. అయితే పోలీసు మాన్యువల్‌లో ప్రస్తుతం ఏడుసంవత్సరాల కనీస కారాగార శిక్షఉన్న వారిపై మాత్రమే నాన్ బెలబుల్ అరెస్టు చేయడానికి అవకాశం ఉండడంతో ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసి కనీస కారాగార శిక్ష ఏడు సంవత్సరాలకు మార్చి కఠిన చర్యలు తీసుకోవడానికి అనుకూలంగా పటిష్టమైన చట్టాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐఎమ్ఏ డిమాండ్ చేస్తున్నది. డాక్టర్ వందనా దాస్ హత్య తదుపరి కేరళలో ప్రస్తుతమున్న రాష్ట్ర వైద్య రక్షణ చట్టాన్ని కఠినతరం చేస్తామని కేరళరాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా అమలు చేయడానికి అనుకూలంగా జాతీయస్థాయిలో వైద్యుల, ఆస్పత్రుల రక్షణచట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వానికి ఐఎంఎ జాతీయ సంఘం రాష్ట్రసూచనలు కొన్ని సంవత్సరాలుగా పలుసందర్భాల్లో విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ కేంద్రప్రభుత్వం ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం శోచనీయం. ఇంకా ఎంతమంది వందన దాస్‌లు ప్రాణాలుకోల్పోతే కేంద్ర ప్రభుత్వానికికనువిప్పు కలుగుతుందో తెలియడం లేదు.ఆస్పత్రుల్లో రోగులు చనిపోయిన సందర్భాలలో చికిత్సలలో లోపాలపై వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు పరిగణనలోకి తీసుకోవాలి.ముగ్గురు వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక ఆధారాలున్నాయని నిర్ధారించిన తర్వాత మాత్రమేకేసులు నమోదు చేయాలి. వైద్యులపై నిర్లక్ష్యం ఆరోపణలపై కేసులు నమోదు చేసినప్పటికీ, వైద్యులని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. దీనికి సంబంధించి నిర్దిష్టమైన ఒకే విధానం అన్నిచోట్ల అమలు చేసేలా పలు రాష్ట్రాల్లో ఉన్న విధంగా రాష్ట్ర హోంశాఖ అన్ని జిల్లాల పోలీసు అధికారులకు, పోలీసు స్టేషన్లకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ఆదేశాలు జారీ చేయాలి. దేశంలో, మనరాష్ట్రంలో అధికశాతం ప్రజలకి వైద్యం ప్రైవేట్ రంగంలోనే అందుతున్నది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఏర్పాటుచేసే సమయంలో ఉన్నవివిధ అనుమతులు, లైసెన్సులు ఏకగవాక్ష విధానంలో ఇవ్వాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తూ, ఆరోగ్యశ్రీ పరిధిని మరింత విస్తృతంచేసి అన్నిరకాల జబ్బులను ఇందులో చేర్చడం, కోలుకునే సమయంలో ఆర్థికసహాయం ఇవ్వడం ద్వారా రాష్ట్రంలోని పేద మధ్యతరగతి ప్రజలకు అత్యున్నత స్థాయి వైద్యం అందిస్తున్నది. ఈపథకం మరింత ఎక్కువగా చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి తేవడానికి ప్రస్తుతం ఉన్న కనీస 50 పడకల నియమాన్ని సడలించి 20పడకల వసతికలిగి,ఆరోగ్యశ్రీ నిబంధనలతో ఏర్పాటు చేసిన ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్నఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ అనుమతులు ఇవ్వాలి. ప్రభుత్వానికి ఈ విషయాన్ని సీరియస్‌గా శీఘ్రంగా పరిశీలించాలి. ఆరోగ్యశ్రీ బకాయిలను పూర్తిస్థాయిలో త్వరితగతిన చెల్లించాలి. అధిక మొత్తంలో పలు ఆరోగ్యశ్రీ ఆస్పత్రులకు రాష్ట్రవ్యాప్తంగా బకాయిలు ఉండడంతో ఆయా ఆస్పత్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఆధునిక చికిత్సల కోసం వినియోగించే పరికరాలఖరీదు పెరుగుతూ ఉండడంతో తదనుగుణంగా ప్రభుత్వం చెల్లించే ఆరోగ్యశ్రీ ప్యాకేజీలను పెంచాల్సిన అవసరం ఉంది.●

# ప్రాంతీయ పార్టీలు ఆత్మపరిశీలన చేసుకోవాలి!

అశోక్ దానవత్

రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నవేల అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను వారి పార్టీలవైపు ఆకర్షించుకునే విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే దీనికోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు వారి అధికార పార్టీ ప్రారంభించిన, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి గొప్పగా చెప్పుకుంటే, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులూ వారి పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే కార్యక్రమాల గురించి, బిజెపి, బిఆర్‌ఎస్ ప్రభుత్వాల వైఫల్యాలు గురించి ప్రజల్లో ఎండగడుతున్నారు.అయితే ఇది సాధారణంగా ఏరాష్ట్రంలో, ఏ దేశంలో అయినా ఎన్నికలు జరిగేటప్పుడు జరిగే మామూలు సర్వసాధారణ ప్రక్రియ. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఈసారి తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాదు అని తెలిసినా తమ పార్టీ తెలంగాణలో చెప్పుకోదగ్గ సీట్లు తెచ్చుకొని దక్షిణ భారతదేశంలో తమ ఉనికిని చాటుకోవాలని అనేక విధాలుగా ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తుంది. ఈ ప్రయత్నాలు అందరు చేసేవే అయితే ఈసారి ఎప్పుడు లేని విధంగా కొత్తగా అసలు ఏం జరుగుతుంది? మునుపెన్నడూ లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడు లేని ఈస్థాయి మతవిద్వేశం ఇప్పుడు ఈఎన్నికలకే పునాదులుగా ఎందుకు మారుతుంది? అనే అనేక ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అది ఎలాఉన్నా ఈ మత రాజకీయాలు ఇప్పుడు పుట్టుకొస్తున్నాయా అంటే దాని జవాబుకాదు అనే చెప్పాల్సి వస్తుంది. ఎందుకంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా అక్కడక్కడ మతఘర్షణలు మనం చూశాం. అయితే ఈ ప్రస్తుత మత విద్వేష రాజకీయాలు దేశంలో తారాస్థాయిలో ఉన్నాయని మనం రోజూ పేపర్లలో మీడియా ఛానళ్లలో చదువుతూ, వింటూనే ఉన్నాం. అయితే ఇది ప్రత్యేకంగా అధ్వాన్నస్థితి స్థాయిలో ఉత్తరాది రాష్ట్రాలలో ఉన్న విషయం మనం గ్రహిస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఈ మత రాజకీయాలు ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉదాహరణకు ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఇంకా ఇతరరాష్ట్రాల్లో ఎక్కువ ఉన్నది అనేది అనేక విశ్వవిద్యాలయాలు,పరిశోధనలు చేసేసంస్థలు అనేక సందర్భాల్లో తెలియచేశాయి. అయితే దీనికి అనేక కారణాలున్నాయి. అది పక్కన పెడితే దక్షిణాది రాష్ట్రాలు నార్త్ ఈస్ట్ రాష్ట్రాలలో హిందుత్వ మత విద్వేష రాజకీయాలు, వాటి ప్రభావం చాలాతక్కువగా ఉంది అనేది చాలా మేరకు మనకు తెలుసు. అందుకే మత విద్వేషాలను సృష్టించే రాజకీయ పార్టీకి ఇక్కడ పలుకుబడి తక్కువ. అంతేకాకుండా ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాల్లో సంక్షేమం, ప్రజల్లో తిరుగుబాటుతనం, విద్యావైద్యం, ఇటువంటి అనేక విధానాలలో దక్షిణాది రాష్ట్రాలు సాధారణంగా ముందు వరుసలో నిలుస్తాయి. ఇంకా ఓ కొద్దిశాతం ఓటర్లు అటువంటి పార్టీలను ఆదరించడం అంతంత మాత్రమే. అయితే ఇప్పుడు తెలంగాణ ప్రత్యేకంగా చూసినప్పుడు ఎన్నికల వరకు బిజెపి పార్టీకి పెద్దస్థాయిలో సీట్లే లేని విషయం మనందరికీ తెలిసిందే. సాధారణంగా ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఎన్నికల్లో పాల్గొని విజయం సాధిస్తే అందులో ఎటువంటి ఇబ్బంది ఎవరికి ఉండదు. అయితే బిజెపి దానికి విరుద్ధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టి హిందూ ఓట్లను ఆకర్షించే విశ్వప్రయత్నాలు చేస్తుంది. ఇందుకు ఉత్తరాది రాష్ట్రాలే నిదర్శనం. మతవిద్వేషాలు రెచ్చగొట్టి అనేకసార్లు బిజెపి రాజకీయ లబ్ధి పొందింది. దీనికి అనేక రుజువులున్నాయి. దీనికి ప్రధాన ఉదాహరణ ఏప్రిల్ చివరివారంలో చేవెళ్ల నియోజకవర్గంలో కేంద్రహోంశాఖమంత్రి అమిత్‌షా ఇచ్చిన ఉపన్యాసమే. అయితే ముస్లిం సమాజ రిజర్వేషన్లను తెలంగాణలోని దళిత గిరిజన, బిసి ఇతర కులాలకు కలిపి ఎస్సీ,ఎస్టీ బిసిల రిజర్వేషన్ శాతం పెంచనున్నారు. అయితే నిజానికి మనం ఇక్కడ గ్రహించవలసిన విషయం ఏమిటంటే నిజంగా బిజెపికి అంత ప్రజాసంక్షేమం అణగారిన వర్గాల సంక్షేమం గురించి చిత్తశుద్ధిఉందా? ఈ మాట ఎందుకు అనాల్సివస్తుందంటే దాదాపు తొమ్మిదేళ్ల నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కుల జనగణమన చేయాలంటే మాట కూడా మాట్లాడడం లేదు. ముందుకు రావడం లేదు. అటువంటి ఆపార్టీ నిజంగా దళిత, గిరిజన, బిసి ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందా? ఇంకా చెప్పుకుంటూపోతే తొమ్మిదేళ్లలో వీళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి గొప్పగా చెప్పుకోదగ్గ సంక్షేమ పథకాలు ఒకటి లేవు. కేవలం అదానీ, అంబానీ, ఇతర కార్పొరేట్ సంస్థలకు దాసీలుగా మారి ఉన్న ప్రజారంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి ప్రజాధనాన్ని, ప్రజల కష్టార్జితాన్ని బడా కార్పొరేట్ సంస్థలకు మళ్లిస్తున్నారు.ఇంతేకాకుండా దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ నాయకులు ప్రజల్లో ఒక ఆందోళనకలిగించే వాతావరణం సృష్టించారు. ఇందులో అణగారిన కులాలవర్గాల ప్రజలే అధికంగా నష్టపోతున్నారు. ఈ మత విద్వేషాలు కేవలం బిజెపి పార్టీ, వారి నాయకులకు మాత్రమే లబ్ధి చేకూరుస్తుంది. ఇదంతా పక్కనపెడితే నిజానికి బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నరాష్ట్రాల్లో చూసుకుంటే సంక్షేమం ఎక్కడ పెద్ద చెప్పుకోదగ్గ స్థాయిలో కనబడదు. సంక్షేమ పథకాలున్నా అవి దయనీయస్థితిలో నత్తనడకన అమల్లో ఉన్నాయి. ఉదాహరణకి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, గుజరాత్ మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల్లో దివ్యాంగుల, వితంతు మహిళల, సీనియర్ సిటిజన్ల ఆసరా పెన్షన్లు ఇప్పటికీ రూపాయిలు వెయ్యి దాటకుండా ఉన్నాయి. ఇదే కాకుండా ఇంకా అనేక, సంక్షేమ పథకరంగాల్లో బిజెపి పార్టీ దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే వెనుకంచిలోఉంది.అయితే ఇప్పుడున్న పార్టీలు ఏమైనా గొప్పగా చేస్తున్నాయా?అంటే వేరే దేశాలతో పోల్చినప్పుడు గొప్పగా చేయలేకపోయి ఉండొచ్చుకానీ ప్రస్తుతం దేశంలో ఉన్నఇతర రాష్ట్రాలదౌర్భాగ్య పరిస్థితి కంటే ఇక్కడున్న ప్రాంతీయ పార్టీ కొద్దోగొప్పో సంక్షేమానికి ప్రధానప్రాధాన్యత ఇస్తుంది. అనేది గ్రహించవలసిన అవసరం కూడా ఉంది. అంతేకాకుండా ఇక్కడ అధికారంలో ఉన్నపార్టీ కూడా తమ ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రాష్ట్ర సాధన కోసం అనేక వర్గాల ప్రజలు తమ ప్రాణాలను త్యాగం చేశారని గుర్తించవలసిన అవసరం ఉంది. ●

# ఢిల్లీ అధికారాలపై కేంద్రం ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా పోరు

## రాజ్యసభలో బిల్లు వీగిపోయేందుకు విపక్ష ఐక్యతకోసం కృషి: అరవింద్‌కేజ్రీవాల్‌తో నితీష్‌కుమార్ భేటీ



**న్యూఢిల్లీ, మే 21:** ఢిల్లీలోని ఆప్‌ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేసేందుకు కేంద్రం హడావుడిగా తెస్తున్న ఆర్డినెన్స్‌ను రాజ్యసభలో ఆమోదం పొందకుండా కృషిచేయాలని బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్‌కు స్పష్టం చేసారు. 2024 ఎన్నికలకుగాను దేశంలోని ప్రతిపక్షాలన్నింటినీ ఏకంచేసేందుకు నడుంకట్టిన నితీష్‌కుమార్ ఆదివారం ఢిల్లీలో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను కలిసి చర్చలుజరిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకాకుండా ఉండేందుకుగాను హడావిడిగా ఆర్డినెన్స్‌ను తెచ్చేందుకు కేంద్రంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం కసరత్తులుచేయడాన్ని ఇద్దరునేతలు సీరియస్‌గా చర్చించారు. రాజ్యసభలో ఈ బిల్లు వీగిపోయేలా చేస్తే రానున్న పార్లమెంటు ఎన్నికలకు ముందు రిఫరెండమ్‌గా నిలుస్తుందని ఈఇద్దరునేతలు భావించారు. ఢిల్లీ ప్రభుత్వం పరంగా ఎదురవుతున్న సమస్యలపై పోరాడేందుకు బీహార్‌సిఎంగా తాను సంపూర్ణ మద్దతు నిస్తానని నితీష్‌కుమార్ ప్రకటించారు. అలాగే ఇదే భేటీలో డిప్యూటి సిఎం తేజస్వియాదవ్‌కూడా పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీచేస్తున్న అన్యాయంపై పోరాడతామని పిలుపునిచ్చారు. బిల్లురూపంలో రాజ్యసభకు రానున్న ఈ బిల్లును పూర్తిగా వీగిపోయేలాచేయాలని అందుకు అన్ని ప్రతిపక్షాలు ఎగువసభలో ముందుకురావాల్సిన అవసరం ఉందని నితీష్‌సూచించారు. ఈ బిల్లు వీగిపోవడంద్వారా 2024 ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలోకి రాలేదన్న సందేశం వెళ్లేలా చేయాలని నితీష్‌కుమార్ కేజ్రీవాల్ చర్చల్లో ప్రస్తావనకు వచ్చిందని సమాచారం. ఎన్నికైన ప్రభుత్వాల అధికారాలను కేంద్రం ఎలా దురాక్రమణచేస్తుందని, లెఫ్టినెంట్ గవర్నర్లు కేంద్ర ప్రతినిధులుగా రాజ్యాంగబద్ధంగా ఉండాల్సిన ఎల్జీలు పార్టీప్రతి నిధు లుగా వ్యవహరిస్తున్నారు. సుప్రీంకోర్టు స్వయంగా ఢిల్లీప్రభుత్వానికి అధికా రాలు ఉంటాయని స్పష్టం చేసిందని మీరు ఆ అధికారాలు ఎలా లాక్కుంటారని నితీష్ కుమార్ ప్రశ్నించారు. మేం ఆప్‌తో కలిసి వెళతామని, మరిన్న సమా వేశాలు నిర్వహిస్తామని, మరొకొందరు ప్రతిపక్ష పార్టీల నాయకులను కూడా కలిసి జాతీయ స్థాయిలో ఈ దుర్ఘటనపై ఆందోళన నిర్వహి స్తామన్నారు. చట్టం అందరికీ సమానమేనన్నది గుర్తించి నిబంధనలు పాటించాలని, ప్రజల మధ్య అపోహలు సృష్టించే విధంగా కేంద్రం విధానాలు ఉన్నాయని నితీష్ విమర్శించారు. ఈనెల 23వ తేదీనే తాను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిని కలుస్తానని, అక్కడ కూడా ఇదే విషయం ప్రస్తావి స్తానన్నారు. అరవింద్‌కేజ్రీవాల్ శివసేనవర్గం థాకరేను, ఎన్‌సిపి చీఫ్‌శరద్‌పవర్‌లను ఈనెల 24, 25 తేదీల్లో ముంబయిలో కలుసుకుని రాజ్యసభలో ఈ ఆర్డినెన్స్ బిల్లును స్తంభింపచేయాలనే అంశంపైనే చర్చలు జరుపుతారు. ఆర్జెడి అధ్యక్షుడు తేజస్వియాదవ్ మాట్లా డుతూ కేంద్రం చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారాయని అన్నారు. రాజ్యాంగాన్నే మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని, వారినిఎంతకైనా అడ్డుకుంటామని తేజస్వి వెల్లడించారు. ఇద్దరు ప్రతినిధులకు అధికారాలివ్వడంవల్ల భద్రతకు ముప్పు కలుగుతుందని, పాలనాపరంగా అనేక ఇబ్బందులు చిక్కులు ఏర్పడతాయని ఆయన అన్నారు. ఢిల్లీ పాలనా వ్యవహారాలపై కేంద్రం పట్టు ఉండటం వల్ల విదేశాల రాయబార కార్యాలయాలు, ఇతర దౌత్యసంస్థలతో మంచి సంబంధాలనుపెంచుకునే అవకాశం ఉంటుందని, స్థానిక అంశాలకంటే జాతీయ స్థాయిలో దేశశ్రేయస్సు ఇమిడిఉండే అంశాలకే కేంద్రం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని కొందరు అధికారులు వ్యాఖ్యానించారు. ఢిల్లీ యంత్రాంగంలో తాము పనిచేయడం కష్టంగా ఉందని, తరచూ అధికారులపై కేంద్రానికి మద్దతుగా నిలుస్తున్నారన్న అపవాదులు వస్తున్నాయని పేర్కొన్నారు.



## 32వ వర్థంతిసందర్భంగా రాజీవ్‌గాంధీకి ఘననివాళి

**న్యూఢిల్లీ, మే 21:** దివంగత ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 32వ వర్థంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఆయనకు పార్టీకేడర్ నివాళులర్పించింది. ఎఐసిసి మాజీ అధ్యక్షురాలు రాజీవ్ సతీమణి సోనియా గాంధీ, కుమారుడు రాహుల్, కుమార్తె ప్రియాంక గాంధీలు వీర్‌భూమిలో దివంగత ప్రధానమంత్రికి ఘనంగా నివాళులర్పించారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖార్గె ఇతర కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యవర్గ ప్రతినిధులుసైతం వీర్‌భూమిలో రాజీవ్‌సమాధి వద్ద నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన ప్రార్థనల్లో రాజీవ్‌కుటుంబంతోపాటు పలువురు కాంగ్రెస్‌నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగానే రాహుల్ తన ట్విట్టర్‌ఖాతాలో భావోద్వేగమైన పోస్టు పెట్టారు. నాన్నా ఒక ప్రేరణరూపంలో జ్ఞాపకాలుగా మీరు సదా నాతోనే ఉన్నారు అని రాసారు. దీనితోపాటు రాజీవ్ జ్ఞాపకాలను గుర్తుచేసే ఒకవిడియోను కూడా ఆయన పోస్టుచేసారు. 1944 ఆగస్టు 20వ తేదీ రాజీవ్ జన్మించారు. తల్లి ఇందిరా గాంధీ హత్య తర్వాత 1984లో పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు స్వీకరించారు. 40 సంవత్సరాలవయసులోనే 1984అక్టోబరులోప్రధానిగా బాధ్యతలుచేపట్టి రికార్డు సృష్టించారు. 1989అక్టోబరు రెండువరకూ ఆయన ప్రధానిగా కొనసాగారు. 1991 మే21నతమిళనాడులోని శ్రీపెరంబుదూరులో ఉగ్రసంస్థ ఎల్టీటిఇ బృందం నిర్వహించిన ఆత్మాహుతిదాడిలో రాజీవ్ పరమపదించారు. అలాగే రాష్ట్రాల్లో కూడా పిసిసి కార్యాలయాల్లో రాజీవ్‌కు ఘననివాళి అర్పించారు. పిసిసి అధ్యక్షులతోపాటు కార్యవర్గం ఇతర ప్రముఖనేతలందరూ రాజీవ్‌కు నివాళి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## కర్ణాటక ధీమాతో ఎన్నికలు జరిగే రాష్ట్రాలపై హైకమాండ్ ఫోకస్

### 24న ఖర్గే అధ్యక్షతన నాలుగు రాష్ట్రాల ప్రతినిధులతో సమావేశం



**న్యూఢిల్లీ, మే 21:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లోకాంగ్రెస్ అనూహ్య విజయం తర్వాత ఇపుడు కాంగ్రెస్ హైకమాండ్ ఇతర ఎన్నికలకు వస్తున్న రాష్ట్రాలపై ఫోకస్ పెంచింది. వచ్చే ఏడాది జరగన్నున సార్వత్రిక ఎన్నికలకు సైతం తన ఓటుబ్యాంకును పటిష్టంచేసుకునే కసరత్తుల్లో నిలిచింది. తెలంగాణ,మధ్యప్రదేశ్; ఛత్తీస్‌ఘర్; రాజస్థాన్ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితిని చర్చించేందుకు ఈనెల 24వ తేదీ సమీక్ష సమావేశం ఏర్పాటుచేసింది. రాన్నున అసెంబ్లీ ఎన్నికలకుగాను పార్టీని సిద్ధంచేసేవిధంగా కసరత్తులు ఉంటాయని తెలుస్తోంది పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గె ఈ సమావేశం నిర్వహిస్తారు. పార్టీ పదవులపై సీనియర్ నాయకుల్లో జరుగుతున్న అంతర్గతపోరుపైనా కూడా చర్చించి పరిష్కరించాలని, దక్షిణాదిలో సాధించిన భారీ విజయాన్ని వేడుకగా నిర్వహించాలన్న అభిప్రాయం కూడా నెలకొంది. వారంరోజులపాటు ముఖ్యమంత్రి అభ్యర్థి నిర్ణయం కొనసాగడం కారణంగా ఏర్పడిన పార్టీ ప్రతిష్టంభనను కూడా తొలగించాలని చూస్తున్నారు. కర్ణాటకలో ఇద్దరు శక్తివంతమైన నాయకులమధ్య జరిగిన ఈ ప్రతిష్టంభన విపక్షాలకు ప్రధాన విమర్శనాస్త్రంగా మారకుండా జాగ్రత్తలుపడినా రాజస్థాన్‌లో ఇపుడు సచిన్‌పైలెట్ పోరు పార్టీకి కొంత మచ్చతెస్తోంది. ఆయన తన రాజకీయ భవిష్యత్తు ఏమిటన్నది హైకమాండ్‌కు ఇప్పటికే సంకేతాలిచ్చినట్లు అంచనా. కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జి సుఖ్‌జీందర్‌సింగ్ రణ్‌ధావా పార్టీ అసమ్మతినేతలను బహిష్కరించదని, అయితే పార్టీలు మారినతర్వాత నాయకులు ఏవిధంగా వ్యవహరిస్తున్నదిమాత్రం పరిగణనలోనికి తీసుకుంటుందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో జ్యోతిరాదిత్య సింధియా తిరుగుబాటుతో కాంగ్రెస్ ప్రభుత్వం భారీ నష్టం చవిచూసింది. 22 మంది పార్టీ ఎమ్మెల్యేలు కూటమికట్టడంతో 15 నెలల కమల్‌నాథ్‌ప్రభుత్వాన్ని 2020లో కుప్పకూల్చారు. ఇక్కడ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బిజెపి టికెట్‌పై మళ్లీ ఎన్నికకావడం పార్టీకి కొంత అడ్డంకిగానే మారుతోంది. గడచిన రెండుదశాబ్దాల పాటు రాష్ట్రంలో బిజెపి పాలనలో ప్రభుత్వ వ్యతిరేకత భారీ స్థాయిలో ఉందని ఈ వ్యతిరేకతను సొమ్ముచేసుకోవాలనిచూసినా తిరుగుబాటు ప్రభావం ఇప్పటికీ పార్టీకి పెద్ద సమస్యగా మారుతోంది.

ఇక తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ కెసిఆర్ ఆధ్వర్యంలోని భారత్‌రాష్ట్రసమితిని అధిగమించగలదన్న ధీమా ఉన్నా రానున్న సార్వత్రిక ఎన్నికలకు మొత్తం విపక్షాలను ఐక్యంచేయడం ఇక్కడ కొంత సమస్యగానే మారుతోందని హైకమాండ్ దృష్టికి వచ్చింది. మొత్తంగా రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగానిర్వహించిన భారత్‌జోడో యాత్ర పార్టీకేడర్‌లో ఉత్తేజం పెంచింది. కర్ణాటక విజయానికి భారత్‌జోడో యాత్రే కీలకమని పార్టీ హైక మాండ్ భావిస్తోంది. దీనికితోడు అక్కడ నేతల సమిష్టికృషితోపాటు పార్టీ చీఫ్ శివకుమార్‌కృషిని కూడా పార్టీ హైకమాండ్ తక్కువ అంచనావేయడంలేదు. అందుకోసం ఇప్పటినుంచే త్వరలో ఎన్నికలకు రానున్న రాష్ట్రాలపై పార్టీని పటిష్టంచేసేదిశగా కాంగ్రెస్ ఇప్పటినుంచే ఫోకస్ పెంచుతోందని తెలుస్తోంది. అందుకోసమే 24వ తేదీ సమావేశం ఏర్పాటు చేసినట్లు పార్టీ కేంద్ర నేతల సమాచారం.

## మహిళా మంత్రుల్లేని సిద్దరామయ్య తొలికేబినెట్!



**బెంగళూరు, మే 21:** ఎనిమిది మంది కేబినెట్‌మంత్రులతో కొలువుదీరిన కర్ణాటక సర్కారులో తొలివిడత ఒక్క మహిళకు కూడా కేబినెట్ బెర్త్ దక్కకపోవడంపై విమర్శలు వస్తున్నాయి. సిఎంగా సిద్ధరామయ్య, డిప్యూటిగా డికెశివకుమార్‌లతోపాటు ఎనిమిదిమంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసారు. వీరిలో ముగ్గురు ఎస్‌సి కులాలకు చెందినవారయితే ఎస్టీ, లింగాయత్, క్రిస్టియన్, ముస్లిం మతాలకు చెందినవారు ఒక్కొక్కరుగా ఉన్నారు. దీన్నిచూస్తే అన్ని సామాజిక సమీకరణలకు న్యాయంచేసామన్న భావన కల్పించేందుకు తొలివిడత కేబినెట్‌కూర్పు జరిగినా మహిళలకు స్థానం కల్పించకపోవడంపై సర్వ త్రా విమర్శలు వెల్లువెత్తాయి. కర్ణాటక విజయంలో మహిళా ఓ టర్లపాత్ర ఎంతోకీలకంగా ఉంది. కాంగ్రెస్‌ప్రచారంలో ఎల్పీజీ ధరలపైనా, సంక్షేమపథకాలపైనా ఎక్కువప్రచారంచేసింది. దీనితో మహిళా ఓటర్లు పార్టీకి ఎక్కువ ఆదరణ చూపించారు. పార్టీకి గతంలో ఎన్నడూలేనివిధంగా ఓట్లు వేసినట్లు నిర్ధారణ అయింది. దీన్నిబట్టి మొదటి కేబినెట్‌లోనే మహిళను ఎంపికచేస్తారని మహిళా ఓటర్లు ఆశించారు. కానీ అదేమీ జరగలేదు. కొత్తగా ఎన్నికైన అసెంబ్లీలో పదిమంది మహిళలు ఉన్నారు. 224 మంది సభ్యులున్న సభలో వీరిశాతం నాలుగు మాత్రమే. కాంగ్రెస్,బిజెపనినుంచి నలుగురు, జెడిఎస్‌నుంచి ఒకరు, స్వతంత్రులుగా మరొకరు మహిళా ఎమ్మెల్యేలున్నారు. కాంగ్రెస్‌పార్టీ 11 మందిని,బిజెపి 12 మందిని జెడిఎస్ 13 మంది మహిళా అభ్యర్థులను పోటీకి దించింది. ఈ ప్రాతినిధ్యం బట్టిచూస్తేనేవారికి కేబినెట్‌లోకూడా ప్రాతినిధ్యం తక్కువగానే ఉంటున్నది. ఈసారి నెగ్గిన మహిళా ఎమ్మెల్యేలు అత్యున్నత స్థాయి విద్యార్హతలున్నవారే. కాంగ్రెస్‌పరంగాచూస్తే కరనీజ్ ఫాతిమా హిజబ్‌కు వ్యతిరేకంగా భారీ ఎత్తున ఆందోళన నిర్వహించారు. గుల్బర్గానుంచి ఎన్నికయ్యారు. నాయాన మోతమ్మ నేషనల్ లాస్కూల్ ఆఫ్ ఇండియా పూర్వ విద్యార్థిని ఎస్‌సికేటగిరీకి చెందినవారు. రూపకళ ఎం కూడా పోస్టుగ్రాడ్యుయేషన్ చదివారు. కోలార్ గోల్డ్‌ఫీల్డ్ సీట్‌ఋంచి భారీ మెజార్టీతో ఎన్నికయ్యారు. శాసనసభ పరంగాచూస్తే అత్యంత సీనియర్ అయిన రెండుపర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిననాయకురాలు లక్ష్మీ ఆర్ హెబ్బాల్కర్. డిప్యూటి సిఎంకు అత్యంత నమ్మకస్తురాలిగా ఉంటూ వచ్చారు. మహిళా ఎమ్మెల్యే లతా మల్లికార్జున్‌కూడా అన్ని అర్హతలున్న అభ్యర్థి. కాంగ్రెస్‌తో సన్నిహిత సంబంధాలున్నవారే. కేబినెట్ బెర్తలకున్న పోటీలో మహిళలను ఎంతమాత్రం పరిగణనలోనికి తీసుకోలేదని కొందరు మహిళా హక్కుల నేతలు కూడా చెపుతున్నారు. తారాకృష్ణస్వామి అనే స్వచ్ఛందసంస్థ ప్రతినిధి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేబినెట్ విస్తరణలో ఈ నలుగురికీ మంత్రిపదవులు ఇవ్వాలనిసూచించారు. తారా లాంటి హక్కుల కార్యకర్తలే మరికొందరు మహిళలను కేవలం ఓటు బ్యాంకుగానే రాజకీయ పార్టీలుచూస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో పోటీకి కూడా మహిళా అభ్యర్థులను దామాషా ప్రకారం పెంచాలని సూచించారు. అలాగే కేబినెట్‌లో కూడా మహిళల సంఖ్య పెరగాలని సూచించారు. మహిళలతోపాటు సిద్దరామయ్య తొలి కేబినెట్‌లో అగ్రవర్ణాల ప్రతినిధి ఎవ్వరూ లేరు. వాస్తవానికి ఈఎన్నికల్లో బిజెపి అత్యధికంగా బ్రాహ్మణ కులానికి చెందిన వారిని ఎన్నికల్లో పోటీకి దించింది. కాంగ్రెస్‌పరంగాచూస్తే తక్కువేనని చెప్పాలి. ఇపుడు తొలికేబినెట్‌లో కూడా ఈ కులానికి ప్రాతినిధ్యంలేదని చెప్పాలి.

## కార్‌రేసింగ్‌లో కాల్పులు మెక్సికోలో పది మంది మృతి

**మెక్సికోసిటీ, మే 21:** ఉత్తర మెక్సికోలోని బాజా కాలిఫోర్నియాలో కొనసాగుతున్న ఒక కార్‌రేసింగ్‌లోజరిగిన కాల్పుల్లో పది మంది రేసర్లు మరణించారు. మధ్యాహ్నం 2.18 గంటలసమయంలో ఈ కాల్పులుజరిగాయి. అన్నిసీజన్లలోను తట్టుకునేవిధంగా కార్‌రేసింగ్‌ను శాన్ విసెంటే ప్రాంతంలో నిర్వహిస్తున్నారు. ఎన్సెనాడానగరపరిధిలో ఉన్న ఈప్రాంతంలో జరుగుతున్న ఈ రేసింగ్ అత్యంత ఉత్కంఠగా కొనసాగుతున్న దశలో పొడవాటి తుపాకులు ఒక బూడిదరంగు వ్యాన్‌నుంచి బయటికి వచ్చి గ్యాస్‌స్టేషన్ వద్ద రేసింగ్‌లో పాల్గొన్న అభ్యర్థులపై కాల్పులుజరపడం ప్రారంభించాయి. ప్రతి ఏటా రెండురోజులపాటు ఈ రేసింగ్‌నిర్వహిస్తారు. ఈ రేసింగ్‌ను అక్కడి భాషలో కాచానిల్లాజో అని పిలుస్తారు. బాజా కాలిఫోర్నియాలోని శాన్‌విసెంటే నగరంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. ఈ ప్రాంతంలో కేవలం నాలుగువేలమంది మాత్రమే జనాభా నివసిస్తారు. కాల్పులకు తెగబడింది, కాల్పుల్లో చనిపోయిన వారి వివరాలపై ఆరాతీస్తున్నట్లు తెలిపింది. గత ఏప్రిల్‌లో కూడా సాయుధ దుండగులు ఒక చిన్నారితోపాటు మరో ఆరుగురిపై కాల్పులుజరిపి హత్య చేసారు. మధ్య మెక్సికో రాష్ట్రం గువాంజువాటోలో ఈ కాల్పులుజరిగాయి. ఈప్రాంతంలో డ్రగ్స్ మాఫియా హింస ఎక్కువ కొనసాగుతోంది. డ్రగ్‌మాఫియా ముఠాలు మెక్సికోలో ఇటీవలికాలంలో ఒకరిపై ఒకరు భీకరంగా కాల్పులుజరుపుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ సంఘటనపై బాజా కాలిఫోర్నియా రాష్ట్ర ఆటార్నిజనరల్ కార్యాలయంతో నిత్యం టచ్‌లోనే ఉన్నామని, సమగ్ర దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. మెక్సికో, ప్రభుత్వ అటార్నిజనరల్ కార్యాలయం కూడా దర్యాప్తును వేగవంతంచేయాలని ఆదేశించింది. ప్రస్తుతం సంఘటన ప్రాంతంలో మున్సిపల్ అధికారులు, పోలీస్, మెరైన్‌సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, మెక్సికన్ రెడ్‌క్రాస్ ఇతరదర్యాప్తు ఏజెన్సీలు మొత్తం అక్కడకు చేరుకుని దర్యాప్తు ప్రారంభించాయి.



## ఎల్‌సాల్వడార్ స్టేడియంలో తొక్కిసలాట: 12 మంది మృతి

### వందలాది మందికి గాయాలు

**శాన్‌సాల్వడార్(ఎల్‌సాల్వడార్), మే 21:** ఫుట్‌బాల్‌మ్యాచ్ చూసేందుకు వచ్చిన ప్రేక్షకులు ఒక్కసారిగా స్టేడియంలోకి దూసుకుని రావడంతో జరిగిన తొక్కిసలాటలో 12 మంది చనిపోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎక్కువశాతం తొక్కిసలాటలో ఊపిరాడకపోవడంవల్లనే దుర్మరణం పాలయినట్లు అధికారులు తెలిపారు. మధ్యఅమెరికా దేశం అయిన ఎల్‌సాల్వడార్ రాజధాని శాన్‌సాల్వడాంలోని కస్కాట్లాన్ స్టేడియంలో ఆలియంజా, ఎఫ్ఎఎస్ జట్లమధ్య ఫుట్‌బాల్‌మ్యాచ్ నిర్వహిస్తున్నారు. ఈ మ్యాచ్‌ను చూసేందుకు వేలాదిగా అభిమానులు తరలిరావడంతో స్టేడియంలో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ సంఘటనతో మ్యాచ్‌ను సస్పెండ్‌చేసి సెక్యూరిటీ అధికారులు బృందాలుగా ఏర్పడి స్టేడియంను ముందు ఖాళీచేయించారు. వందలాదిగాపోలీస్ అధికారులు, సైనికులు కూడా అక్కడకు రావడంజరిగింది. మృతులు, క్షతగాత్రలును ఆసుపత్రులకు చేరవేసేందుకు అంబులెన్సులు కూడా అక్కడకు చేరుకున్నాయి. ఆదేశ సివిల్‌పోలీస్ డైరెక్టర్ మైరిసియో అర్రియాజా మాట్లాడుతూ సాల్వడార్ సాక్కర్ మృతులకు సంతాపం ప్రకటిస్తోందని, ఇప్పటివరకూ 12 మంది చనిపోయినట్లు తేలిందని అన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి ఫ్రాన్సిస్కోఅలాబి దేశంలోని ఆసుపత్రుల్లో బాధితులందరికీ వైద్యసేవలు అందిస్తామన్నారు. అంతర్గత వ్యవహారాలశాఖమ ంత్రి జువాన్ కార్లోస్ బిడెగైన్ మాట్లాడుతూ పౌరరక్షకబృందాలు తక్షణమే ఆప్రాంతానికి చేరుకుని రక్షణ చర్యలు ప్రారంభించాయన్నారు. అత్యవసరసేవల్సలు గ్రూప్‌కమాండోస్‌ప్రతినిధి కార్లోస్ ఫ్యూంటెస్ మాట్లాడుతూ సుమారు 500 మందికిపైగా తమవద్ద ఉన్నవారికి వైద్యసేవలు అందిస్తున్నట్లుతెలిపారు. సుమారు వందమందికిపైగా పరిస్థితి విషమంగా ఉందని, వారందరినీ ఆసుపత్రికి తరలించామని ఫ్యూంటెస్ చెప్పారు. స్టేడియంకు ఉన్న గేట్లలో ఒకటి కూలిపోవడంతో ఫ్యాన్స్ వందలాదిగా ఒక్కసారిగా స్టేడియంలోకి వచ్చేందుకు దూకడంతో ఈ తొక్కిసలట జరిగింది. దేశ అధ్యక్షుడు నాయిబ్ ముకేలే మాట్లాడుతూ అటార్నిజనరల్; పిఎన్‌సి సంయుక్తంగా విచారణ జరుపుతారని, బాధ్యులైనవారికి శిక్షలు తప్పవని హెచ్చరించారు. టీమ్‌లు, మేనేజర్లు, స్టేడియం, బాక్స్ ఆఫీస్,లీగ్ ఫెడరేషన్ అందరినీ విచారిస్తామని బుకేలే ట్వీట్‌చేసారు. నిందితులు ఎవరైనా సరే శిక్షించకుండా వదిలిపెట్టేప్రసక్తేలేదన్నారు. ఇలాంటిప్రమాదమే ఏడునెలల క్రితం ఇండోనేసియాలోని మలాంగ్‌స్టేడియంలో జరిగింది. 135 మంది చనిపోగా వీరిలో 40 మంది చిన్నారులు కూడా ఉన్నారు. ఆనాటిప్రమాదానికి బాధ్యులుగా తేల్చిఇద్దరు మ్యాచ్ అధికారులను, ఒక ఇండోనేసియా పోలీస్ అధికారిని బాధ్యులుగా తేల్చారు. వీరికి 18 నెలలపాటు జైలుశిక్ష కూడా విధించారు.



## అసోంలో ఇక టీచర్లకు డ్రెస్‌కోడ్..!

### జీన్స్, లెగ్గిన్స్, టీషర్టులపై నిషేధం

**గువాహతి, మే 21:** బోధనారంగంలోపనిచేసే ఉపాధ్యాయలకు ప్రత్యేకవస్త్రధారణ తప్పనిసరిగా ఉండాలని అసోం ప్రభుత్వం నిర్ణయించింది. విద్యార్థుల్లాగే ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు డ్రెస్‌కోడ్‌నిర్ణయించింది. జీన్స్, టీషర్టులు, లెగ్గిన్స్‌ను పూర్తిగా నిషేధిస్తూ అసోం పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. ఉపాధ్యాయులనుచూసి విద్యార్థులు ఎన్నో అంశాలను నేర్చుకోవాల్సి ఉంటుందని, వారి వస్త్రధారణకూడా పిల్లలపై ప్రభావంచూపుతుందని ఉత్తర్వుల్లోపేర్కొంది. అందుకే వారికి డ్రెస్‌కోడ్ తప్పనిసరి చేసినట్లు వెల్లడించింది. కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు తమకు నచ్చిన దుస్తులతో హాజరవుతున్నటునలమ ఆదృష్టికి వచ్చిందని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వృత్తికి గౌరవం తెచ్చేలా హుందాగా ఉండే దుస్తులు ధరించడం అవసరం అని పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నారాయణ్ కౌన్వార్ తన ఉత్తర్వుల్లో వెల్లడించారు. ప్రభ్తువ ఆదేశాలను ధిక్కరించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పురుషులు ఫార్మల్ షర్ట్, ఫ్యాంటులు ఉండాలని, మహిళలు హుందాగా ఉండే సల్వార్‌సూట్లు, చీరెలు సాంప్రదాయ వస్త్రాలుధరించాలని సూచించారు. టీచర్లు తమ విధులు నిర్వర్తిం చేటపుడు అన్ని రకాల మర్యాదలకు ఉదాహరణగా భావిస్తామని, కాబట్టి విధుల్లో మర్యాద, వృత్తినైపుణ్యం,గంభీరతను ప్రతిబింబించే వస్త్రధారణను అనుసరించడం అవసరమని విద్యాశాఖ కార్యదర్శి పేర్కొన్నారు.

## ఉక్రెయిన్‌లో బఖ్‌మత్‌నగరం రష్యా స్వాధీనం

### అదేమీ లేదని భీకరపోరు సాగుతోందన్న ఉక్రెయిన్

**క్యీవ్, మే 21:** తూర్పు ఉక్రెయిన్‌లో రష్యా బలగాలు ఉక్రెయిన్‌సేనలమధ్య సాగిన భీకర యుద్ధం కీలకదశకు చేరింది. సుదీర్ఘకాలంపాటుసాగినపోరులో బఖుమత్ నగరాన్ని స్వాధీనంచేసుకున్నట్లు రష్యా ప్రైవేటుసైన్యం ప్రకటించింది. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో ఇక్కడే ఎక్కువ కాలం సమయం పట్టిందని, శనివారం మధ్యాహ్నానికి నగరం మొత్తం తమ అధీనంలోకి వచ్చిందని రష్యాప్రైవేటుసైన్యం వాగ్నార్ వెల్లడించింది. వాగాన్నర్‌చీఫ్ యెవ్జెనీ ప్రిగోజిన్ ఒక విడియోను కూడా విడుదలచేసారు. అందులో ఆయన చుట్టూ అరడజనుమంది సైనికులు విధ్వంసమైన భవనాలు కనిపిస్తున్నాయి. బాంబుపేలుళ్ల శబ్దాలుకూడా వినిపించాయి. అయితే ఈప్రకటనను ఉక్రెయిన్ ఖండించింది. అక్కడ భీకరపోరు కొనసాగుతోందని, ఆదేశ రక్షణశాఖ ఉపమంత్రి హన్నా మలియార్‌తెలిపారు. పరిస్థితి సంక్లిష్టంగా ఉందన్నారు. బఖ్‌మత్‌లో గత 200 రోజులుగా రష్యా ఉక్రెయిన్‌సైన్యాలమధ్య భీకర యుద్ధం జరుగుతోంది. ఈ యుద్ధంలో రెండు వైపులా భారీ నష్టంజరిగింది. వేలాదిమందిచనిపోయి ఉంటారని భావిస్తున్నామని వివరించింది. కానీ రెండుదేశాలు కూడా అంతకుమించిన వివరాలను వెల్లడించలేదు. సాల్ట్‌మైనింగ్‌కు ప్రసిద్ధిచెందిన ఈ నగరంలో యుద్ధంప్రారంభానికి ముందు 70వేలమంది జనాభా ఉండేవారు. నెలల తరబడి యుద్ధం సాగడంతో చాలామంది నగరం వీడివెళ్లిపోయారు. బఖ్‌మత్‌పై రష్యా పట్టుసాధిస్తే డాన్‌బాస్‌లోని మరిన్ని భాగాలను స్వాధీనంచేసుకోడానికి మార్గం తెరుస్తుందని జెలెన్‌స్కీ స్వయంగా హెచ్చరించారంటే ఇది ఉక్రెయిన్‌కు ఎంతకీలకమో అర్థంచేసుకోవచ్చు. ఆర్టిలరీ వైమానికదళ సదరన్‌విభాగం సహకా రంతో వాగ్నార్ దళాల చర్యల ఫలితంగా ఆర్టెమోవ్స్క్ నగరం బఖ్‌మత్ విముక్తి పూర్తి అయిందని రష్యా రక్షణ శాఖ వెల్లడించింది. బఖ్‌మత్‌లో పట్టుసాధిం చడంతో వాగ్నార్‌దళాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్ అభినందనలు తెలిపారు. జపాన్‌లో జి7 దేశాల సదస్సు సందర్భంగా హీరోషిమాకు వెళ్లిన ఉక్రె యిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌ను కలిసిన వెనువెంటనే రష్యా ఈ ప్రకటన చేయడం గమనార్హం.



## సింగరేణి కార్మికులకు పెరగనున్న వేతనాలు

**హైదరాబాద్, మే 21, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెరగనున్నాయి. ఈ మేరకు దీనికి సంబధించి కోల్ ఇండియా లిమిటెడ్‌కు సింగరేణి యజమాన్యాలు, జాతీయ కార్మిక సంఘాల మధ్య 11వ వేతన ఒప్పందం కుదిరింది.

ఈ ఒప్పదం ఐదేళ్ల పాటు అమల్లో ఉంటుంది. వచ్చే జూన్ నెల నుండి కొత్త వేతనాలు అమల్లోకి రానున్నాయి.

పెరిగిన వేతనాల ప్రకారం కేటగిరి-1 ఉద్యోగులకు బేసిక్ పే 26,293 రూపాయల నుండి 39,690 రూపాయలకు పెరగనుంది. దీంతో పాటు, అలవెన్సులను 25 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకుంటూ ఒప్పందంలో పేర్కొన్నాయి.

## ఒక్కరోజులో కరోనా కేసులు 754, మృతులు 6

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 754 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,86,461కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,46,514మంది కోలుకోగా 8115మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు

### దేశంలో మొత్తం బాధితులు 4,49,86,461

దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,832చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,68,814కి చేరగా, 80,19,780మంది వరకు కోలుకున్నారు. 1,48,549మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,04,943కి చేరింది. అందులో 68,30,141మంది కోలుకున్నారు. 71,915మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,081కి చేరింది. అందులో 40,47,484మంది కోలుకున్నారు. 40,354మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,394కి చేరింది. అందులో 35,72,202 మంది కోలుకున్నారు. 38,079మంది మరణించారు.

## ప్రపంచదేశాల్లో 68.89 కోట్లకు చేరిన వైరస్ కేసులు

### 68.79 లక్షలకు పెరిగిన మరణాలు



**జెనీవా, మే 21:** కరోనా కొత్తకేసులు ప్రపంచదేశాల్లో మళ్లీ ఊపందుకుంటున్నాయి. ప్రతినిత్యం ఎక్కడో ఒక చోట కొత్తకేసులు వెలుగులోకి వస్తున్నాయి. ఆదివారం నాటికి మొత్తం కేసులు 68.89 కోట్లకుపైగా ఉంటే వారిలో 68.79 లక్షలమంది చనిపోయారు. మరో 38,518 మందిపరిస్థితి విష మించింది. ప్రతిపదిలక్షలమంది జనాభాలో 88,387 మందికి వైరస్ సోకుతుంటే 883 మందిచనిపోతున్నట్లు అధ్యయనాలు చెపుతున్నాయి. ఇక రికవరీలపరంగాచూస్తే మొత్తం 66.13 కోట్లకుపైగా రికవరీలుంటే మరో 2.07కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 20.59 లక్షలమంది చనిపోయారు. మరో 5868 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 24.52 కోట్లవరకూ ఉన్నాయి. వీరుకాకుండా మరో 19.99 లక్షలమంది ఆసుపత్రుల్లోనే ఇప్పటికీ కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.66 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో7 16.32 లక్షలమంది చనిపోయారు. మరో 6263మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.25 కోట్లకుపైగా ఉంటే మరో 25.27 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.72 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,630 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47కోట్లమంది వరకూ ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.55 లక్షల మందిచనిపోయారు. మరో 10,123 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకుపైగాఉంటే మరో 8,57,056 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,762మంది చనిపోయారు. రికవరీలు 1.21కోట్లకుపైగా నమో దుకాగా మరో 4,70,264 మంది పరిస్థితి విషమించిందని తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే మొత్తం 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 27,779 మందిచనిపోయారు. రికవరీలు 1.41 కోట్లకుపైగా ఉంటే మరో 1,43,857 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు ఆదేశాలు హెల్త్ బులిటెన్లలో వెల్లడించాయి.



## గోవిందరాజ ఆలయంలో శాస్త్రోక్తంగా కళాకర్షణ

**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణలో భాగంగా ఆదివారం కళాకర్షణ యాగశాలలో చేపట్టారు. రాత్రి 8గంటల నుంచి 10గంటల వరకు కళాకర్షణలో భాగంగా గర్భాలయంలోని దేవతామూర్తుల శక్తిని కుంభం(కలశం)లోకి ఆవాహన చేశారు. ఈ కుంభాలతోపాటు ఉత్సవమూర్తులను యాగశాలలోకి వేంచేపుచేశారు. ఆలయంలో ఏర్పాటుచేసిన యాగశాలలో 37మంది రుత్విక్కులు 19 హోమగుండాలలో హోమాలు నిర్వహించారు. అంతకుముందు ఆదివారం ఉదయం 8.30గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు యాగశాలలో హోమగుండాన్ని వెలిగించి పుణ్యాహవచనం, విశ్వక్సేనారాధన, పంచగవ్యారాధన, వాస్తుహోమం, రక్షాబంధనం, కలశస్థాపన వైదికకార్యక్రమాలు నిర్వహించారు. గోవిందరాజస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణ కార్యక్రమాలు ఆదివారం ఆగమోక్తంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ప్రధాన అర్చకుడు శ్రీనివాసదీక్షితులు, ఆలయ డిప్యూటీ ఇఒశాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్‌లు నారాయణ, మోహన్‌రావు,ఆలయ ఇన్‌స్పెక్టర్లుధనంజయులు,రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన చిన్నారి ఆధ్యాకుమారి క్షేమం

### రాత్రికిరాత్రే తల్లిదండ్రులకు అప్పగింత



**తిరుమల,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్ రాష్ట్రం నుంచి నాలుగు కుటుంబాలు అఖిలాండ కోటిబ్రహ్మాండనాయకుడు దర్శనార్థమ్ రావడం, శనివారం మధ్యాహ్నం 3.30గంటల ప్రాంతంలో నాలుగేళ్ల బాలిక తప్పిపోయిన కేసులో పోలీసులు రాత్రికి రాత్రే బాలిక ఆచూకీ కనుగొన్నారు. బాలిక అదే ప్రాంతానికి చెందిన స్నేహితురాలి తల్లి దండ్రులతోకలసి శ్రీవారి దర్శనానికి వైకుంఠమ్-2 లోని కంపార్టుమెంట్‌లో ఉండగా సిసికెమరాల పుటేజీ ఆధారంగా గుర్తించారు. ఫిర్యాదు అందిన వెంటనే తిరుమల పోలీసులు, టిటిడి విజిలెన్స్ బృందం నాలుగుటీమ్‌లుగావిడిపోయి గాలించారు. ఈ గాలింపుల్లో తిరుమలలోనే వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లో ఉండగా గుర్తించి బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసు, విజిలెన్స్‌సిబ్బంది పనితీరును ఆబాలిక తల్లిదండ్రులు అభినందించారు. బాలిక అదృశ్యం కేసును కొన్ని గంటల్లోనే ఛేదించారు.



## లడ్డూలు పక్కదారిపట్టించిందెవరు!?

### కాంట్రాక్టు కార్మికులపై వీడని అనుమానాలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రమైన లడ్డూప్రసాదాలు భక్తులకు విక్రయించేందుకు పోటునుంచి లడ్డూ వితరణశాలకు తరలించే సమయంలో ఏకంగా లడ్డూట్రేలను పక్కదారిపట్టించి లడ్డూలను మాయం చేసిన ఘటన తిరుమలలో సంచలనంగా మారింది. ఈ లడ్డూ ట్రేలను వితరణశాలలోని కౌంటర్లకు చేర్చాల్సిన కాంట్రాక్టుకార్మికులు ఏకంగా వాటిని పక్కకుతీసుకెళ్ళి అందులోని 500పైగా లడ్డూలు మాయం చేయడం వెనుక సూత్రధారులు ఎవరనేది అంతుచిక్కడంలేదు. నాలుగురోజుల క్రిందట ఈ ఘటన జరిగినా ఆదివారంసాయంత్రానికి కూడా కేసు దర్యాప్తు ఓ కొలిక్కిరాలేదనే సమాచారం వినిపిస్తోంది. తిరుమలలోని లడ్డూపోటులో రోజుకు3.50లక్షల వరకు లడ్డూలు తయారు చేస్తున్నారు. ఈ లడ్డూలన్నీ తయారైనవి తయారైనట్లే పక్కనే ఉన్న వితరణశాలకు పంపుతారు. ఇందుకోసం స్టీల్‌ట్రేలు వినియోగిస్తారు. ఒక్కోట్రేలో 50వరకు లడ్డూలు ఉంటాయి. ఒక్కోలడ్డూ ధర50రూపాయలుగా నిర్ణయించారు. ఇప్పుడుఏకంగా 10 వరకు లడ్డూట్రేలు మాయంకావడం వెనుక పోటులో పనిచేస్తున్న కార్మికుడితోబాటు మరో నలుగురు వరకు కాంట్రాక్టుకార్మికుల హస్తం ఉందనే కోణంలో విచారణ సాగుతోంది. లడ్డూపోటులో పనిచేస్తున్న వారే ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది సమాచారం. లడ్డూపోటు నుంచి ట్రాలీలలో ట్రేలను తరలించి ఏఏ కౌంటర్‌కు చేర్చాలనేది చెబుతారు. ఈ కౌంటర్లకు తీసుకెళ్లి ట్రేలను అప్పగించాలి. అయితేనాలుగురోజుల క్రిందట 10ట్రేలు లడ్డూలు కౌంటర్లకు చేరలేదు. దాదాపు వెయ్యివరకు లడ్డూలు తనిఖీలులేకుండా శ్రీవారిలడ్డూపోటు నుంచి బయటకు చేరి నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. దీనిపై టిటిడి అధికారులు దర్యాప్తును రహస్యంగా సాగిస్తున్నారు.

## నెయ్యి తయారీ దిశగా టిటిడి అడుగులు!

### ఎస్వీగోశాలలో నెయ్యి ప్లాంట్ పనులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి నిత్యకైంకర్యాలు, నైవేద్యాల తయారీకి వినియోగించే ఆవు నెయ్యిని తిరుమల తిరుపతి దేవస్థానం సొంతంగా తయారీకి అడుగులేస్తోంది. ఇందుకోసం తిరుపతి లోని టిటిడి ఎస్వీ గోశాల ప్రాంగణంలో నెయ్యిప్లాంట్ పనులు మొదలుపెట్టింది. ప్రతిరోజూ ఏడు కొండలస్వామికి రుచిగా,శుచిగా స్వచ్ఛమైన ఆవునెయ్యితో తయారుచేసే రకరకాల పిండివంటలు స్వామివారికి నివేదిస్తారు. పాలు, వెన్న మొదలుకుని నెయ్యిపొంగలి, చక్కెరపొంగలి, పులిహోర,బెల్లపు దోసలు, దోసలు , ఇంకా వారాంతపుసేవల్లో రోజుకో రకం పిండి వంటకాలు తయారీచేసి స్వామివారికి నివేదిస్తారు. ఇలా ఇప్పటివరకు అన్ని రకాల ప్రసాదాల తయారీకి వినియోగించే కిలోల కొద్దీ నెయ్యిని కర్నాటక, తమిళనాడు, గుజరాత్,ఒరిస్సా రాష్ట్రాల నుంచి టెండర్‌ద్వారా ఏడాది పాటు ఆయా రాష్ట్రాల్లోని పాలడైరీల నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం నెయ్యిని తెప్పించుకునేవారు. కొన్ని సమయాల్లో నెయ్యిట్యాంకర్లు సకాలంలో తిరుమలకు చేరుకునే వీలుకూడా ఉండేదికాదు. దీంతో తిరుమలలోని నెయ్యినిల్వ ఉంచుకునే ట్యాంకుల సామర్థ్యాన్ని 82.4 మెట్రిక్ టన్నుల నుంచి 180.4మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి రెండు సంవత్సరాల క్రిందట పెంచారు. దీనివల్ల నెయ్యినిల్వలను ఆరురోజుల నుంచి 14రోజుల వరకు వినియోగించుకునేలా వుంది. స్వామివారి కైంకర్యాలకు, ప్రసాదాల తయారీకి రోజుకు 60కిలోల నెయ్యి అవసరమవుతుంది. ఈ నెయ్యిని ఇప్పుడు టిటిడినే సొంతంగా తయారుచేసుకునే స్థాయికి పనులు వేగవంతం చేసింది. టిటిడి గోశాలలోపూర్తిగా దేశవాళి గోవుల నుంచి రోజువారీగా సేకరించే 3వేల లీటర్లపాలు ద్వారా నెయ్యిని తయారుచేయనున్నారు. ఎక్కడెక్కడ నుంచో ఇతరరాష్ట్రాలపాలడైరీల నుంచి నెయ్యిని కొనుగోలుచేయడం,ట్యాంకర్లద్వారా తిరుమలకు తీసుకురావడానికి అయ్యే ఖర్చునుకూడా టిటిడి తగ్గించుకునేందుకు చూస్తోంది. దేశవాళి గోవుల నుంచి సేకరించిన పాల నుంచి తయారుచేసిన వెన్నను వినియోగిస్తున్న విషయం విదితమే. 2021 మేనెల నుంచి కొండలరాయుడికి పూర్తిగా గో ఆధారిత పంటల నైవేద్యాన్ని నివేదిస్తున్నారు. ఇంకా పూర్తిగా తిరుమల ఆలయంలో నైవేద్యాలను కూడా దేశవాళి గోవుల నుంచి సేకరించిన నెయ్యిని వినియోగించే దిశగా టిటిడి సిద్ధమైంది. దేశవాళి ఆవుపాల ద్వారా సొంతంగా పెరుగు దానినుంచి వెన్నసేకరించి నెయ్యిని తయారుచేస్తారు. 3వేల లీటర్లు పాలు సేకరిస్తే 60కిలోల నెయ్యి తయారు చేయవచ్చని అంచనా.

# సేవా వ్యవస్థకు ప్రతిరూపం వలంటీర్లు: మంత్రి పెద్దిరెడ్డి

## స్వంత ఖర్చుతో వలంటీర్లకు పుట్టింటి సత్కారం

**పుంగనూరు,సదుం,మే 21 ప్రభాతవార్త ప్రతినిధి:** శతాబ్దాల ముందు శ్రీకృష్ణదేవరాయలు కాలంలో ప్రజల బాగోగులకోసం సేవకుల వ్యవస్థ ఉండేదని, ఇదే క్రమంలో ఇపుడు యావత్‌భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా సిఎం జగన్మోహన్‌రెడ్డి మానసపుత్రిక అయిన వాలంటర్లు అనబడే సేవకుల వ్యవస్థ రాష్ట్రప్రజల కోసం అంకిత సేవాభావానికి ప్రతిరూపంగా నిలుస్తోందని,వారే సమాజానికి,ప్రభుత్వానికి దిశానిర్దేశకులని రాష్ట్ర ఇంధన,అటవీ, గనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రశంసించారు.చిత్తూరుజిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం సదుం మండలకేంద్రంలో ప్రజాసేవకులు వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక రాష్ట్రానికి పాలకుడు ఉంటే ప్రజలను పరిపాలించడానికి అధికారులతో,అధికార సిబ్బందితో సమావేశం వారిసూచనలతో పాలనసాగించే వ్యవస్థ మున్నటి చంద్రబాబు పాలనవరకు ఉండేదన్నారు. చంద్రబాబు పాలనలో ఇండ్లస్థలాలు, ఇండ్లు, పలు పథకాలు అంతా దేశం నాయకులు జేబులలోకే, వారి కార్యకర్తలకు అందాయన్నారు. మహానేత దివంగత వైఎస్సార్ పాలనలో రైతు రుణమాఫీలో రాష్ట్రంలో తెలుగుదేశం నాయకులందరికీ రుణాలు మాఫీ అయ్యాయని, అదేవిధంగా ఇపుడు రాష్ట్రంలో కుల,మత,వర్గ విబక్షణ లేకుండా అమలవుతున్న సంక్షేమపథకాలలో పెద్దఎత్తున తెలుగుదేశంకు చెందిన వారున్నారని,ఐనా తాము వారికి కూడా పథకాలు అందిస్తున్నామన్నారు. అయితే, ప్రభుత్వాధి నేతకు,ప్రజలకు మధ్యన ఒక మంచి వారధి ఉండాలనే సంకల్పంతో ప్రజల మధ్యనుంచే ప్రజల ద్వారా ఒకసేవకుడిని ఏర్పాటుచేసుకుని తద్వారా ప్రతి పంచాయతీ ప్రతి గ్రామంనుంచి ఎప్పటికపుడు ప్రజా బాగోగులను తెలుసుకుని పాలన సాగించాలనే ఉద్దేశ్యంతో సిఎం జగన్మోహన్‌రెడ్డి వాలంటీర్ల వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి ప్రజాసేవకులనబడే వాలంటీర్ల వ్యవస్థ ఇపుడు వానొచ్చినా,వరదొచ్చినా,ఎంతటి విపత్తు వచ్చినా ఆగకుండా ప్రజలకు సేవలందించేందుకు ధీరుల్లై ముందుకు నడుస్తున్నారన్నారు. ప్రపంచంలో ఎక్కడా,ఏదేశంలోనూ లేని విధంగా ఇంతటి మహోన్నత సేవా వ్యవస్థకు రూపకల్పన చేసిన ముఖ్యమంత్రికి తన వ్యక్తిగత ధన్యవాదాలు చెబుతున్నానని ఆయన అన్నారు. తన సుదీర్ఘ నాలుగుపదుల రాజకీయంలో ఎందరో ఘనాపాటిలను చూశానని,ఇలా ప్రజాసేవే పరమార్థంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రులలో దివంగత వైఎస్సార్ తరువాత తండ్రిని మించిన పాలకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లావ్యాప్తంగా 8408 మంది ఉత్తమసేవకులకు రూ.8.66కోట్లతో సేవావజ్ర,సేవారత్న పురస్కారాలు అందచేస్తున్నామన్నారు. కాగా పుంగనూరు నియోజకవర్గ పరిధిలో 1444 మందికి రూ.1.98కోట్ల నగదు పురస్కారాలు అందచేస్తున్నామన్నారు. వలంటీర్ల వ్యవస్థలో విశేషాంకిత భావంతో పనచేసే ప్రజల మన్ననలతో పాటూ ప్రభుత్వ గుర్తింపు సాధించిన వలంటీర్లకు సేవావజ్ర, సేవా రత్న అవార్డులతో పాటూ వారికి ప్రభుత్వ ప్రశంసాపత్రం,ప్రభుత్వ సత్కారం అందచేయడంతో పాటూ మంత్రి పెద్దిరెడి తన స్వంత నిధులతో 1444 మంది



వలంటీర్లకు పురస్కారాలందచేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

వాలంటీర్లకు పుట్టింటి బహుమతిగా ఖరీదైన కొత్తదుస్తులను అందచేశారు. నాలుగు లక్షల కుటుంబాల నుంచి వలంటీర్లుగా నిరుద్యోగులకు ఉపాధికల్పించిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. పేదరికమే కొలబద్దగా తమ ప్రభుత్వం పేదలకు సాయం చేస్తోందని, పేదలే తమ ప్రభుత్వం పాలిటపెన్నిధులన్నారు. కార్యక్రమంలో తంబళ్ళపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథరెడ్డి, రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, ఎంపి రెడ్డెప్ప,జడ్పీఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు,టిటిడి సభ్యులు పోకల అశోక్,రాష్ట్ర జానపద కళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, పుంగనూరు,కుప్పం ఛైర్మన్‌లు అలీంబాషా, డాక్టర్ సుధీర్,జడ్పీసిఇఓ ప్రభాకర్‌రెడ్డి, పుంగనూరు వైకాపా పరిశీలకుడు జింకాచలపతి,బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి,వైకాపా నాయకులు షరీఫ్,జల్లా వక్ఫ్‌బోర్డ్ ఛైర్మన్ అమ్ము,అంజుమన్ కమిటీ అధ్యక్షకార్యదర్శులు సలీం,ఇబ్రహీం, రాజేష్,హరి, ఇఫ్తికర్‌అహ్మద్‌లతో పాటూ పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసి పనిచేస్తాం

### టిడిపి ఎంపి కేశినేని నాని కీలక ప్రకటన

### వైఎస్సార్సీ ఎంఎల్ఏ డాక్టర్ జగన్‌తో కలిసి పాల్గొన్న వైనం

**విజయవాడ,మే21,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి కార్యక్రమాల విషయంలో అధికార వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి పని చేస్తామని తెలుగుదేశం పార్టీకి చెందిన విజయవాడ లోక్ సభ నియోజకవర్గ సభ్యుడు(ఎంపీ) కేశినేని శ్రీనివాస (నాని) ప్రకటించారు. ఆయన చేసిన ఈ ప్రకటన తెలుగుదేశం పార్టీ వర్గాల్లో తీవ్ర సంచలనాన్ని సృష్టించాయి. ఆయన వ్యాఖలు పార్టీ కార్యక్రమాల్లో అడుగడుగున తనను అవమానిస్తున్న టీడీపీ నేతలకు,కార్యకర్తలకు చెంపదెబ్బలు కలిగించాయి. అభివృద్ధికి రాజకీయాలతో పనినేమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనుల్లో ఆయన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు (డాక్టర్ జగన్)తో కలిసి పాల్గొన్నారు. తోటరావులపాడు గ్రామంలో ఏంపీ కేశినేని నాని రూ.47లక్షల ఎంపీ ల్యాడ్స్ వ్యయంతో నూతనంగా నిర్మించిన 60వేల లీటర్ల సామర్థ్యంగల మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును స్థానిక ఎంఎల్ఏ డాక్టర్ జగన్‌తో కలిసి ప్రారంభించారు.. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ, వైకాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు వేరైనా అభివృద్ధి విషయంలో కలిసి పనిచేస్తామని ప్రకటించారు. ప్రజా ప్రతినిధులంటే రాజకీయాలకతీతంగా పనిచేయాలన్నారు. రాజకీయాలు వేరు,అభివృద్ధి వేరన్నారు. నాలుగేళ్ళగా తాను గమనిస్తున్నా



తోటరావులపాడులో మంచినీటి పథకం ప్రారంభ కార్యక్రమంలో టీడీపీ ఎంపీ కేశినేని నాని, వైకాంగ్రెస్‌కు చెందిన నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్

న్నారు. నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన తమ్ముడు డాక్టర్ అరుణ్ ఏ చిన్న అభివృద్ధి కార్యక్రమైనా కలిసి పనిచేయడానికి ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో వైఎస్సాఆర్సీపీ ప్రజా ప్రతినిధులుగా కాక అందరి క్షేమానికి మొండితోక సోదరులు ఆలోచన చేస్తున్నారన్నారు. అభివృద్ధిపనులకు నిధులు అడుగుతున్నారు. మంచి పనులు చేస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి టీడీపీ,వైకాంగ్రెస్‌అనే తేడాలు ఉండకూడదన్నారు. ఎంఎల్ఏ డాక్టర్‌జగన్ మాట్లాడుతూ ఈ ప్రాంతాల్లో పుట్టాను,ఇక్కడ చదువుకున్నాను. ఇక్కడ ప్రజలకు సేవ అందించాలని,శ్వాసకోశ వ్యాధి నిపుణునిగా మంచి ప్రాక్టీస్ ఉన్నా,నియోజకవర్గం అభివృద్ధికోసమే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తమ నాయకుడు జగన్ తమకు ఒక్కటే ఎప్పుడు చెబుతారన్నారు. ఎన్నికలకు రాజకీయాలు పరిమితం కావాలని, సంక్షేమ అన్ని వర్గాలకు అందాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఎంపీ ల్యాడ్ నిధులకోసం కేశినేనితో తాము మాట్లాడతామన్నారు. ఆయన ఎంతో ప్రేమతో సహకరిస్తున్నారన్నారు.

టాటా ట్రస్టు ద్వారా ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ,ఎంపీలను గ్రామ సర్పంచి ములకలపల్లి లక్ష్మీకృష్ణమోహన్ సత్కరించారు. ఎంపీసీ చైర్మన్ ఎండి మస్తాన్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇక ఆయా అభివృద్ధి కార్యక్రమాల్లో కేశినేని నాని చేసిన కామెంట్స్ ,స్థానిక పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ నాయకు తీవ్రషాక్ ఇచ్చాయి. నందిగామ నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ,టీడీపీ ఇన్‌చార్జ్ తంగిరాల సౌమ్యగాని పార్టీ కార్యక్రమాలకు నాని ఆహ్వానించడం మానేసారు.

వార్డు స్థాయి కార్యక్రమానికి సైతం నాని సోదరుడు కేశినేని చిన్నిని ఆహ్వానిస్తున్నారు. ఫ్లయర్ ల్లోగాని, ఫ్లెక్సీల్లోగాని కనీసం కేశినేని నాని ఫోటో మాట అటుంచి ఆయనపేరును ప్రస్తావించడంలేదు. చిన్ని ఫోటోనే ప్రదర్శిస్తున్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమాను ఈ ఫ్లయర్లు,ఫ్లెక్సీల్లో హైలెట్ చేస్తున్నారు. ఇది విజయవాడ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని దాదాపు ఏడు నియోజకవర్గాలు స్పష్టంగా కన్పిస్తోంది. సీఎం జగన్‌తో పాటు అభివృద్ధి కార్యక్రమాల విషయంలో నందిగామ ఎంఎల్ఏ డాక్టర్ జగన్,ఆయన సోదరుడు ఎంఎల్సీ డాక్టర్ అరుణ్‌కుమార్‌లపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇటు వంటి పరిస్థితుల్లో నియోజకవర్గంలో గతంలో కన్నా వైకాంగ్రెస్‌పార్టీ ఎంఎల్ఏ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేస్తుందని వ్యాఖ్యానించడం సౌమ్య వర్గీయులకు తీవ్ర షాక్ లాంటిదే!. నాని నందిగామ చేసిన వ్యాఖ్యలు ఒక రకంగా ఆయనను పార్టీ కార్యక్రమాల చిన్నచూపు చూస్తున్న పార్లమెంటరీ నియోజకవర్గాల టీడీపీ నాయకుల్లో సంచలనం సృష్టించాయి.

# ఉద్యోగుల పదోన్నతిలో రిజర్వేషన్ కల్పించాలి

### బిసి ఉద్యోగుల ఐక్య పోరాటంతోనే సమస్యల పరిష్కారం

### తిరుపతి సభలో బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య



**తిరుపతి,మే 21ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులకు పదోన్నతి కల్పించడంలో రిజర్వేషన్లు పాటించాలని, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. దేశజనాభాలో 56శాతం జనాభా వున్న బిసిలు కులాల పేరుమీద విడిపోవడంవల్ల న్యాయమైన డిమాండ్లు సాధించలేకపోతున్నారని తెలిపారు, తిరుపతిలోని ఎస్వీవిశ్వవిద్యాలయం సెనేట్‌హాల్‌లో ఆదివారం బిసి ఉద్యోగుల రాష్ట్ర మహాసభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలు తెగించి పోరాటం చేయకపోతే బానిస బ్రతుకులు, భిక్షపు బ్రతుకులు బ్రతకవలసి వస్తుందని హెచ్చరించారు. 75సంవత్సరాల తరువాత రాజ్యాంగ బద్ధమైన హక్కులు కల్పించకపోతే ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టడానికి చట్టపరమైన,. రాజ్యాంగపరమైన, న్యాయపరమైన అవరోధాలు, అడ్డంకులు ఏమీ లేవన్నారు. కేంద్రస్థాయి ఉద్యోగాలలో 54లక్షలమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉంటే బిసి ఉద్యోగులు కేవలం 7.50లక్షలమంది మాత్రమే ఉన్నారన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వ రంగసంస్థల్లో , ఇతరరంగాల్లో బిసిలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మండల్ కమిషన్ సిఫార్సు మేరకు కేంద్రప్రభుత్వ నియామకాల్లో 27శాతం బిసి రిజర్వేషన్లు ప్రవేశపెట్టి 28సంవత్సరాల తరువాత కూడా బిసి ఉద్యోగుల శాతం పెరగకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా వున్న 16లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి, గుజ్జకృష్ణ, బేబిరాణివేఉల, భూపేష్‌సాగర్, తనూజ,ఉదయ్,బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరి ముని బాలకుమార్ ,ప్రభుత్వశాఖల ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డుతో జరిగే మోసాల పట్ల తస్మాత్ జాగ్రత్త: ఎస్పీ మల్లికాగర్గ్



**ఒంగోలు క్రైమ్, మే 21, ప్రభాతవార్త:** ఆధార్ కార్డుతో జరిగే సైబర్ మోసాలు పట్ల తస్మాతన జాగ్రత్త అని ప్రకాశం జిల్లా ఎస్పీ మల్లికాగర్గ్ హెచ్చరించారు. మీ ఆధార్ వివరాలను తెలియని వ్యక్తులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని సూచించారు. యూఐడీఏఐ వెబ్‌సైట్‌లో ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసుకుంటే మీ వ్యక్తిగత సమాచారం భద్రంగా ఉంటుందన్నారు. డిజిటల్ యుగంలో ఆధార్ కార్డు మోసాలు జరుగుతున్నాయని, మీ జోక్యం లేకుండానే సైబర్ మోసగాళ్ల బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన మీ ఆధార్ వివరాలను వివిధ మార్గాల ద్వారా సేకరించి మీ వేలిముద్రలను క్లోనింగ్ చేసి వాటిని ఉపయోగించి మీ ఖాతాల్లో ఉన్న నగదును కాజేస్తుంటారని, కావున మీ ఆధార్‌బయోమెట్రిక్‌లను లాక్ చేయడం ద్వారా మీరు మీ ఆధార్‌ను సురక్షితం చేసుకోవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు. ఆధార్ కార్డు వివరాలు, బయోమెట్రిక్స్ సైబర్ నేరస్తులకు చేతికి చిక్కకుండా పాటించాల్సిన నియమాలు మొబైల్ నెంబరు, ఈమెయిల్‌లోని ఆదార్ లింక్ చేయడం చాలా ముఖ్యం, అలా చేయడం వలన ఆధార్ వెరిఫికేషన్ కోసం ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నెంబరుకు మాత్రమే ఓటీపీ వస్తుంది. ఓటిపి లేకుండా ఆధార్ వెరిఫై చేయ బడదు. ఈ విధంగా ఆధార్ దుర్వినియోగాన్ని నివారించవచ్చని, ఎవరికైనా ఆధార్ కార్డు ఫోటో కాపీని ఇవ్వాల్సిన అవసరం వస్తే మాస్కు చేసిన ఆధార్ కాపీని ఉపయోగించండి, మాస్కు చేసిన ఆధార్ పూర్తి ఆధార్ నెంబరును కలిగి ఉండదు. చివరి నాలుగు అంకెలు మాత్రమే కనిపిస్తాయి. పూర్తి ఆదార్ నెంబరును చూపనందున ఎవరు దానిని దుర్వినియోగం చేయలేదు. మాస్కు చేసిన ఆధార్ కాఫీని వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. లేదా ఎంఆధార్ యాప్ ద్వారా మీ ఆధార్ బయోమెట్రిక్‌లను లాక్ చేసి మీ వ్యక్తిగత సమాచారంను సురక్షితంగా ఉంచుకోవచ్చన్నారు. అనుమానంగా ఉన్న వెబ్ సైట్‌లలో ఎట్టి పరిస్థితుల్లో మీరు మీ ఆధార్ కార్డులను అప్‌లోడ్ చేయవద్దని, మీ డేటా వినియోగానికి సంబంధించిన సంస్థలపై అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, లేదా హెల్ప్ లైన్ నెంబరు 1930 కు కాల్ చేయాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

# సరదాయే..కొంపముంచింది!

### ప్రాణాలు హరించేస్తున్న గోదావరి ఊబి

### జొన్నాడలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు మృతి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే21, ప్రభాతవార్త:** వరదలు వచ్చి గోదారమ్మ ఉగ్రరూపం దాల్చితే ఇంకేమైనా ఉందా ...ఆ ప్రమాదాలు జరిగే స్థాయి అంతా ఇంతా కాదు.. నష్టం వేరే లెవెల్‌లో ఉంటుంది.. పీక్ స్టేజీకి చేరుతుంది. ఆ ఉగ్రరూపాన్ని ఎవరైనా తట్టుకోగలరా.. అది ఊహించడానికి కష్టసాధ్యం కూడా.. అయితే వరదలు వచ్చినప్పుడు అంతగా ప్రమాదాలు, ప్రాణనష్టం జరగలేదు సరే.. కానీ నీరు లేని సమయంలోనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం విషాదకరమైన విషయం. వేసవిలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ఇటువంటి ప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటున్నాయి. వేసవిలో ఆటవిడుపుగా ఆహ్లాదకరంగా ఉందని భావిస్తూ గోదావరి ఒడికి వెళ్లడం సహజమే. అయితే అక్కడితే ఆగితే పర్వాలేదు. కాని నీరు లేదు కదా .. ఎంతో లోతు ఉండదని భావిస్తే మాత్రం పప్పులో కాలేసినట్లే. సరదాకని దిగితే దొంగ ఊబుల్లో చిక్కుకుని ప్రాణాలను పోగొట్టుకోవాల్సిందే. చూడటానికి అడుగు లోతులో ప్రవహించే నీరు మాత్రమే అక్కడ కనిపిస్తుంది. కాని అందులో దిగితే మాత్రం దొంగ ఊబులు మట్టు పెట్టడానికి మాటు వేసుకుని మరీ ఎదురు చూస్తాయి. అయితే ఈ ప్రమాదకరమైన ఊబుల గురించి ఆ ప్రాంతంలో ఉండే స్థానికులు తప్ప ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి తెలియదు. అందుకనే ఎక్కువ ప్రమాదాలకు ఇతర ప్రాంతాలకు చెందిన వారే గురవుతున్నారు. అందుకనే ఇలాంటి ప్రమాదాలు జరుగుతాయని ముందుగానే సంబంధిత పోలీసులు, స్థానికులు గుర్తించి ఆ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులను కూడా ఏర్పాటు చేస్తుంటారు. అయినా వాటిని సైతం లెక్కచేయకుండా గోదావరిలో దిగి ప్రాణాలు కోల్పోతున్నారు. తాజాగా ఆదివారం అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడలో ఇద్దరు యువకులు ఆ విధంగానే ఈ గోదావరిలో దిగి ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఈ మండలంలో అత్యధికంగా బడుగువాని లంక వద్ద ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆ గ్రామానికి ఆనుకుని ఉండే సుమారు ఆరు కిలోమీటర్ల పరిధిలో అనేక పాయలు ఉన్నాయి. ఆలమూరు మండలంతో పాటు కడియం, మండపేట ప్రాంతాల నుంచి వేసవి కాలంలో ఈ గోదావరి సరదాలకు వస్తూ ఉంటారు. అనుకోకుండా ఈ దొంగ ఊబిలలో చిక్కుకుని ప్రాణాలు కోల్పోతున్నారు. అందుకనే ముందు జాగ్రత్తగా రెండు రోజుల క్రితం పలు రేవుల వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అప్రమత్తం చేశారు. అయితే ఈసారి జొన్నాడలో ప్రమాదం జరగడంబాధాకరం. కొత్తపేటకు చెందిన గెద్దాడ కరణ్‌కుమార్ (22), అయినవిల్లి మండలం పెద్దపాలెంకు చెందిన మోటూరి త్రిలోక్ (18)లను గోదావరి ఊబులు ప్రాణాలుతీశాయి. ఆరుగురు యువకులు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడానికి ఇక్కడకు వచ్చారు. అనంతరం ఆరుగురు స్నానానికి దిగారు. అందులో ఇద్దరు మృతి చెందారు. మిగిలిన నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. కేవలం ఈ గోదావరి ప్రవాహంపై వారికి ఎలాంటి అవగాహన లేకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పైగా ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఇటీవలే ఇసుక తవ్వకాలు జరిగాయి. ఆ విషయం తెలియక వారు ప్రమాదానికి గురవుతున్నట్లు తెలుస్తోంది.



## ఎపి దళితులపై దాడులు తీవ్ర కలవరానికి గురిచేస్తున్నాయి:మంద కృష్ణ మాదిగ

**విజయవాడ,మే21, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో దళితులపై జరుగుతున్న దారుణాలు తీవ్ర కలవరం పెడుతున్నాయని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వ్యాఖ్యానించారు. విజయివాడలో జగన్ పాలనలో దళితులపై దాడులు, ప్రభుత్వ వైఫల్యాలు అనే అంశంపై రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఆ కృష్ణ మాదిగ మాట్లాడుతూ దళితులు కేసులు పెట్టినా పోలీసులు పట్టించుకోవడం లేదన్నారు. దళితులు హత్యకు గురవుతున్నప్పటికి కేసులు నమోదు కావడం లేదన్నారు. దళితుల రక్షణ కోసమైనా జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. వైకాంగ్రెస్ పార్టీ పాలనలో ఎస్పీ,ఎస్టీలకు గతంలో ఎన్నడు లేనంతంగా అన్యాయం జరుగుతుం దన్నారు. రాజ్యాంగ పరంగా లభించిన హక్కులకు పోందలేని పరిస్దితి ఉందంటూ ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యాంగ పరంగా లభించిన హక్కులను పొందలేని పరిస్థితి ఉందన్నారు. సీఎం జగన్ యుందుగా ఎస్సీలనే వంచిరాంటూ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వంలో మాలలు,మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుం దన్నారు. నాలుగేళ్ల జగన్ పాలనలో 8వేల మంది ఎస్సీలపై దాడులు జరిగాయన్నారు .వైకాంగ్రెస్ పాలనలో ఎస్సీలు, 25 ఏళ్ళు వెనక్కు వెళ్ళారని వాపోయారు. ఎస్సీలంతా ఏకం కానంత వరకు సమస్యలు పరిష్కారం కావని చెప్పారు. ఈ రాష్ట్రాన్ని జగన్ పాలన నుంచి విముక్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీ నేతలు వర్లరామయ్య ,నక్కా ఆనంద బాబు, కొలికపూడి శ్రీనివాసరావు తదితరులు ఈ కార్యక్రమంలో సీఎం జగన్‌పై విరుచుకుని పడ్డారు.






# చీఫ్ జస్టిస్‌కు ముదునూరి స్వాగతం



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణం వలందరేవు పుష్కరాల ఘాటుకు వచ్చిన చీఫ్ జస్టిస్ రాష్ట్ర హైకోర్టుకు నూతనంగా నియమితులైన ఆకుల వెంకట శేషా సాయిని మర్యాదపూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు కలిసి స్వాగతించారు. ఆయనకు పండిత శాలువాతో సత్కారం చేశారు. సీనియర్ సివిల్ జడ్జ్ శ్రీనివాసరావు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ పాలంకి రామమోహన్ పోలిశెట్టి సూరిబాబు పుప్పాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత
### కమిషనర్ వెంకట కృష్ణ



**ప్రభాతవార్త-ఏలూరు :** సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలనీ ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్.వెంకట కృష్ణ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా " మేరీ లైఫ్-మేరా స్వచ్ఛ సహార్ " కార్యక్రమంలో భాగంగా పర్యావరణ అనుకూల అలవాట్ల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసేందుకు ఈ నెల 24వ తేదీ నుండి 26వ తేదీ వరకు ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్) ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందుకోసం ప్రతీ సచివాలయాల పరిధిలో ఆర్ఆర్ఆర్ సెంటర్స్ ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లను భాగస్వాములను చేసి, రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్ వస్తువులను అత్యధికంగా సేకరించి, ఆర్ఆర్ఆర్ సెంటర్ లో అందించిన వాలంటీర్లకు నగదు బహుమతులు అందిస్తామన్నారు. ఈ నెల 24వ తేదీన రెడ్యూస్ కార్యక్రమంలో భాగంగా వాడేసిన పాత బట్టల సేకరణ చెయ్యాలని, 25వ తేదీన రీయూజ్ కార్యక్రమంలో భాగంగా తిరిగి వాడుకోవటానికి ఉపయోగపడే పుస్తకాలు, ఆట బొమ్మలు, పాత ఇంటి పాత్రలు సేకరించాలని, అదేవిధంగా ఈ నెల 26వ తేదీన రీ-సైకిలింగ్ కార్యక్రమంలో భాగంగా వాడేసిన పేపర్లు, అట్టలు, ప్లాస్టిక్ కవర్లు సేకరించి ఆర్ఆర్ఆర్ సెంటర్లో ఇవ్వాలన్నారు. ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో అధికంగా కృషి చేసి, ఎక్కువ పరిమాణంలో ఆర్ఆర్ఆర్ కేంద్రానికి అందించిన వాలంటీర్లను ఎంపిక చేసి మొదటి బహుమతిగా ముగ్గురు వాలంటీర్లకు 5 వేల రూపాయలు చొప్పున, రెండవ బహుమతిగా ముగ్గురు వాలంటీర్లకు 3 వేలు, మూడవ బహుమతిగా ముగ్గురు వాలంటీర్లకు వెయ్యి రూపాయలు చొప్పున ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్, 5వ తేదీన ఏర్పాటు చేసే కార్యక్రమంలో అందించడం జరుగుతుందన్నారు. అంతేకాక ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యే డ్వాక్రా సంఘాల సభ్యుల సహకారంతో అత్యధికంగా ఆర్ఆర్ఆర్ వస్తువులను సేకరించి ఆర్ఆర్ఆర్ సెంటర్స్ లో అందించిన రిసోర్స్ పర్సన్స్ కూడా ఎంపిక చేసి మొదటి, రెండవ, మూడవ బహుమతులుగా 10 వేలు, 5 వేలు, 3 వేలు రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని వెంకటకృష్ణ తెలియజేసారు.

# కొల్లేటి లంకల్లో గొంతు ఎండిపోతోంది..

## త్రాగునీటి చెరువు తవ్వించాలని ఎమ్మెల్సీకి కొల్లేరు మహిళలు వినతి



కైకలూరు, మే 21 (ప్రభాతవార్త) : వేసవితాపంతో గొంతెండిపోతోందని, తక్షణం తాగునీరందించాలని, అందుకు అవసరమైన తాగునీటి చెరువులు తవ్వించి దాహార్తిని తీర్చి పుణ్యం కట్టుకోవాలని కొల్లేటిలంక గ్రామమైన కొట్టాడ ప్రజలు శాసనమండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణకు మొరపెట్టుకున్నారు. మండలంలోని కొట్టాకు చెందిన పలువురు మహిళలు ఆటపాకలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలా సంవత్సరాలుగా తాగునీటికి కటకటలాడుతున్నామని, కిలోమీటర్ల దూరం నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని, దూరం భారంతో ఒక్కోసారి తెచ్చుకోలేని పరిస్థితుల్లో స్థానికంగా సురక్షితం కాని నీరు తాగి అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మనసుతో మా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ జయమంగళ రమణకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ.. కొల్లేటి ప్రజల సమస్యల పరిష్కారానికి మీ కొల్లేటి బిడ్డగా ముందుంటానన్నారు. సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తో కలిసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను ముఖ్యమంత్రి జగన్తో పాటు సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, త్వరలో సమస్య పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుని కొట్టాడ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి చెరువును తవ్వించి సురక్షిత తాగునీరందిస్తామని జయమగళ హామీ ఇచ్చారు.

### పశ్చిమ గోదావరి జిల్లాకే ఖ్యాతి తెచ్చిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆకుల శేష సాయి
## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..



భీమవరం, మే 21 ప్రభాతవార్త : హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులైన ఆకుల శేష సాయి గారిని ఆదివారం భీమవరంలోని ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం అనే పదంలోనే వరం ఉందని, జిల్లాల పునర్విభజన లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా నూతనంగా ఏర్పడటం, ఈ జిల్లాకు భీమవరం కేంద్రం కావడం ఒక వరమైతే, భీమవరంకు చెందిన ఆకుల శేష సాయి గారు హైకోర్టు చీఫ్ జస్టిస్ గా నియమితులు కావడం భీమవరం ప్రజలకే కాకుండా పశ్చిమగోదావరి జిల్లాకే ఖ్యాతి దక్కిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఆకుల శేష సాయి గారు మరింత ఉన్నత శిఖరాలను కచ్చితంగా అధిరోహిస్తారని ఇందులో ఎటువంటి సందేహము లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ మారిశెట్టి వెంకటేశ్వరరావు, చెరుకు వాడ రంగ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సిబ్బంది సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం : డీఐజీ ఎస్పీలు వెల్లడి
### -ట్రాఫిక్ పోలీసులకు సమ్మర్ వెల్ఫేర్ కిట్లను అందజేత



**ప్రభాతవార్త-ఏలూరు :** ప్రతినిత్యం దుమ్ము ధూళిలో, ఎండ వానను సైతం లెక్క చేయకుండా ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు నిరంతరం కృషి చేస్తున్న ఏలూరు జిల్లా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఏలూరు రేంజ్ డీఐజీ జివిజి.అశోక్ కుమార్, ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతిలు అన్నారు. ఆదివారం ఏలూరులోని రేంజ్ కార్యాలయంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమ్మర్ వెల్ఫేర్ కిట్లను డిఐజి, ఎస్పీలు అందజేశారు. ఈ సందర్భంగా డిఐజి అశోక్ మాట్లాడుతూ వేసవి తాపం నుండి, ఎండ తీవ్రత నుండి సిబ్బంది రక్షణ పొందేందుకు సమ్మర్ వెల్ఫేర్ కిట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ట్రాఫిక్ సిబ్బంది నిత్యం మండుటెండలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందని, అందువల్ల స్వీయ రక్షణ చాలా అవసరమని చెప్పారు. వేసవి కాలం కావడంతో ట్రాఫిక్ విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది వేసవి తాపానికి గురి కాకుండా నీరు బాగా తాగాలని అన్నారు. అలాగే వడదెబ్బ వంటి ప్రమాదకర పరిస్థితులకు లోను కాకుండా ఓఆర్ ఎస్, నిమ్మ రసం, మజ్జిగ లాంటి ద్రవాలు సేవించాలని సూచించారు. జిల్లా ఎస్పీ ప్రశాంతి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర అత్యంత కీలకమైందని, వేసవిలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటూనే ప్రజలకి మెరుగైన సేవలందించాలని, విధి నిర్వహణలో ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో ఎంతో శ్రద్ద తీసుకుంటూ వేసవిలో నాణ్యమైన సమ్మర్ కిట్ ను అందించిన డీఐజీ జివిజి.అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతికి జిల్లా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కాగా ట్రాఫిక్ పోలీసులకు అందించిన సమ్మర్ కిట్ లో ఎండ తీవ్రత నుండి కాపాడే సమ్మర్ హ్యాట్స్, సన్/కూలింగ్ గ్లాసెస్, చల్లదనం ఉంచే వాటర్ బాటిళ్లు, ఓఅర్ ఎస్ఎల్ ప్యాకెట్లు, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రమాదాలు జరక్కుండా లైటింగ్ బ్యాటన్, రేడియం రిఫ్లెక్టింగ్ సేఫ్టీ జాకెట్స్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్రరావు, ఏఅర్ అదనపు ఎస్పీ శేఖర్, ఏఅర్ డిఎస్పీ కృష్ణంరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎం. సుబ్బారావు, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ పి. చంద్ర శేఖర్, ఏలూరు 3 ఇన్స్పెక్టర్ వర ప్రసాద్, ఏలూరు 1 టౌన్ ఎస్ఐ రామకృష్ణ, ఏలూరు ట్రాఫిక్ ఎస్ఐ బుద్దల శ్రీనివాస రావు, శ్రీధర్ వేంకటేశ్వర రావు, నూజివీడు ట్రాఫిక్ ఎస్ఐ రాధా కృష్ణ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## జేష్ఠమాస జాతరకు అమ్మవారి ప్రతిష్ట




భీమవరం మే 21 ప్రభాతవార్త : మావుళ్ళమ్మా జ్యేష్ట మాసం జాతర మహోత్సవములు ఆదివారం ప్రారంభం మయ్యాయి సాయంత్రం గం. 5.30 ని.లకు శ్రీ అమ్మవారిని నిలబెట్టుట జరిగింది. సాంప్రదాయబద్దంగా జాటరాజరిపారు.

# అపార నష్టం మిగిల్చిన అకాల వర్షం



ప్రభాత వార్త పెరవలి మండలం : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలంలో ముఖ్యంగా ముక్కామల గ్రామంలో శనివారం రాత్రి అకాల వర్షం బలమైన ఈదురుగాలులకు పలు చెట్లు పడిపోవడంతో పాటు అరటి తోటలు విరిగి పడిపోయి ధ్వంసం అయ్యాయి ముక్కామల గ్రామానికి చెందిన కౌలు రైతు బొబ్బిలి సత్తయ్య రైతు కడియాల సాయిరామారావు యొక్క 4 ఎకరాల 90 సెంట్ల లో అరటి తోట వేయగా తోట మొత్తం భారీ ఈదుర గాలులకు నేలమట్టం అయి అపార నష్టం వాటిల్లినట్లు కౌలు రైతు బొబ్బిలి సత్తయ్య తీవ్ర దుఃఖంతో తెలియజేశారు అధికారులు వెంటనే తన పొలాన్ని పరిశీలించి తగు నష్టపరిహారం ఇప్పించవలసిందిగాకోరుతున్నారు అదేవిధంగా గ్రామంలో ఎక్కువ శాతం అరటి తోటలు ఉండటంతో చాలామంది అరటి రైతులు తోటలు విరిగిపడి తీవ్రంగా నష్టపోయారు ఇకపోతే ఈ భారీ వర్షానికి ఈదురు గాలులకు ధాన్యం రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది పంట చేతికి వచ్చిన ఆన్లైన్ విధానంలో తమ వంతు రాకపోవడంతో రైతులు రోడ్ల పైన ధాన్యాన్ని వేసి బరకాలు కప్పి కాపాడుకుంటూ వస్తున్నారు నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈదురు గాలులకు ధాన్యం రాశు లపై కప్పిన బరకాలు ఎగిరిపోయి దాన్యం తడిచిపోయి ధాన్యం రైతు పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది ఒకపక్క మిల్లులకు పంపిన ధాన్యం రోజుల తరబడి లారీల్లోనూ ట్రాక్టర్లను ఉండటం మరోపక్క మిగిలిన ధాన్యం తడిసిపోవడం తో రైతులు దీన పరిస్థితి ఎదుర్కొంటున్నారు ఆన్లైన్ విధానంలో లోపాలను మిల్లర్లు వినియోగించుకుని రైతులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆన్లైన్ల బాధలు వద్దు అనుకున్న రైతులు వద్ద అదే మిల్లర్లు బస్తాకు 300 రూపాయలు తక్కువగా కొంటున్నప్పటికి అధికారులు వారిపై దాడులు చేయటం లేదని అధికారులు పట్టి పట్టినట్టు ఉండటం రైస్ మిల్లర్లపై తగు చర్యలు తీసుకోకపోవడం తమను ఇంకా బాధిస్తుందని ధాన్యం రైతులు వాపోతున్నారు మరోపక్క చెట్లు పడి కొన్నిచోట్ల బలహీనమైన పాత విద్యుత్ స్తంభాలు పడిపోయి కరెంట్ సరఫరా నిలిచిపోవడం ముక్కామల పరిసర గ్రామస్తులకు పుండు మీద కారం జల్లినట్లు ఉంది ఇటీవలే రోడ్డు విస్తరణలో భాగంగా వడలి ముక్కామల రోడ్డును అత్యద్భుతంగా వేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ ను



పాత బడి తుప్పు పట్టిన పోల్స్ ను తీసివేసి కొత్తగా ఎత్తైన పోల్స్ వేశారు అయితే వేయవలసిన పోల్స్ కన్నా తక్కువగా కొత్త కరెంట్ పోల్స్ వేయటం వల్ల మధ్య మధ్యలో పాత కరెంటు పోల్స్ మిగిలిపోవడం అవి బలహీనమై ఈదురుగాలులకు బలహీనమైన స్తంభాలు విరిగిపడి కరెంటు సరఫరా నిలిచిపోయింది విద్యుత్ శాఖ అధికారులు నానా కష్టాలు పడి విద్యుత్తును పునరుద్ధరించగలిగినప్పటికి బలహీనమైన ఎలక్ట్రికల్ పోల్స్ వలన ప్రమాదం ఇంకా పొంచి ఉందని ప్రజలు వాపోతున్నారు వెంటనే అధికారులు బలహీనమైన పాత స్తంభాలను గుర్తించి వాటిని కూడా వెంటనే మార్చవలసిందిగా కోరుచున్నారు

# ఏఎంసీ చైర్మన్గా దుర్గాప్రసాద్





ప్రభాతవార్త దెందులూరు : దెందులూరు నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన అప్పన దుర్గాప్రసాద్ . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు ,రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి , ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ళ నాని ఇతర ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధర్మరాజు జన్మదినోత్సవ వేడుక

నిడమర్రు, మే 21, ప్రభాతవార్త : జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదినోత్సవ వేడుక శ్రీలక్ష్మీనారాయణ ఐస్ ఫ్యాక్టరీలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గణపవరం, నిడమర్రు, భీమడోలు మండలాలకు చెందిన జనసైనికులు మోటారు సైకిల్ ర్యాలీగా ఫ్యాక్టరీకి వద్దకు చేరుకుని ధర్మరాజుకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, నర్సాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొమ్మిడి నాయకర్, కొవ్వూరు జనసేనన ఆయకుడు టీవీ.రామారావుతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన శరణాల మాలతీరాణి, తపన చౌదరి, జిల్లా నాయకులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 43 కిలోల భారీ కేక్‌ను



ధర్మరాజు కట్ చేసి, జనసైనికులకు పంచారు. వివిధ గ్రామాల నుంచి సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు ధర్మరాజును కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## మండల పరిషత్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం

దేవరపల్లి మే 21(ప్రభాతవార్త): సోమవారం స్పందన కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటల నుండి జరుగుతుందని, ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.రాధాకృష్ణ పాల్గొంటారని మండల తాహశీల్దార్ ఎం. రామకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికిన రాజీవ్ గాంధీ



నిడదవోలు మే 21 ప్రభాతవార్త : భారతదేశంలో ఆధునిక సాంకేతిక విప్లవానికి నాంది పలికిన మహోన్నత వ్యక్తి భారత మాజీ ప్రధాని స్వర్గీయ భారతరత్న రాజీవ్ గాంధీ అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కార్యంకి వెంకటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వర అధ్యక్షత స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు, అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత దేశం సాంకేతికంగా ఇంత అభివృద్ధి చెందిందంటే శ్రీ రాజీవ్ గాంధీ ముందుచూపు ఆలోచన అంతేకాకుండా పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలుసుకొని పంచాయతీ రాజ్ వ్యవస్థను నిర్మించారని అన్నారు . అభివృద్ధి అంటే కాంగ్రెస్ భవిష్యత్తులో భారతదేశానికి కాంగ్రెస్ పార్టీ ఎంతో ఆవశ్యకత ఉందని ప్రజలందరూ కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చిన్నం మురళీకృష్ణ, రాష్ట్ర కోఆప్షన్ సభ్యులు అగర్వాల్ హరాలాల్, జీవి సత్యనారాయణ, బలరాం జహ, కిషోర్, పులుగు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ కోట సత్తమ్మ అమ్మవారు



నిడదవోలు మే 14 ప్రభాతవార్త : తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకోటసత్తెమ్మ అమ్మవారి దేవస్థానం నందు నేడు అమ్మవారిని భక్తులు ప్రత్యేక అలంకరణలో దర్శించుకున్నారు జిల్లా నలుమూలల నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. దేవస్థానం వారిచే వంద లీటర్ల పెరుగుతూ మజ్జిగ చలివేంద్రం నిర్వహించి భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలమండలి సభ్యులు అయినీడి వెంకట కృష్ణ, రాజుల రంగారావు మారుతి శివ భాస్కర్ రావు, ఎస్.వి కె. ఎ.శర్మ ప్రధాన అర్చకులు కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ప్రకటనలు తెలిపారు ఆదివారం ఆదాయం దర్శనం : 29.960/-.అన్నదానం:6884/- . ప్రసాదం వలన: 30000/.ఇతరటికెట్స్68738/- మొత్తము. : 1,35,582/- ఆదాయం లభించినట్లు కార్య నిర్వహణ అధికారి బల్ల నీలకంఠం ఒక ప్రకటనలో తెలిపారు.

## నిడదవోలు శాఖా గ్రంధాలయంలో వ్యాసరచన పోటీలు



నిడదవోలు మే 21 ప్రభాతవార్త : నిడదవోలు శాఖ గ్రంధాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు పర్యావరణం- కాలుష్యం వివిధ అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. దీనితోపాటు సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన వివిధ గ్రంథాలను విద్యార్థులతో చదివించారు ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంచె చినబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేగవరంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మండలం వేగవరంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నులకాని నాగబాబు ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ 33వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తొలుత రాజీవ్‌గాంధీ విగ్రహానికి మండల పార్టీ అధ్యక్షుడు నులకాని నాగబాబు, అట్లూరి సతీష్, దాకవరపు రవిలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీల్లో అన్నిరకాల మౌలిక సదుపాయాలు



నిడమర్రు, మే 21, ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో అన్ని రకాల మౌలిక సందుపాయాలు కల్పించడం జరుగుతుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అన్నారు. ఆదివారం మండలంలోని బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో 38మంది లబ్ధిదారులకు ఇళ్ళస్థలాల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే 1.80లక్షలతో పాటు డ్వాక్రా మహిళలకు రూ.30వేలు అదనంగా రుణ సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటి నిర్మాణాలకు చొరవ చూపాలన్నారు. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన ఇళ్ళకు విద్యుత్ కుళాయి కనెక్షన్లను వెంటనే ఇస్తామన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో క్యారమ్స్ పోటీలు




నిడమర్రు, మే 21, ప్రభాతవార్త : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం మండల కేంద్రమైన నిడమర్రు శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా ఇంటి నాగభూషణం వ్యవహరించారు. గ్రంథాలయ పాలకమండలి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ లో మోటార్స్ సైకిల్ వేలం పాట

లింగపాలెం ప్రభాతవార్త మే 21: ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మాజీ గూడెం పోలీస్ స్టేషన్ సంబంధించిన ఎక్సైజ్ కేసులో స్వాధీనం చేసుకోబడిన మోటర్ సైకిల్ ల ను ది 22వ తేదీ సోమవారం ఉ దయం 9 గంటలకు పోలీస్ స్టేషన్ నందు ఎస్ డి పి ఓ మరియు ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెంట్ ఏలూరు. మరియు చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ రెవిన్యూ వారి ఆధ్వర్యంలో బహిరంగ పబ్లిక్ వేలం పాట నిర్వహించ బడును ఆసక్తి ఉన్నవారు ఈ వేలంలో పాల్గొనవలసిందిగా తెలియపరమైనది వేలం పాటలో పాల్గొనేవారు తగిన డిపాజిట్ చెల్లించవలెను వేలంపాటలు పాల్గొనేవారు వారి యొక్క ఆధార్ కార్డు తప్పనిసరిగా సమర్పించవలెను వేలం పాటలో వాహనాలు పడుకున్న వారు జీఎస్టీ తప్పనిసరిగా ఎస్సై చెన్నారావు తెలిపారు

## శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు సందడి

మొగల్తూరు మే 21 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం భక్తులు సందడి నెలకొంది. అమ్మవారి దర్శించుకునేందుకు వివిధ మండలాల నుంచి కాకుండా వివిధ జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ముందుగా అమ్మవారికి పసుపు కుంకుమ పూలమాలతో అలంకరించి తమ వెంట తీసుకొచ్చిన నైవేద్యాన్ని సమర్పించి తమ



కోర్కెలు తీర్చమని అమ్మవారిని వేడుకున్నారు భక్తులు ఏటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో ఆవరణలో తగిన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ కొల్లాటి రామారావు, ఆలయా దాత దాసరి ముత్యాలరావు, ఆలయ కమిటీ సభ్యులు, అడ్డాల శివన్నారాయణ, గ్రామస్తులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఎనిమిదవ వార్డులో సోమవారం సాయంత్రం 4.30 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైసీపీ కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అణధికారులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## లింగపాలెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు వేసవి శిక్షణ తరగతులు.



లింగపాలెం **ప్రభాతవార్త :** మే 21... 15 వ తేదీ నుండి నుండి 21 వరకు శిక్షణ శిబిరములు శాఖ గ్రంథాలయం లింగపాలెం లింగపాలెం శాఖ గ్రంధాలయంలో ఉచిత వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు వేసవి కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రాథమిక ఆరోగ్య శాఖ సిబ్బంది శ్రీమతి సిహెచ్ . శ్రావ ఏ ఎన్ ఎం బి.జ్యోతి, కెనాగమణి , ఏ. రామకృష్ణ ఓ ఎస్ శా వర్కర్ల వారిచే పాటించవలసిన జాగ్రత్తలు తెలియజేసినారు ఈ వేసవిలో ఫ్రిజ్లో ఉన్న నీళ్లు చల్లటి పానీయాలు త్రాగరాదని తెలియజేసినారు కూల్డ్రింకులు కూడా దూరంగా ఉంచాలి, జూసులు త్రాగాలి మజ్జిగ, లస్సి, సగ్గుబియ్యము, జావా వంటివి ఎక్కువగా తీసుకొనాలి అని తెలియజేసినారు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియజేసినారు కాచి వడపోసిన నీళ్ల త్రాగాలి ఇంటి వాతావరణం చుట్టు పరిశుభ్రతతో ఉంచాలి, దోమలు ఎక్కువైతే జ్వరాలు , మలేరియా వంటివి సోకకుండా ఉండాలి అంటే ఈ జాగ్రత్తలు పాటించవలసి ఉన్నది జాగ్రత్తలు పాటించవలసినదిగా పిల్లలకు శిక్షణలో తెలియజేసినారు అనంతరం పిల్లలకు జనరల్ నాలెడ్జ్ పోటీలు మరియు ఇంగ్లీషులో పదాలు ఎలా ఉపయోగించాలో ఎస్ శిరీష చైతన్య స్కూల్ ఉపాధ్యాయులు పిల్లలకు శిక్షణ ఇచ్చినారు మరియు జే నరేష్ సెల్ఫోన్ ఎక్కువగా ఉపయోగించడం వలన నష్టాలు పుస్తకాలు చదవడం వల్ల ఉపయోగాలు .ఈ శిక్షణలో తెలియజేసినారు మరియు ఎం తరుణ్ గ్రంథాలయం గురించి ప్రాముఖ్యత మేధావులు ఎవరైనా పుస్తకాలు చదవకుండా మేధావులు కాలేరు . అందరికీ అందుబాటులో దొరికే పుస్తకములు గ్రంథాలయం.అలాగే పోటీ పరీక్షలు సంబంధించిన పుస్తకాలు మరియు మహా పురుషులు జీవిత చరిత్రలు, ఆటలు ఎలా ఆడాలి క్రీడలకు సంబంధించిన పుస్తకాలు రుచికరమైన వంటలు. ఇలా ఎన్నో రకాలైన పుస్తకాలు దొరికే చోటే గ్రంథాలయాలు .ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చినారు పిల్లలకు జనరల్ నాలెడ్జ్ మరియు స్పోకెన్ ఇంగ్లీష్ తెలుగు ఇంగ్లీష్ రైటింగ్ ఈ కార్యక్రమాలతో పాటు దేశభక్తి గీతాలు విప్లవ గీతాలు నీతి పద్యాలు చదవడం రాయడం కార్యక్రమంలో జరుగుచున్నవి. ప్రతిరోజు దేవాలయానికి వెళ్లినట్లే గ్రంథాలయమునకు కూడా వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకుడు కోరినారు. ఈ శిక్షణ శిబిరాలు 11వరకు జరుగును పై కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులందరికీ 12వ తేదీన ముఖ్య అతిథులుచే బహుమతి ప్రధానం జరుగును పిల్లలు గ్రంథాలయమునకు పంపుతున్న తల్లితండ్రులకు గ్రంథ పాలకుడు ఎస్ ఏ లతీఫ్ కృతజ్ఞతలు తెలియజేసినారు ప్రతిరోజు కార్యక్రమం అనంతరం పిల్లలకు లస్సి బట్టర్ మిల్క్ స్నాక్స్ వంటివి ఇవ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ గా ఎం తరుణ్ ,శ్రీమతి శిరీష, శ్రీమతి దీపిక,సురేష్, జె . నరేష్ , ఎం.రమేష్, ఎం ప్రభాకర్ పాల్గొన్నారు

## మండలంలో క్రికెట్ బెట్టింగ్ లో నలుగురు అరెస్ట్

మొగల్తూరు మే 21 ప్రభాతవార్త : మండలంలోని ముత్యాలపల్లి గ్రామంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు అనే సమాచారం రావడంతో బెట్టింగ్ స్థావరం పై పోలీస్ లు శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు ఈ దాడులలో బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద నుండి ఎనిమిది చరవాణులు రూ 13,100 లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఏం వీరబాబు తెలిపారు

## పేరుపాలెం బీచ్ లో పర్యాటకుల సందడి

మొగల్తూరు మే 21 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ లో పర్యాటకుల సందడి నెలకొంది ఆదివారం సెలవు దినం కావడంతో వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి పర్యాటకులు భారీగా తరలివచ్చారు ముందుగా పర్యాటకులు సముద్రం సాన్నం ఆచరించి తమకు ఇష్టమైన దేవాలయంలో అనగా పాండురంగ మేరీమాతను శ్రీ వేంకటేశ్వర స్వామి సాయి బాబా ఆంజనేయస్వామి ఆలయం అష్టలక్ష్మి మత్స నారాయణస్వామి ఆలయాలను భక్తులు దర్శించుకున్నారు అనంతరం తమవెంట తీసుకొచ్చిన తినుబండారాలను కుటుంబ సభ్యులతో కలిసి కొబ్బరి తోట సర్వే తోటలో భుజించారు బీచ్ ఆవరణలో సరదాగా కుటుంబ సభ్యులతో కలిసి ఆటలు పాటలతో పాటు డాన్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు బీచ్ వచ్చే పర్యాటకుల ఎటువంటి అసౌకర్యం కలగకుండా పోలీస్ వారు తగిన ఏర్పాట్లు చేశారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రోటరీ ఆధ్వర్యాన చదరంగం పోటీలు

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** వేసవి సెలవులు వినోదంతో పాటు విజ్ఞానం చిన్నారులకు అందించేందుకు వేదికగా రోటరీ నిలవాలని రోటరీ అధ్యక్షుడు దాకారపు కృష్ణ, కార్యదర్శి ఊడా రాంగోపాల్ (గోపీ) అన్నారు. ఆదివారం స్థానిక మల్లాది సీతారామలింగేశ్వరరావు రోటరీ కమ్యూనిటీ హాలులో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడారు. అయినపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ జూనియర్ నుంచి 20 మంది, సీనియర్స్ నుంచి 30 మంది చదరంగం పోటీల్లో పాల్గొన్నారని వివరించారు. రోటరీ కార్యదర్శి ఊడా రాంగోపాల్ మాట్లాడుతూ ఆరు అంశాల్లో చిన్నారులకు పోటీలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా చదరంగం పోటీలు నిర్వహించగా, జంగారెడ్డిగూడెం ది వ్యాస్ మాస్టర్స్ చెస్ అకాడమీ చిన్నారులు అత్యధికంగా పాల్గొన్నారని, అకాడమీ నిర్వాహకులు మాధవి, చిన్నారుల తల్లిదండ్రులు,



పాఠశాలల యాజమాన్యాలకు రోటరీ నుంచి ధన్యవాదాలు తెలిపారు. సాయంత్రం షటిల్ కోర్టులో బవిరిశెట్టి హనుమాన్ తిలక్ ప్రత్యక్ష పర్యవేక్షణలో బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. తొలుత చదరంగం జూనియర్ విభాగం పోటీలను రాఘవరాజు ఆదివిష్ణు, సీనియర్ విభాగం పోటీలను ఊడా రాంగోపాల్ ప్రారంభించారు. విద్యార్థులు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెంలోని ఈ-సేవ కేంద్రం వద్ద ఆదివారం రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మద్దాల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రీనివాసరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గౌతు సత్యేంద్ర, వీరవల్లి సోమేశ్వరరావు, పిండి రాఎము, తాడేపల్లి ఉమాదేవి,



కుమారి, మొగలినీడి శ్యామ్, గోపిశెట్టి ప్రసాద్, జానీ, రామసూరిరెడ్డి, వసంతాటి మంగరాజు, కసింకోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంటు సమస్యను పరిష్కరించాలి
## - మున్సిపల్ వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు డిమాండ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలోని ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది వార్డుల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు (అంజి) డిమాండ్ చేశారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఈ నెల 16వ తేది నుంచి వరుసగా మూడ్రోపుల పాటు ఆయా వార్డుల్లో రాత్రింబవళ్ళు విద్యుత్ లేక చంటి బిడ్డలు, గర్భవతులు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. గత 20 న ఉంచి 30 ఏళ్ళుగా ఉన్న పాత విద్యుత్ లైన్లు, ట్రాన్స ఫార్మర్లు, స్తంభాలు మార్చకపోవడం వల్ల ప్రతీ వేసవి కాలంలో లో-ఓల్టేజీ సమస్యతో ఎస్సీ పేట, జగజ్జీవన్‌రామ్‌నగర్, ముస్లీం పేట, లయోల స్కూలు రోడ్డు, తొమ్మిదవ వార్డుకు చెందిన సాయిబాలాజీ టౌన్ షిప్‌లోని రెండ రోడ్లు, ఇలా నాలుగు వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఎనిమిదవ వార్డులో డీఎల్‌పీవో కార్యాలయం వద్ద ఉన్న 160 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సరిపోవడం లేదని, 100 మీటర్ల దూరంలో మరొక 40 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ గతంలో వేశారని, అది కూడా సరిపోకపోవడం వల్ల తాను విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడి మరో 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వేసవికి ముందే మంజూరు చేయించినట్లు తెలిపారు. అయితే ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడానికి అవసరమైన సిమ్మెంట్ దిమమ్మను కాంట్రాక్టర్ నిర్మించకపోవడం వల్ల, తన సొంత ఖర్చుతో సిమ్మెంట్ దిమ్మ నిర్మించి నెలలు గడిచినా 100 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. గత మూడు రోజుల క్రితం వేరే చోట నుంచి 60 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ తీసుకొచ్చి విద్యుత్ సిబ్బంది బిగించారే గాని అది కూడా లోడ్ ఎక్కువై పనిచేయడం లేదని తెలిపారు. దీంతో యథావిధిగా పాత 40 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌నే గురువారం సాయంత్రం బిగించారని తెలిపారు. తిరిగి ఈ విద్యుత్ సమస్య పరిష్కారం కాకుండా అలాగే ఉందన్నారు. స్థానిక సాయిబాలాజీ టౌన్ షిప్‌లో ఒక ఐస్ క్రీమ్ వ్యాపారస్తుడు ఒక గృహ విద్యుత్ కనెక్షన్, ఒక కమర్షియల్ కనెక్షన్ తీసుకొని ప్రతీ రోజూ అత్యధికంగా 20 యాంప్స్ కరెంట్‌ను ఐక్రీమ్ ఆటోల్లో ఉన్న పెద్ద పెద్ద ఫ్రిజ్‌లకు వాడుతున్నా విద్యుత్ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. కమర్షియల్ మీటరు ఇచ్చిన వెంటనే అక్కడ చిన్న 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇప్పటి వరకు వేయకుండా అధికారులు తాత్సారం చేయడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పైగా ఎస్సీ పేటలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వచ్చే లైన్‌లో ఒకే ఒక్క సింగిల్ ఫేస్ వైర్ ఉండటం వల్ల అందరూ ఆ సింగిల్ ఫేస్‌నే వాడటం వల్ల లోడ్ ఎక్కువై మాటి మాటికి ట్రాన్స్‌ఫార్మర్ వద్ద సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఈ విషయం అధికారులకు తెలిసినా ఇంకా ఆలస్యం చేస్తున్నారన్నారు. ఇలా ప్రతీ ఏడాది విద్యుత్ శాఖ అధికారులు తమ ఎస్సీ వార్డులలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముప్పిడి అంజి ధ్వజమెత్తారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి తమ వార్డుల్లోని విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని తమ వార్డుల్లో ఉన్న పాత విద్యుత్ లైన్లను పూర్తిగా మార్చి వాటి స్థానంలో కొత్త విద్యుత్ లైన్లను వేయాలని, ఇప్పుడున్న ఒక ఫేస్, ఒక న్యూటర్ స్థానంలో మూడు ఫేస్‌ల సదుపాయం కల్పించాలని, పాత స్తంభాల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని, విద్యుత్‌ను అధికంగా వాడే ఐస్‌క్రీమ్ వ్యాపారస్తుడి ఇంటి వద్ద 16 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ వేయించాలని మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, కౌన్సిలర్లు నేకూరి కిషోర్, దిర్శిపాము ధనలక్ష్మి, సంకు సురేష్‌లు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే ఈ విషయాన్ని ఏలూరు ఎం.పీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా దృష్టికి తీసుకెళ్తామని వారు తెలిపారు.





# ఉపాధి మస్తర్ల ఆరోపణల నుంచి తప్పించుకోవడం కోసమా...?

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని నాగులగూడెంలో ఆదివారం సెలవు రోజు అని తెలిసి కూడా చేసిన పనుల్లోనే మరలా చేసినట్లు ఉపాధి పనుల్లో పొరుగు గ్రామాల ను ంచి వారిని తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారని ఆ గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు ఆరోపిస్తున్నారు. ఉపాధి మస్తర్ల అవినీతి ఆరోపణల నుంచి తప్పించుకోవడం కోసం ఫీల్డ్ అసిస్టెంట్ ఈ విధంగా పనులు చేయిస్తున్నారని, ఫొటోలు తీయిస్తున్నారని వారు ఆరోపించారు. పుంత రహదారులు చేసిన వాటిని మరోసారి చేసినట్లు ఫొటోలు తీయిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. అక్కడ పని చేస్తున్న వారిని ఫిర్యాదిదారులు, కొందరు వైసీపీ నాయకులు ఉపాధి హామీ పనులు దగ్గరకు వెళ్ళి ఆదివారం మీరు ఎందుకు పనిచేస్తున్నారని అడుగగా ఈ ఒక్క రోజు చేస్తే మాకు వారం రోజులు పనికి రాకపోయినా మస్తర్లు వేస్తామన్నారని, అందుకే వచ్చామని కొంతమంది తెలిపారు. మాది కన్నాపురం అని పనికి వస్తే డబ్బులు ఇస్తామన్నారని ఒక మహిళ తెలిపిందన్నారు. నాగులగూడెం దర్యాప్తునకు వచ్చిన అధికారులపై, ఫిర్యాదు చేసిన వారిపై ఫీల్డ్ అసిస్టెంట్ రౌడీయిజానికి దిగుతున్నారని ఆరోపించారు. మస్తర్లు అవినీతిపై దర్యాప్తు పూర్తి కాకుండా ఒక మండల అధికారి అయినప్పటికీ గ్రామస్తులు, ఫిర్యాదుదారులు రాజీ కుదరదని ఆ అధికారికి చెప్పినట్లు సమాచారం. సోమవారం కలెక్టర్ స్పందన కార్యక్రమంలో మరోసారి ఫిర్యాదు చేయడానికి సిద్ధపడుతున్న గ్రామస్తులు. ఇదిలా ఉండగా ఈ సంఘటనపై జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీని ప్రభాతవార్త వివరణ కోరగా, దీనిపై తాను పూర్తిగా తెలుసుకుని, తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# ఆకట్టుకున్న ఎమ్మెల్యే రాపాక వారి పెండ్లి శుభలేఖ

పెనుమంట్ర, మే-21, ప్రభాతవార్త: రాజోలు శాసనసభ్యులు రాపాక వర ప్రసాద్ వారి కుమారుడి వివాహ మహోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం మాజీ మంత్రి ఆచంట నియోజకవర్గ శాసన సభ్యులు మరియు వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకు వాడ శ్రీ రంగనాథ రాజుకి అందించారు. ఈ శుభలేఖ చూపరులను ఆకట్టుకోంది. తన కుమారుడు శుభలేఖ పై మొట్ట మొదటి సారిగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భారతి ఫోటోలు వేసి తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ శుభలేఖ ప్రస్తుతం నెట్ లో ట్రెండ్ గా మారింది.



## ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల, పింఛన్‌దారుల సమస్యలను పరిష్కరించాలి

పెనుమంట్ర, మే–21, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వము చిరకాలముగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పింఛనుదారుల సమస్యలను గాలికి వదలి చోద్యము చూడడం కడు శోచనీయమని మండల పింఛనుదారుల సంఘము అధ్యక్షులు తామడ సత్యనారాయణ అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని వనంపల్లిలో మాట్లాడుతూ ఇకనైనా ప్రభుత్వము ఉద్యోగుల సమస్యలయడ అలసత్వం వీడి సమస్యా పరిష్కారమునకు పూనుకోవాలని ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీనెల 1వ తారీఖున జీతాలు, పింఛనులు చెల్లించాలి. 11వ పిఆర్సీ సిఫారసు చేసిన పే స్కేల్సు ప్రకటించి వాటిని అమలు చెయ్యాలన్నారు. 2018 సంవత్సరం నుండి ఇవ్వాల్సిన కరువు భత్యాలు తక్షణమే విడుదల చెయ్యాలన్నారు. పిఆర్సి బకాయిలు తక్షణమే చెల్లించాలి. 12 వ పి ఆర్సి కమిషన్ తక్షణమే నియమించాలన్నారు. కొత్తగా విడుదల చెయ్యాల్సిన కరువు భత్యములకు జీ.ఓ లు విడుదల చెయ్యాలన్నారు. పాత పింఛను విధానమును తక్షణమే ప్రవేశ పెట్టాలన్నారు. కాంటాక్ట్ ఉద్యోగులను క్రమభద్ధీకరించాలన్నారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతములు పెంచాలన్నారు. గ్రామ వార్డు ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పింఛనుదారుల నగదు భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఇహెచ్ఎస్ పథకము పూర్తిస్థాయిలో అమలు చెయ్యాలన్నారు.

# మానవత నెలవారి సమావేశం



పెనుమంట్ర, మే–21, ప్రభాతవార్త: మానవత స్వచ్ఛంద సంస్థ పెనుమంట్ర శాఖ నెలవారీ సమావేశం ఆదివారం మార్టేరు మానవత ఆఫీస్ నందు జరిగింది. మానవత లైఫ్ మెంబర్షిప్ రూ. 25,000/– ఇచ్చిన పడాల అమర్నాథ్ రెడ్డి మానవత సభ్యులు శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందచేశారు. జూనియర్ ఇంటర్ లో 463/470 మార్కులతో మంచి ప్రతిభ కనబర్చిన ఎస్ వి కె పి జూనియర్ కాలేజ్ పెనుగొండ విద్యార్ధిని కుమారి కొవ్వూరి ప్రశాంతి కాలేజ్ ప్రిన్సిపల్ కె వి ఎస్ ఆర్ సూర్యనారాయణ సమక్షంలో మానవత సభ్యులు రూ. 5000/–ప్రతిభా పురస్కారం అందచేశారు, మానవత పెనుమంట్ర చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి మరొక రూ. 2000/– బహుమతిగా అందచేశారు. మానవత సభ్యులు రోడ్ ప్రక్కన చిరు వ్యాపారులకు పెద్ద గొడుగులు అందచేశారు. అధ్యక్షులు చిర్ల శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి డా. పోదూరు కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు, సెక్రటరీ బాణాల శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ జయదుర్గరావు, చైర్మన్ చిర్ల సూర్యనారాయణ రెడ్డి, యోగ మాస్టారు పడాల రామచంద్ర రెడ్డి, జిల్లా కన్వీనర్ కొత్త సత్యనారాయణమూర్తి, పూర్వ అధ్యక్షులు కడలి సుబ్రహ్మణ్యం, జాయింట్ సెక్రటరీ బండి ప్రసాద్, విశ్రాంత తహసిల్దార్ తామాడ సత్యనారాయణ, పూర్వ కోశాధికారి గుప్త, ఎస్ వి జి హెచ్ ఎస్ పి టి కర్రి కృష్ణారెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు.

## పొన్నపల్లివీరన్న జ్ఞాపకార్థం - చలివేంద్రం ప్రారంభం




పెనుమంట్ర, మే–21, ప్రభాతవార్త: మండలంలోని సత్యవరం గ్రామానికి చెందిన పొన్నపల్లి సత్యనారాయణ వారి తండ్రి పొన్నపల్లి వీరన్న జ్ఞాపకార్థం తాడేపల్లిగూడెంలోని చింతపండు మార్కెట్ లో సుమారు ఐదు వందల మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ మార్కెట్లో గత ఇరవై సంవత్సరం లుగా సూపర్ వైజర్ గా పని చేస్తున్నాడు. ప్రసుతం ఎండలు దృష్టిలో పెట్టుకుని నలుగురుకు ఉపయోగపడేలా ఈ కార్యక్రమం నిర్వహించమని ఆయన తెలిపారు. వీరికి పలువురు వ్యాపారస్తులు జట్టు కూలీలు అభినందించారు.

## ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి



కొయ్యలగూడెం, మే–21, ప్రభాతవార్త: పర్యావరణ ప్రాముఖ్యతపై గిరిజన గ్రామాలలో అటవీశాఖ చేపట్టిన అవగాహన కార్యక్రమాలు సమావేశాలు ఆరవ రోజుకు చేరాయి. ఇరవై రోజుల పాటు కొనసాగే కార్యక్రమాలలో భాగంగా డిఆర్వో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కన్నాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కొయ్యలగూడెం, బుట్టాయిగూడెం మండలాలలోని తంగేళ్లగూడెం, బిల్లిమిల్లి, పులిరామన్నగూడెం, కన్నారప్పాడు గిరిజన గ్రామాలలో పర్యావరణ ప్రాముఖ్యతపై ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహింప చేశారు. జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరిజన గ్రామాలలోని ప్రజలు భాగస్వాములు అయ్యేలా చేస్తున్నామని డిఆర్ఓ తెలిపారు. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం పాటుపడడంతోపాటు దానివల్ల కలిగే ప్రయోజనం, లేనియెడల దుష్ప్రయోజనాల గురించి ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఎఫ్బిఓలు రాంబాబు, రామయ్య, పోశయ్య, రాంప్రసాద్ గిరిజన గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ప్రారంభం



కొయ్యలగూడెం, మే–21, ప్రభాతవార్త: మండలంలోని పొంగుటూరు లో వేంచేసి ఉన్న గ్రామ దేవత శ్రీ గంగానమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. దాదాపు నాలుగున్నర దశాబ్దాల అనంతరం చేస్తున్న జాతర కావడంతో గ్రామస్తులు వేలాదిగా ఉత్సవాలలో పాల్గొన్నారు. ప్రారంభ సందర్భంగా విఘ్నేశ్వర పూజతో ప్రారంభమై గ్రామ నలువైపులా పొలిమేర తోరణాలు కట్టడానికి మతాలకు అతీతంగా గ్రామస్తులు తరలివచ్చి గంగానమ్మ శరణు ఘోషతో తోరణాల రాటల్ని నిలబెట్టారు. తాడేపల్లిగూడెం, కొయ్యలగూడెం, ఎర్రంపేట, యర్నగూడెం రోడ్లలో తోరణాలను కట్టిన పిదప అమ్మవారిని సాదరంగా పుట్టింటికి పుట్టింటి ఆడపడుచులు ఆలయానికి (పుట్టిల్లు) తోడ్కొని వచ్చారు. నిర్విరామంగా రెండు గంటలపాటు బాణాసంచా పేలుళ్లతో అమ్మవారి శరణు ఘోష మెయిన్ సెంటర్ మార్మోగింది. సాయంత్రం నుంచి జబర్దస్త్ నటీనటులు చిత్రం శ్రీను, విజయ్, చిట్టిబాబు, మురళి, స్రవంతి తదితరులు ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు జబర్దస్త్ బుల్లితెర నటులతో కామెడీ షోలు అదే విధంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 31వ తేదీ హైపర్ ఆది కామెడీ షోలో పాల్గొన నున్నట్లు సర్పంచ్ పసుపులేటి రాంబాబు తెలిపారు.

# పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం

భీమవరం మే 21 ప్రభాతవార్త : పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించి ఉచిత వైద్య శిబిరం ను ఈనెల 23వ తేదీ మంగళవారం సాయంత్రం మేంటేవారి తోటలోని, అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో నిర్వహిస్తున్నట్లు వి. రాధాకృష్ణ, వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు లు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడకు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె. విక్రమ్ (ఇంటర్ వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) పిల్లలను పరీశీలన చేసి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు . 15 సంవత్సరాల లోపు వయసు గల చిన్నారులకు మెడికల్ క్యాంపులో ఉచిత పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు... వైద్య శిబిరంను భీమవరం, భీమవరం చుట్టు పక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవలసిందిగా కోరారు...

## స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి



లింగపాలెం ప్రభాతవార్త మే 21...గపాలెం మండలం వేములపల్లి గ్రామంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కోఆర్డినేటర్ చేబత్తుల వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర పీసీసీ కోఆప్షన్ సభ్యులు ఏలూరు జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ శీలం కృష్ణంరాజు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వనచర్ల లింగస్వామి... పెద్దలు. రుపా జానకి రామయ్య. కొమ్మిన వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

# బాంసేఫ్ శిక్షణతరగతులు..



లింగపాలెం (చింతలపూడి )మే 21: చింతలపూడినియోజకవర్గ స్థాయి బాంసేఫ్ శిక్షణా తరగతులు డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జిల్లా కన్వీనర్ అలుగుల సాయిరాజు ఆధ్వర్యంలో స్థానిక వెన్నెల కోచింగ్ సెంటర్లో నిర్వహించడం జరిగింది పాలపర్తి బాలాజీ మాట్లాడుతూ బహుజన ఖాతా జలం సిద్ధాంతం మాత్రమే నేటి సమస్యలకు పరిష్కారం అని చెప్పారు ఉబ్బని వీరదాస్ ఎస్బిఐ ఏలూరు వారు మాట్లాడుతూ అంబేద్కర్. పూలే గౌతమ బుద్ధుని అధ్యయనం చేయాలని చెప్పడం జరిగింది ఎంప్లాయిస్ కోపరేటివ్ సొసైటీ చింతలపూడి అధ్యక్షులు కాకర్ల సత్యం మాట్లాడుతూ చరిత్ర తెలుసుకోవాలని రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు బి వి ఎస్ ఎన్ రాజు ఉపాధ్యాయులు విజయానంద్ శ్రీనివాస్ బీసీ నాయకులు ప్రసాద్ రాజు పాడేటి రాంబాబు లక్ష్మణ్ నాయక్ నాగేశ్వరరావు మొదలైన వారు పాల్గొన్నారు

# పేదలందరికీ సంక్షేమ పథకాలు చేరాలి

## - ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే తలారి



ద్వారకాతిరుమల ప్రభాతవార్త: కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగుతుందని గోపాలపురం నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. దీనిలో భాగంగానే మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో బీసీ కాలనీ నందు సుమారు 71 మందికి ఇళ్ల స్థలాలు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు చేతుల మీదుగా పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్షియల్ కార్యదర్శి చెలికాని రాజబాబు, జడ్పిటిసి సభ్యులు చిగురుపల్లి సామ్యూల్, ద్వారకాతిరుమల వైయస్సార్ పార్టీ యువ నాయకులు బొండాడ వెంకన్న బాబు,మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు,మండల అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# టెన్త్ టాపర్లకు మానవతా సహాయం



.తణుకు – ప్రభాత వార్త :తణుకు – గమిని ఫంక్షన్ హాల్ నందు జరిగిన మానవత సమావేశం నందు 2023 లో తణుకు – ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన 10వ తరగతి 9 మంది టాపర్స్ కు సంస్థ తరపున ప్రతిభా పురస్కారం అందచేశారు. ఒక్కొక్కరికి వెయ్యి చొప్పున 9 వేలు ప్రోత్సాహక బహుమతి, ప్రశంసా పత్రం, మెమెంటోల తో సత్కరించారు. ముఖ్య అతిథి గా గీతా హాస్పటల్స్ డాక్టర్ వి. భువనశ్రీ 4 గురు విద్యార్థులకు, ఒక్కొక్కరికి 2 వేలు లు చొప్పున 8 వేలు ప్రోత్సాహక బహుమతిగా అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు ఆలపాటి సుబ్బారావు, కార్యదర్శి కొల్లేపర సత్యనారాయణ, శాంతి ర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు, రాష్ట్ర కన్వీనర్ శ్రీమతి డాక్టర్ కోడూరి రాధపుష్పవతి, జిల్లా సహాయ కార్యదర్శి బోయపాటి రామలక్ష్మీ, ఏ. బాలాజి, కన్వీనర్ ఎస్ వి సతీషబాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మానవత సభ్యులు పాల్గొన్నారు.

# అవ్వా తాతలకు పెన్షన్ ఇచ్చేసమయంలో వాలంటీర్ల ఆనందం వర్ణనాతీతం : మంత్రి కారుమూరి





.అత్తిలి – ప్రభాత వార్త : తెల్లారక ముందే అవ్వా తాతల తలుపుతట్టి పించన్ అందిస్తున్న వాలంటీర్లు పొందే అనుభూతి వర్ణించలేనిది రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. అత్తిలి సుబ్బారాయుడు కల్యాణ మండపంలో వాలంటీర్లకు అందచేసిన అవార్డుల ప్రధానోత్సవ సభలో మాట్లాడారు .వాలంటీర్ల కు తాను అండదండగా ఉంటానని వారికీ ఎటువంటి కష్టం వచ్చినా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు .జనార్దన్ అనే వాలంటీర్ కుటుంబానికి 2 లక్షలు సహాయంగా అందచేసినట్లు తెలిపారు .వీరవల్లి వంశీ అనే వాలంటీరుకు వైద్య ఖర్చులుగా 15 వేలు అందచేసినట్లు తెలిపారు .త్వరలో వాలంటీర్లతో ఇష్టాగోష్టి సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు కారుమూరి తెలిపారు .చంద్రబాబు తణుకు నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా ప్రభుత్వ పథకాలకు సంబందించిన ఫ్లెక్సీలు పెడితే తనను వ్యక్తిగతంగా తిట్టారని విమర్శించారు .చంద్రబాబు కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు పెడితే విమర్శకు అర్ధం ఉంటుందన్నారు .ఐతే చంద్రబాబు ఇండ్ల స్థలాలు పొందే లబ్దిదారులను విమర్శించటం తట్టుకోలేకపో తున్నట్లు చెప్పారు .తణుకు సభతో చంద్రబాబు పార్టీకి సమాధి కట్టారన్నారు .గతంలో కూడా అమరావతి ఉద్యమానికి తణుకులోనే మంగళం పాడారన్నారు .కౌలు రైతు కుటుంబాన్ని జగన్ ప్రభుత్వం అడ్డుకున్నట్లు ఇరగవరం కుటుంబ సభ్యుడు తెలపటం టీడీపీ వారి అబద్ధాలకు అడ్డుకట్ట వేసినట్లయ్యిందన్నారు .జగన్ ప్రభుత్వం వాలంటీర్లకు భవిషత్తులో తగిన గుర్తింపు ఇస్తుందని మంత్రి కారుమూరి చెప్పారు .రేలంగి నుండి ఈడూరు వరకు 35 కోట్లతో డబల్ లైన్ రోడ్డు నిర్మించ నున్నట్లు తెలిపారు .వాలంటీర్లను సేవా వజ్ర , సేవా రత్న , సేవా మిత్ర అవార్డులతో మంత్రి కారుమూరి సత్కరించారు .అత్తిలి ఎంపిపి మక్కా సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భరణి ప్రసాద్ జెడ్పిటిసి అడ్డాల జానకి జెడ్పి కోఆప్టెడ్ సభ్యుడు హబిబుద్దీన్ మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అత్తిలి సర్పంచ్ గంటా విజేత నాగరాజు సచివాలయాల కన్వినర్ పెన్మెత్స రామరాజు సర్పంచుల చాంబర్ అధ్యక్షుడు సింగంశెట్టి శ్రీనివాస్ , బిసి సెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు వైసీపీ నాయకుడు వెలగల అమ్మిరెడ్డి , పాలూరు సర్పంచ్ తనుకొండ దయా మణి మాజీ ఏఎంసీ చైర్మన్లు కందుల సత్యనారాయణ , కూనపరెడ్డి జయరాజు , ఉప సర్పంచ్ మద్దాల శ్రీనివాస్ సోషల్ మీడియా కన్వీనర్ బుడితి సుజన్ కుమార్ ,, మండల సేవాదళ్ అధ్యక్షుడు కంకటాల సతీష్ ఆకుల పండుస్వామి ఆకుల చినబాబు , సబ్బితి రాజేష్ ఎంపిడిఓ వివిఎస్ రామారావు , తాసిల్దార్ ఏ వి .రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## త్రాగునీటి చెరువు తవ్వించాలని ఎమ్మెల్సీకి కొల్లేరు మహిళలు వినతి



కైకలూరు, మే 21 (ప్రభాతవార్త) : వేసవితాపంతో గొంతెండిపోతోందని, తక్షణం తాగునీరందించాలని, అందుకు అవసరమైన తాగునీటి చెరువులు తవ్వించి దాహార్తిని తీర్చి పుణ్యం కట్టుకోవాలని కొల్లేటిలంక గ్రామమైన కొట్టాడ ప్రజలు శాసనమండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణకు మొరపెట్టుకున్నారు. మండలంలోని కొట్టాకు చెందిన పలువురు మహిళలు ఆటపాకలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. చాలా సంవత్సరాలుగా తాగునీటికి కటకటలాడుతున్నామని, కిలోమీటర్ల దూరం నుంచి తాగునీరు తెచ్చుకోవాల్సి వస్తోందని, దూరం భారంతో ఒక్కోసారి తెచ్చుకోలేని పరిస్థితుల్లో స్థానికంగా సురక్షితం కాని నీరు తాగి అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద మనసుతో మా సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ జయమంగళ రమణకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ.. కొల్లేటి ప్రజల సమస్యల పరిష్కారానికి మీ కొల్లేటి బిడ్డగా ముందుంటానన్నారు. సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) తో కలిసి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తాగునీటి సమస్యను ముఖ్యమంత్రి జగన్తో పాటు సంబంధిత మంత్రులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లానని, త్వరలో సమస్య పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుని కొట్టాడ ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీటి చెరువును తవ్వించి సురక్షిత తాగునీరందిస్తామని జయమగళ హామీ ఇచ్చారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు



కైకలూరు మే 21 (ప్రభాతవార్త) నియోజవర్గ కేంద్రమైన కైకలూరు పట్టణంలో ఉన్న తాలూకా సెంటర్లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 32వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు కట్టా నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక తాలూకా సెంటర్లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ బడుగు బలహీన వర్గాల కోసం, అట్టడుగు వర్గాల కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఆశయాలను ప్రతీ ఒక్కరు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంగిని బాబ్జి, కలిదిండి అధ్యక్షులు కే సి రెడ్డి వెంకట్ శ్రీరామ్ కృష్ణ, మండవల్లి మండలం కాశీ విశ్వనాథ్ , ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దిరాల సంజీవరావు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రిటైనింగ్ వాల్ నిర్మాణపనులకు శంకుస్థాపన



కైకలూరు మే 21 (ప్రభాతవార్త) :కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు (డి ఎన్నార్ ) ఆదివారం ఉదయం కైకలూరు లోని బైపాస్ రోడ్ వద్ద గల చిన చెరువు గట్టున రిటైనింగ్ వాల్ నిర్మాణమునకు జరుగుతున్న శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అటుగా వస్తున్నా దానగూడెంలో జరగబోవు రామాలయ ప్రతిష్టకు శ్రీ సీతారాముల విగ్రహముల ఊరేగింపు కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పిటీసీ సభ్యురాలు కూరెళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరి నవరత్న కుమారి, పి ఏ సీ ఎస్ అధ్యక్షులు పంజా రాంబాబు, నిమ్మల సాయి, బుజ్జమ్మ, కూనవరపు సతీష్, తోట మహేష్, మంగినేని రామకృష్ణ, తోట మాధవ, బోయిన రామకృష్ణ, అబ్దుల్ హమీద్, అర్ దబ్ల్యు ఎస్ ఏఈ నాగబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ చే కంటి వైద్యశిబిరం

.అత్తిలి – ప్రభాత వార్త: అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారిగెడు ఉప సర్పంచ్ అద్దాల రమేష్ నాయుడు సహకారంతో లయన్స్ మాజీ గవర్నర్ మాకిరెడ్డి బాపూజీ సహాయంతో పాలకొల్లు ఆర్ ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు .117 మంది కంటి రోగులను పరీక్షించి 64 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు .13 మందికి కంటి ఆపరేషన్ అవసరమని , 11 మంది కి ప్రత్యేక పరీక్షలు అవసరమని గుర్తించారు .క్లబ్ అధ్యక్షుడు పట్నాల బాబు ఉలుసు భాస్కరరావు , బీటికే ప్రసాద్ యాతం రాంబాబు , సింగులూరి చంద్రశేఖర్ , వేమన సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## శాఖా గ్రంథాలయంలో యోగాపై శిక్షణ.



అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణలో భాగంగా ఉపాధ్యాయిని కె. కోమలి యోగాపై శిక్షణ ఇచ్చారు .యోగ వల్ల వచ్చేప్రయోజనాలు తెలిపారు .విద్యార్థుల చేత పంచతంత్ర కథలు , తెనాలి రామకృష్ణ కథలు చెప్పించారు .గ్రంధాలయాధికారి డి .కృష్ణారావు , వి .గణపతి వి .లక్ష్మణరావు , పి .వెంకటేశ్వరరావు , శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కాండిల్ దినోత్సవం



తణుకు – ప్రభాత వార్త :తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి సాయంత్రం 6:00 గంటలకు క్యాండిల్‌లైట్ స్మారక దినోత్సవ ర్యాలీ తణుకు సేఫ్ కేర్ సెంటర్ వైద్య అధికారి డాక్టర్ సుంకవల్లి రామ కృష్ణ ఆధ్వర్యం లో జరిగినది, ఈ కార్యక్రమమందు తణుకు జిల్లా ఆసుపత్రి సలహా సంఘం అధ్యక్షులు డాక్టర్ సుందర రామరాజు , సభ్యులు తణుకు ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రఘు ,కార్యదర్శి డాక్టర్ రమేష్, సభ్యులు, సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ కరుణాకర్ చౌదరి , సభ్యులు సత్యసాయి ట్రస్ట్ ప్రెసిడెంట్ , సభ్యులు, తణుకు సేఫ్ కేర్ సెంటర్ వైద్య అధికారి స్టాఫ్ ఐసిటీసీ స్టాఫ్, కేర్ స్టాఫ్ , వి హెచ్ ఎస్ సిబ్బంది. పాల్గోనటం జరిగింది.

## మద్దిని దర్శించిన న్యాయమూర్తి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులైన కాళహస్తి రాజరాజేశ్వరి తేజస్వి ఆదివారం కుటుంబ సమేతంగా గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఆకుల కొండలరావు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

## మియాపూర్ ఆశ్రమంలో అన్నదానం



నిడమర్రు, మే 21, ప్రభాతవార్త : జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం గణపవరానికి చెందిన ఎన్ఆర్ఐ పెరుమాళ్ళ రూపేష్ సాయి హైదరాబాద్ మియాపూర్‌లోని ఆశ్రీ సొసైటీ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రూపేష్‌సాయిని పలువురు అభినందించారు.

## తాటిచెట్టు పడి అకాల మృతి చెందిన కౌలు రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని కౌలురైతుల సంఘం డిమాండ్



భీమవరం మే 21 ప్రభాతవార్త :జిల్లాలోని పెనుగొండ మండలం లో శనివారం సాయంత్రం వీచిన పెను గాలులకి తాటి చెట్టు మీదపడి మృతి చెందిన సిద్ధాంతం గ్రామంలోని నాగమ్మ కాలనీకి చెందిన. పులిమి రాము కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు, రైతు సంఘం పెనుగొండ మండల నాయకులు గుర్రాల సత్యనారాయణ పరామర్శించారు. ఈసందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ సిద్ధాంతం గ్రామంలో పులిమి రాము అనే కౌలురైతు 6 ఎకరాల కౌలుభూమి సాగుచేస్తున్నారన్నారు పంటమాసూలు చేస్తున్న సమయంలో ఒక్కసారిగా వచ్చిన పెనుగాలికి ధాన్యం రాశి వద్ద ఉన్న తాటిచెట్టు విరిగి మీద పడటంతో అక్కడికక్కడే చనిపోయారని తెలియజేశారు. కుటుంబ సభ్యులు భార్య పులిమి సావిత్రి మాట్లాడుతూ గత వారం రోజులుగా ధాన్యం పట్టేందుకు సంచుల కోసం తిరుగుతున్నారని ఈ లోగా వర్షం వచ్చేలా వుంది రాసులు కప్పెట్టేందుకు పొలంవెళ్ళిన మనిషి తిరిగి రాలేదని కన్నీటి పర్యంతంత అయ్యరన్నారు. కౌలు రైతు పేరున కౌలు కార్డు ఇవ్వలేదని, పండిన పంట భూయజమాని పేరునే అమ్ముతున్నామని వ్యవసాయం, కుటుంబ అవసరాలకు 7 లక్షల వరకు అప్పులున్నాయని ఇక మా కుటుంబానికి దిక్కవరని ఆవేదన వ్యక్తంచేశారన్నారు. ప్రభుత్వం భూయజమాని సంతకంపెడితేనే కౌలు కార్డు ఇవ్వాలనే నిబంధనలతో కౌలు కార్డులు అందని కౌలు రైతులకు ఏదైనా జరిగిన, ఆత్మహత్య చేసుకున్న ఆకుటుంబం ఏ ఆధారం లేక కుప్పకూలి పోతున్నాయన్నారు. కౌలు కార్డుతో సంబందం లేకుండా ప్రభుత్వం గుర్తించి ఆ కుటుంబానికి 10.లక్షల నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సమస్యను మండల వ్యవసాయ ఏఓ దృష్టికి తీసుకెళ్లామని తెలియ జేశారు.

# ఓటమితో ముగిసిన సన్‌రైజర్స్ జర్నీ

## ముంబయి ప్లే ఆఫ్స్ ఆశలు సేఫ్

### 8 వికెట్ల తేడాతో ముంబయి ఇండియన్స్ విక్టరీ




**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఓటమితో సన్‌రైజర్స్ ఇక సీజన్‌నుంచి నిష్క్రమిస్తోంది. ఛేదనలో ముంబయిజట్టు 201 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. పాయింట్ల పట్టికలో చివరిలోనే సన్‌రైజర్స్ నిలిచింది. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్దేశించిన 201 పరుగుల లక్ష్యాన్ని కామెరూన్‌గ్రేన్ 100 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచి జట్టు విజయానికి కీలకం అయ్యాడు. రెండు వికెట్లనష్టానికి 18 ఓవర్లలోనే ముంబయి ఇండియన్స్ లక్ష్యం ఛేదించింది. దాంతో సీజన్‌లో ఎనిమిదోసారి గెలిచి ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉంచుకోగలిగింది. లక్ష్యఛేదనలో ముంబయికి మంచి ఆరంభం లేదు. ఓపెనర్ ఇషాన్‌కిషన్ 14 పరుగులకే ఔట్ అయ్యాడు. మూడో నంబర్‌లో వచ్చిన కామెరూన్‌గ్రీన్ సంచలన ఇన్నింగ్స్ ఆడాడు. గ్రీన్ దూకుడుగా ఆడటంతో మరో ఎండ్‌లోని రోహిత్‌శర్మ 56 పరుగులుచేసి ధీమాగా హిట్టింగ్‌చేసాడు. ఇద్దరు రెండో వికెట్‌కి 128 పరుగులు భాగస్వామ్యం తెచ్చారు. క్రీజులో ఉన్నంతసేపూ ముంబయి టీమ్ ఓవర్‌కి కనీసం పదినుంచి 11 పరుగులు రాబట్టింది. టీమ్ స్కోరు 148 వద్ద రోహిత్ ఔట్ కాగా అనంతరం వచ్చిన సూర్యకుమార్‌యాదవ్ 25పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆ తర్వాత కామెరూన్‌గ్రీన్ సెంచరీతో గెలుపు లాంఛనాన్ని మరో 12 బంతులు మిగిలి ఉండగానే పూర్తిచేసాడు.అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ ఓపెనర్లు మయాంక్ అగర్వాల్ 83 పరుగులుచేసాడు. వివ్రాంత్‌శర్మ 69 పరుగులుచేసి అర్థసెంచరీలతో అందుకున్నాడు. దాంతో టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్‌చేసిన హైదరాబాద్ ఐదు వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. ముంబయి టీమ్ బౌలర్లలో ఆకాశ్ నాలుగువికెట్లు తీస్తే క్రిస్ జోర్డాన్‌కి ఒక వికెట్ దక్కింది.



# వైఫల్యాలనుంచే అనుభవాల పాఠాలు!

## వచ్చే సీజన్‌కు సన్‌రైజర్స్‌లో భారీ మార్పులు?

**హైదరాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో సన్‌రైజర్స్ అత్యంత దారుణంగా దెబ్బతిన్నది. 14 మ్యాచ్‌ల్లో 4 విజయాలుమాత్రమే నమోదుచేసి పాయింట్ల పట్టికలో చివరిస్థానంలో నిలిచింది. గత ఏడాది అయితే 14 మ్యాచ్‌ల్లో ఆరు గెలిచి ఎనిమిదోస్థానంలోనిలిచిన హైదరాబాద్ ఈసారి మరీ ఘోరంగా విఫలం అయింది. గతసీజన్‌లోనే జట్టు ఆటగాళ్లనుంచి కోచ్‌వరకూ అందరినీ మార్పులు చేసింది. కెప్టెన్ కేన్ విలియమ్సన్‌పైనే వేటువేసింది. ఇపుడు భారీ ధరకు అంటే 13.25 కోట్ల ధరకు కొన్న హ్యారీబ్రూక్, వంటి వారిని కొనుగోలుచేసి చేతులు కాల్చుకుంది. కెప్టెన్ ఎయిడెన్ మార్‌క్రమ్, రాహుల్‌త్రిపాఠి, గ్లెన్‌పిలిప్స్, ఉమ్రాన్ మాలిక్, నటరాజన్‌లు దారుణంగా విఫలం అయ్యారు. విదేశీ ప్లేయర్లతోపాటు భారత స్టార్ ఆటగాళ్లకూడా సన్‌రైజర్స్‌కొంపముంచారు. మూడు ఇన్నింగ్స్‌లో డకౌట్ అయిన హ్యారీబ్రూక్ ఆరు ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాడు. ఈ క్రమంలోనే హ్యారిబ్రూక్‌ను వచ్చే సీజన్‌కు వదిలేయక తప్పదు. ఆతడితోపాటే ఫజలక్ ఫరూకీ, గ్లెన్‌ఫిలిప్స్, అకీల హోస్సేన్, మార్కోజాన్సెన్, సన్వీర్‌సింగ్, సమర్థ్‌వ్యాస్, ఉపేంద్రసింగ్ యాదవ్‌లను కూడా రిలీజ్‌చేస్తుందని అంచనా. మయాంక్ అగర్వాల్‌కు సైతం వచ్చే సీజన్‌కు వదులుకోవచ్చని ఫ్యాన్స్ చెపుతున్నారు. ప్లేయర్లతోపాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను కూడా మారుస్తారు. కోచింగ్ అనాలోచిత నిర్ణయాలే ఈ సారి మ్యాచ్‌వైఫల్యానికి కారణం అయిందని అంచనావేసారు. ప్రతి మ్యాచ్‌కు జట్టును మారుస్తూ ఆటగాళ్లలో ఆందోళన పెంచారన్న అపవాదు ఉంది. దీనితో వచ్చే సీజన్‌కు భారీ మార్పులతోనే ఆరెంజ్ ఆర్మీ సిద్ధం అవుతుందని అంచనా.

# తెలుగు సినిమాల్లో విలన్‌గా నటిస్తా!

## ఢిల్లీ కెప్టెన్ డేవిడ్ వార్నర్



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియా క్రికెటర్ ఢిల్లీకేపిటల్స్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు తెలుగు సినిమాలంటే ఎంతో ఇష్టం. వార్నర్ చేసిన స్వాప్ విడియోలు అభిమానులను ఎంతో ఆకట్టుకున్నాయి. తగ్గేదేలే అంటూ వార్నర్‌చూపించిన పుష్పమేనరిజం అందరినీ కట్టిపడేసింది. బుట్టబొమ్మపాటకు తన భార్యతో కలిసి వార్నర్ వేసిన స్టెప్పులను ఫ్యాన్స్ ఇప్పటికీ మరిచిపోరు. సన్‌రైజర్స్‌కు దూరం అయినా వార్నర్‌మాత్రం ఇప్పటికీ తెలుగుసినిమాలకు తెలుగు ప్రజలకు దూరంకాలేదు. తనకు తెలుగు సినిమాల్లో నటించాలని ఉందని వార్నర్ చెప్పాడు. తనకు విలన్‌గా నటించాలని ఉందన్నాడు. మహేశ్‌బాబు, అల్లుఅర్జున్, రష్మిక మందన్నాతో కలిసి పనిచేయాలనేది నాకల. ఆమె అల్లుఅర్జున్‌తోకలిసి పుష్పలో నటించింది అని గౌరవ్‌కపూర్‌నిర్వహించిన బ్రేక్‌ఫాస్ట్ విత్ చాంపియన్స్ కార్యక్రమంలో వార్నర్ తన మనసులోని మాటచెప్పాడు. విలన్‌పాత్రలోనే చేయాలిన ఉందని, ఎందుకంటే అది నానేచర్ అని వర్నార్ అన్నాడు. కొవిడ్ లాక్‌డౌన్‌సమయంలో టిక్‌టాక్ విడియోలుచేసానన్నాడు. బాలివుడ్‌లోమూడు పాటలకే చేసాను. బాలివుడ్‌లో షీలాకీ జవాని, టాలివుడ్‌లో బుట్టబొమ్మ పాటకు చేసిన విడియోలకు మెగా రెస్పాన్స్ వచ్చిందన్నాడు. 2014లో సన్‌రైజర్స్ జట్టులో చేరిన డేవిడ్ వార్నర్ 2021 వరకూ ఫ్రాంచైజీతోపాటే నడిచాడు. 2016లో సన్‌రైజర్స్‌కు తొలి ఐపిఎల్ టైటిల్ అందించాడు. కానీ 2021 సీజన్ల ఫామ్‌లేకపోవడంతో ఇబ్బంది పడ్డాడు. ఆ సీజన్‌లోసన్‌రైజర్స్ యాజమాన్యం ఆతడిని కెప్టెన్సీనుంచి తప్పించడంతోపాటు తుదిజట్టునుంచి కూడా తప్పించింది. ఆ తర్వాత వేలానికి రిలీజ్‌చేస్తే 2022 సీజన్‌కుముందునిర్వహించిన వేలంలో ఢిల్లీకేపిటల్స్ వార్నర్‌ను కొనుగోలుచేసింది.

# ఐపిఎల్‌సీజన్‌లో ముగిసిన రాజస్థాన్ ప్రయాణం!



**జైపూర్:** ఐపిఎల్ 2023 సీజన్‌నుంచి రాజస్థాన్ రాయల్స్ ఎలిమినేట్ అయ్యింది. సన్‌రైజర్స్‌పై ముంబయి ఇండియన్స్ విక్టరీతో రాజస్థాన్ అధికారికంగా లీగ్‌నుంచి నిష్క్రమించింది. జట్టునుండా స్టార్‌ప్లేయర్లు, కెరీర్‌టాప్‌ఫామ్‌లో ఉన్న ఆటగాళ్లు ఉన్నా ఏం ప్రయోజనం లేకుండాపోయింది. ఫేవరేట్ జట్లలో ఒకటిగా ఉన్నా లీగ్‌మధ్యలో ఓటమి ఎదుర్కొని తగిన మూల్యం చెల్లించింది. యశస్విజైస్వాల్, జోస్ బట్లర్, హెట్మెయిర్, కెప్టెన్ సంజూశాంసన్, ట్రెంట్ బౌల్ట్, అశ్విన్ చాహల్, సందీప్‌శర్మ ఇలా జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. అయినా కొన్ని వ్యూహాత్మక తప్పిదాలతో హిట్‌కావాల్సిన జట్టు బోల్తాపడింది. రాజస్థాన్ విచారకరపరిస్థితుల్లో లీగ్‌నుంచి నిష్క్రమించడంతో ఆజట్టు ఫ్యాన్స్ తట్టుకోలేకపోతున్నారు. జైస్వాల్ 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. చాహల్ 14 మ్యాచ్‌ల్లో 21 వికెట్లుతీసిన రికార్డులు ఉన్నాయి. సన్‌రైజర్స్ చేతిలో ముంబయి ఓడినా, గుజరాత్‌చేతిలో ఆర్సీబీ ఓడినా రాజస్థాన్‌కు ప్లే ఆఫ్స్ ఛాన్స్ ఉండేది. ఎస్‌ఆర్‌హెచ్‌పై ముంబయి గెలుపుతో ఆర్సీబీ మ్యాచ్‌వరకూ ఉత్కంఠగా ఎదురుచూడకుండా రాజస్థాన్ భవిష్యత్తు తేలిపోయింది. ఆ జట్టుప్రస్తుత సీజన్‌లో 14 మ్యాచ్‌లు ఆడి ఆరోస్థానంతోముగిచింది.

# చిన్నారి సెంటిమెంట్‌కు స్విగ్గీ ఫిదా

**చెన్నై:** ఐపిఎల్ జట్లు అన్నింటిలో చెన్నై సూపర్‌కింగ్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్‌ఫోలోయింగ్ ఉంటుంది. భారత్‌కు రెండుప్రపంచకప్‌లు తెచ్చిన ధోనీ సారధిగా ఉన్న కారణం ఒకటైతే ఐపిఎల్‌లో నాలుగు టైటిళ్లు గెలిచిన జట్టుకు కెప్టెన్‌గా కొనసాగడం మరోటి. ఐపిఎల్ 2023లో ధోనీ చివరిసీజన్ అని ప్రచారంజరిగినా మరోసారి టైటిల్‌పై జట్టుకన్నేసిన సిఎస్‌కె ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరింది. ఈక్రమంలోనే జట్టును అభిమానించే ఓ చిన్నారి గురించి నెట్టింట వైరల్ అయింది. భావనఅనే ఓ నెటిజన్ తన చిన్నారి మేనకోడలు గురించి ట్వీట్‌చేసారు. నా మేనకోడలు సిఎస్కేకు పెద్ద ఫ్యాన్.చెన్నై టీమ్‌కు మద్దతుగాప్రతిసారి మ్యాచ్‌సమయంలో తన ఆటబొమ్మల్లో పసుపురంగులో ఉన్నవాటిని పక్కనపెట్టి టివిలో మ్యాచ్‌చూస్తుంది.

తను అలాచేయడంవల్ల సిఎస్కే గెలుస్తుందని సెంటిమెంట్‌గా పీలవుతుందని ట్వీట్‌చేసారు. చిన్నారిగురించి ఆమెచేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. అదిచైసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీకి చెందిన ఇన్‌స్టామార్ట్ సేవలసంస్థ చిన్నారికి గిఫ్ట్ పంపించింది. పసుపురంగులో ఉన్న ఆహారపదార్థాలను ఆచిన్నారికి బహుమతిగా పంపించినట్లు ట్వీట్‌చేసింది. ఈ ట్వీట్‌చూసిన నెటిజన్లు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ మిగిలిన జట్ల జెర్సీ రంగుల్లో ఉన్న ఉత్పత్తులుకూడా తమకు గిఫ్ట్‌లుగా పంపించాలని జోకులు పేల్చారు.



# ఈరోజు గుజరాతీఫుడ్.. తెలుగు అధికారభాష!

## ఆసక్తిరేకెత్తించిన అశ్విన్ ట్వీట్

**అహ్మదాబాద్:** టీమిండియా సీనియర్‌క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్. సందర్భానుసారం ట్వీట్లతో ఫ్యాన్స్‌కు జోష్ ఇస్తాడు. తాజాగా ఆతడు చేసిన ట్వీట్ వైరల్ అయింది. నిజానికి ఈసీజన్‌లో ఒక్క ప్లేఆఫ్స్ బెర్త్‌కోసం మూడు జట్లు పోటీలో ఉన్నాయి. తొలిమూడుస్థానాల్లో గుజరాత్, చెన్నై, లక్నోలు ఉంటే నాలుగోస్థానం ఎవరిదనేది తేలాల్సి ఉంది. ఆర్సీబీ14, ముంబయి 14 పాయింట్లు, రాజస్థాన్ 14 పాయింట్లతోపోటీపడినా రాజస్థాన్ నిష్క్రమించింది. రాజస్థాన్‌తన మ్యాచ్‌ల కోటా కూడా పోర్తిచేసుకుంది. ఆర్సీబీ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా మారుతుండటంతో రాజస్థాన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన సహచరులకోసం చేసిన ట్వీట్ నెట్టింట వైరల్ అయింది. ఇవాళ గుజరాత్ ఆహారం మనకందరికీ ఇష్టమైన ఫుడ్. తెలుగు మన జట్టు అధికారిక భాష కావాలని జట్టు సహచరులకు చెపుతునాన అంటూ టీమ్ సభ్యులతో దిగిన ఫోటోను అశ్విన్‌షేర్‌చేసాడు. దీనితో నెటిజన్లు కామెంట్లు వెల్లువలా పోస్టు చేసారు. జోరూట్‌ఫోటోను పెడుతూ ఆతడు కన్విన్స్‌అయిపోయాడన్నారు. మా సన్‌రైజర్స్ హైదరాబాద్ గురించి తెలిసినట్లు లేదు. కలలు కంటున్నారు. ఏదిఏమైనా సన్‌రైజర్స్‌కే మా సపోర్టు. అశ్విన్ టైమింగ్ అంటే నాకు చాలా ఇష్టం. బౌలింగ్, మన్కడింగ్, ట్వీటింగ్ ఇలా ఏదైనా సరే భావోద్వేగంతో చేస్తాడు. జైరాయల్స్. రాజస్థాన్ రాయల్స్ పూర్తిగాఎస్సార్‌హెచ్,జీటీలపై ఆశలు పెట్టుకున్నట్లుంది అంటూ పోస్టులు వైరల్‌చేసారు.




E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

**AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: VISHNU CARS PVT. LTD.:** (NELLORE) CALL: 9100776888. **NOVELTY REDDY & REDDY:** (BHIMAWARAM) CALL: 9948814222. **MITHRA AUTO:** CALL: 8297174444. **SANTOSH:** CALL: 9209094999. **VARUN:** CALL: 9885260333. **BHARGAVI:** (NELLORE) CALL: 9848074447. **JAYALAKSHMI:** (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. **REDDY & REDDY MOTORS:** (ELURU) CALL: 9133377574. **E-OUTLETS: VARUN:** (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. **MITHRA AUTO:** (MACHILIPATNAM) CALL: 8886063493. **JAYALAKSHMI:** (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. **BHARGAVI:** (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. **REDDY & REDDY:** (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455.

*Offer includes Consumer offer, Retail support, exchange bonus and ISL/ Corporate offer (wherever applicable) on Celerio (Petrol- all variants except AGS). *Terms and conditions apply. The terms and conditions are subject to change without any prior notice. Creative visualization. Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. Black Glass Shade on the vehicle is due to the lighting effect. ##As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. ^Claim supported by independent research agency-JATO Dynamics Limited and is applicable in the petrol category. For more details, please contact your nearest ARENA dealership. Offer may vary from variant to variant. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st May 2023.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.